జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 18 అక్టోబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 223 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆశ్వయుజ మాసము , దక్షిణాయణము , శరద్ రుతువు , సూర్యోదయం : 06:09 AM , సూర్యాస్తమయం : 06:00 PM. దిన ఆనందాది యోగము : లంబన యోగము , ఫలితము: తలచిన పనులలో సమస్యలు వస్తాయి

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## భూదాన్ భూములపై హైకోర్టు కీలక నిర్ణయం

**ఐఎఎస్‌లకు వ్యతిరేకంగా వేసిన పిటిషన్ కొట్టివేత**

హైదరాబాద్,అక్టోబరు17 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం భూదాన్ భూముల వ్యవహారం పై తెలంగాణ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ల్యాండ్ ను కొనుగోలు చేసిన ఐఏఎస్, ఐపీఎస్

మిగతా1 2లో..

## ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో అవార్డులు

**రాష్ట్రపతి ముర్మునుంచి అవార్డు అందున్న సెక్రటరీ గౌరవ్ ఉప్పల్**

న్యూఢిల్లీ,అక్టోబర్17(ప్రజాజ్యోతి): ప్రధాన మంత్రి జన్‌జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ రాష్ట్రం ఉత్తమ ప్రతిభ కనబర్చి..

మిగతా 2లో..



# మావోయిస్టు ఉగ్రవాదం తుది దశలో ఉంది

- మావోయిజం నుంచి దేశానికి విముక్తి కల్పిస్తా
- ఇప్పుడు 11జిల్లాలకే మావోయిజం పరిమితం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంచలన వ్యాఖ్యలు
- భారతదేశ పురోగతికి నదులే రహదారులు
- వికసిత్ భారత్ లక్ష్యంలో జలమార్గాలే కీలకం
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెల్లడి

న్యూఢిల్లీ,అక్టోబర్17(ప్రజాజ్యోతి): దేశంలో మావోయిస్టు ఉగ్రవాదం తుది దశలో ఉందని, ఈ పీడ నుంచి భారతదేశానికి త్వరలోనే పూర్తి విముక్తి కల్పిస్తానని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. ఇది తన వ్యక్తిగత గ్యారెంటీ అని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీలో జరిగిన ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్‌లో ప్రధాని మాట్లాడుతూ.. దశాబ్దాలుగా దేశ అభివృద్ధికి మావోయిజం పెను శాపంగా మారిందని, ఎందరో పేద గిరిజనులు, రైతులు, గ్రామస్థుల ప్రాణాలను బలిగొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లుగా మావోయిస్టుల ప్రాబల్యం గణనీయంగా తగ్గిపోయిందని, ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి శకం మొదలైందని మోదీ తెలిపారు.

మిగతా 2లో..

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

- ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు
- భారీగా ఆయుధాలు, రైఫిళ్లు అప్పగింత
- పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సీఎం

రాయపూర్, అక్టోబర్17(ప్రజాజ్యోతి): మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు,

మిగతా 2లో..

## బీసీ బిల్లును అడ్డుకున్న పాపం
# బీజేపీదే

- బిల్లును అడ్డుకోవడంవల్లనే బీసీ బంద్
- బీసీ బంద్‌కు పూర్తి బాధ్యత బీజేపీదే
- దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- బీజేపీని డిమాండ్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి



ఖమ్మం,అక్టోబర్17(ప్రజాజ్యోతి): కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు

మిగతా 2లో..

# భగ్గుమంటున్న బంగారం ధరలు

**అందనంతగా రోజురోజుకూ పెరుగుదల**

**ఏకంగా 3వేలు పెరిగిన తులం బంగారం ధర**



హైదరాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది. ధనత్రయోదశి కి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు

మిగతా 12లో..

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

- ప్రభుత్వం, ఈసీని ప్రశ్నించిన హైకోర్టు
- కోర్టును గడువు కోరిన ప్రభుత్వం, ఈసీ
- విచారణ రెండు వారాలకు వాయిదా
- ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వానికి లేఖ ఇచ్చాం
- హైకోర్టుకు రాష్ట్ర ఎన్నికల సంఘం వివరణ



హైదరాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు

మిగతా 2లో..

# భారతీయులకు ఎదురుదెబ్బ

- గ్రీన్‌కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు
- తక్కువ వలసలు ఉన్న దేశాలకు ప్రాధాన్యం
- 2028 వరకు యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీకి దూరం
- భారతీయులు లక్ష్యంగా అమెరికా మరో నిర్ణయం



వాషింగ్టన్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా

మిగతా 2లో..

## నగరంలో ఫారెక్స్ సంస్థలపై ఈడీ దాడులు

**ఆర్బీఐ లైసెన్స్ లేకుండా సంస్థలను నిర్వహణ!**

**ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్‌లలో సోదాలు**

హైదరాబాద్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): నగరంలోని విదేశీ నగదు మార్పిడి (ఫారెక్స్) సంస్థలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (అధికారులు దాడులు నిర్వహించారు. ఆర్‌బీఐ లైసెన్స్ లేకుండానే సంస్థలు

మిగతా 12లో..

## వచ్చే నెల 11న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు


**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం**

హైదరాబాద్,అక్టోబర్17 (ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి నవంబర్ 11న ఉప ఎన్నిక పోలింగ్ జరగనున్నందున, ఆ రోజు నియోజకవర్గం పరిధిలోని

మిగతా 12లో..

# బంద్ ఫర్ జస్టిస్.. నేడు రాష్ట్ర బంద్

- బీసీ సంఘాలకు అన్ని పార్టీల మద్దతు
- బీజేపీ లక్ష్యంగా కాంగ్రెస్ విమర్శలు
- బిసి బంద్‌కు జాగృతి సంపూర్ణ మద్దతు
- ఆర్ కృష్ణయ్య లేఖపై కవిత వెల్లడి



హైదరాబాద్, అక్టోబరు17 (ప్రజాజ్యోతి): బంద్ ఫర్ జస్టిస్ పేరుతో18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోంది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, లెఫ్ పార్టీలు కూడా బంద్‌ఉ మద్దతు ఇచ్చాయి. బంద్‌ను విజయవంతం చేయడం ద్వారా ఆవేదనను తెలియచేయాలని ఆర్ .కృష్ణయ్య పిలుపునిచ్చారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది.!

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసు కుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించారు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నాయి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీతిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు. వర్షాలకు రోడ్లు అధ్వాన్నంగా మారాయి. ఎక్కడా తట్టెడు మన్ను పోయడం లేదు. ఉద్యోగుల్లో అవినీతి పెరిగింది. డబ్బులు లేనిదే ఫైలు కదలడం లేదు. ఎసిబి నామమాత్రపు దాడులను ఉద్యోగులు లెక్కచేయడం లేదు. ఇక కొత్తగా కొండా సురేఖ వ్యవహారం ఇప్పుడు నడుస్తోంది.ఆమె అవినీతిలో కూరుకుపోతున్న వైనం బాహాటంగా వినవస్తోంది. ఇటీవల జరుగుతున్న వరుస పరిణామాలు చూస్తుంటే అవుననే అనిపిస్తున్నది. దీనికితోడు సిఎం, మంత్రులు తనపై కక్షకట్టారని కొండా దంపతులు, కుటుంబం కూడా ఆరోపిస్తోంది.తాజాగా కేబినేట్‌కు డుమ్మా కొట్టారు. మొన్నటికి మొన్న మేడారం సమీక్షకు కూడా దూరంగా ఉన్నారు. రేవంత్‌రెడ్డి బుధవారం పరామర్శ పేరుతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులందరూ హాజరైనా మంత్రి కొండా సురేఖ మాత్రం ఈ కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. ఆమె ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే పనుల్లో ఆమె ప్రమేయం లేకుండా ఇన్‌చార్జి మంత్రి పేరుతో పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నీ తానై వ్యవహరిస్తుండటం మంత్రి సురేఖకు ఆగ్రహం తెప్పించిందని అంటున్నారు. దీనికి తోడు మేడారం టెండర్ల లీకు వ్యవహారంలో సురేఖ ఓఎస్డీ సుమంత్ పాత్ర ఉన్నదనే అనుమానంతో ప్రభుత్వం ఆయనను ఆ పోస్టు నుంచి తొలగించింది. సుమంత్ కొండా సురేఖ నివాసంలోనే ఉన్నారన్న సమాచారంతో బుధవారం రాత్రి టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంత్రి ఇంటికి వెళ్లారు. ఈ పరిణామాలన్నింటి వెనుక సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఉన్నారని కొండా సురేఖ కుమార్తె సుస్మితాపటేల్ ఆరోపించారు. ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యల నుంచి ఆమె ఓఎస్డీ తొలగింపు వరకు చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అయితే, ప్రతి ఘటనను తనకు అనుకూలంగా మలచుకున్న కొండా సురేఖ ఈసారి మాత్రం తమను 'రెడ్డి' సామాజికవర్గం టార్గెట్ చేసిందని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి ముసలం పుట్టిందా అన్ని చర్చ సాగుతోంది. ఇన్నాళ్లూ గుట్టుగా సాగిన అవినీతి బయట ప్రజల్లో చర్చకు దారితీస్తోంది. మంత్రుల మధ్య వివాదాలు, కొండా సురేఖ వర్సెస్ పొంగులేటి, మేడారం టెండర్లు.. ఇలా కొన్నిరోజులుగా బయటికి వచ్చినవన్నీ కొన్ని మాత్రమే. కానీ, తెరవెనక అవినీతి అనకొండలు ఉన్నట్టు మంత్రి కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ వ్యవహారంతో బయటపడింది. మేడారం టెండర్ల నేపథ్యంలో మంత్రుల మధ్య విబేధాలు బయటపడినట్టు కనిపిస్తున్నా..ఈ వ్యవహారం కొండా సురేఖ చుట్టే తిరిగిందని ప్రచారం జరుగుతున్నది. సూర్యాపేట జిల్లాలోని సున్నపురాయి గనులను నిబంధనలకు విరుద్ధంగా రెండు సిమెంటు కంపెనీలకు కట్టబెట్టడంతో వచ్చిన ముడుపుల వ్యవహారమని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఇకపోతే దక్కన్ సిమెంట్ కంపెనీపై అక్రమ మైనింగ్ వ్యవహారంలో భారీ జరిమానా పడినట్టు సమాచారం. మైనింగ్‌లో గనులతో పాటు అటవీ శాఖకు కూడా సంబంధం ఉంటుంది. కంపెనీల వ్యవహారంపై కొంతకాలం కిందట మంత్రి కొండాకు ఉప్పందడంతో ప్రత్యేక దృష్టిపెట్టినట్టు తెలుస్తున్నది. ఈక్రమంలోనే సుమంత్ రంగంలోకి దిగి కంపెనీతో డీల్‌కు ప్రయత్నించాడనే ఆరోపణలున్నాయి. ఈ పరిణామాల వల్లే మేడారం పనుల్లో సురేఖను దూరం పెట్టడం, ఓఎస్డీని తొలగించి మంగళవారం రాత్రి కొండా నివాసానికి పోలీసులను ఉసిగొల్పినట్టు స్పష్టమవుతున్నది. ఇప్పుడు కొండా సురేఖ వ్యవహారం ఒక్కటే కనిపిస్తున్నా అనేక విధాలుగా అవినీతి గుప్పుమంటోంది. కెసిఆర్‌ను తిట్టిపోస్తూ ...వీరు కూడా అలాగే తయారయ్యారన్న ప్రచారం సాగుతోంది. పనులకు, బిల్లులకు పర్సెంటీజుల లేనిదే రావడం లేదంటున్నారు. కాంగ్రెస్ అవినీతి ఎప్పటికైనా బద్దలు కాక తప్పదని బిఆర్ఎస్ ధీమాగా ఉంది. తమ అవినీతి వ్యవహారం ఇక బయటకు రాదన్న భరోసా కూడా ఉంది.

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

మొదటిపేజీ తరువాయి..

అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల పక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరపు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గుర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

# బీసీ బిల్లును అడ్డుకున్న పాపం బీజేపీదే



మొదటిపేజీ తరువాయి..

అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు.

బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు

# మావోయిస్టు ఉగ్రవాదం తుది దశలో ఉంది

మొదటిపేజీ తరువాయి..

కేవలం 72 గంటల వ్యవధిలో 303 మంది నక్సలైట్లు లొంగుబాటు కావడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. లొంగిపోయిన వారిలో కోటి రూపాయల వరకు రివార్డులు ఉన్న కీలక నేతలు కూడా ఉన్నారని, వారంతా ఇప్పుడు భారత రాజ్యాంగాన్ని విశ్వసించి జనజీవన స్రవంతిలో కలిసేందుకు సిద్ధమయ్యారని వివరించారు.గత కాంగ్రెస్ హయాంలో 'అర్బన్ నక్సల్స్' మావోయిస్టుల ఘోరాలను కప్పిపుచ్చారని ప్రధాని ఆరోపించారు. ఇటీవల మావోయిస్టు బాధితులు ఢిల్లీకి వచ్చి తమ గోడును వినిపించుకోవడానికి ఏడు రోజుల పాటు ప్రయత్నించారని, కొందరు కాళ్లు, చేతులు కోల్పోయిన పేద రైతులు, గిరిజనులు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి తమ గొంతును ప్రజలకు చేర్చమని వేడుకున్నారని గుర్తుచేసుకున్నారు. 50 ఏళ్లుగా మావోయిస్టుల దాడుల వల్ల ఎన్నో మారుమూల ప్రాంతాల్లో పాఠశాలలు, ఆసుపత్రులు, కనీస మౌలిక సదుపాయాలు లేకుండా పోయాయని అన్నారు.ఒకప్పుడు దేశంలో 125 జిల్లాలు మావోయిస్టుల ప్రభావంతో సతమతమయ్యేవని, కానీ ఇప్పుడు ఆ సంఖ్య కేవలం 11 జిల్లాలకే పరిమితమైందని మోదీ వెల్లడించారు. వాటిలో కూడా అత్యంత తీవ్రంగా ప్రభావితమైనవి కేవలం మూడు జిల్లాలేనని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధి, భద్రతలను సమానంగా ముందుకు తీసుకెళుతోందని, ఒకప్పటి మావోయిస్టుల కంచుకోట బస్తర్‌లో గిరిజనులు ఇప్పుడు 'బస్తర్ ఒలింపిక్స్' నిర్వహిస్తుండటమే సాంస్కృతిక పునరుజ్జీవనానికి నిదర్శనమని చెప్పారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో ఈసారి దీపావళి భయం లేకుండా ప్రశాంతంగా జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. మావోయిస్టు ఉగ్రవాద రహిత భారతావని అతి సమీపంలోనే ఉందని, ఆ రోజు ఎంతో దూరంలో లేదని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. భారతదేశ నదులు కేవలం వారసత్వ చిహ్నాలు మాత్రమే కావని, అవి దేశ ప్రగతికి కొత్త రహదారులుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా, పర్యాటక రంగాలు బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ రాసిన ఒక ప్రత్యేక కథనాన్ని ప్రధాని శుక్రవారం తన 'ఎక్స్' సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. "వికసిత్ భారత్ నిర్మాణం దిశగా పునరుజ్జీవం పొందిన మన జలమార్గాలు ఎలా పయనిస్తున్నాయో" వివరిస్తూ సోనోవాల్ ఈ వ్యాసాన్ని రాశారు. ఒకప్పుడు మన దేశంలో నదులే ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవని, రోడ్లపై ట్రక్కుల హవా పెరగకముందే పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు నదుల మీదుగానే చేరేవని సోనోవాల్ గుర్తుచేశారు. "భారత నదులే మన తొలి హైవేలు. కాలక్రమేణా రైలు, రోడ్డు మార్గాలు రావడంతో వాటి ప్రాధాన్యం తగ్గింది" అని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం, భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) కృషితో ఇప్పుడు నదులకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని సోనోవాల్ వివరించారు. 2014 వరకు దేశంలో కేవలం 5 జాతీయ జలమార్గాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 111కి పెరిగిందని, వీటిలో 32 ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మార్పు వల్ల తక్కువ ఇంధన వినియోగం, తక్కువ కాలుష్యం, చౌకైన రవాణా వంటి ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు. జలమార్గాల ద్వారా సరకు రవాణాలో అద్భుతమైన పురోగతి కనిపిస్తోందని గణాంకాలతో సహా వివరించారు. 2013-14లో కేవలం 18 మిలియన్ టన్నులుగా ఉన్న సరకు రవాణా, 2024-25 నాటికి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో 2030 నాటికి 200 మిలియన్ టన్నులు, 2047 నాటికి 250 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుందని తెలిపారు. అదే సమయంలో నదీ పర్యాటకం (రివర్ టూరిజం) కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని సోనోవాల్ అన్నారు. దశాబ్దం క్రితం కేవలం 5 క్రూయిజ్ నౌకలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 13 జలమార్గాల్లో 25 క్రూయిజ్ నౌకలు సేవలందిస్తున్నాయని చెప్పారు. గంగా, బ్రహ్మపుత్ర, కేరళ బ్యాక్‌వాటర్స్ ఈ రంగంలో ముందున్నాయని, వారణాసి, కోల్‌కతా, పాట్నా, గౌహతి వంటి టెర్మినళ్లను ఆధునీకీకరిస్తున్నామని ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

మొదటిపేజీ తరువాయి..

1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.జ



## భూదాన్ భూములపై హైకోర్టు కీలక నిర్ణయం

మొదటిపేజీ తరువాయి..

అధికారులపై చర్యలు తీసుకోవాలని వేసిన పిటిషన్ ను హైకోర్టు కొట్టివేసింది. సర్వే నెంబర్ 194, 195 భూదాన్ భూమిని అక్రమంగా మ్యుటేషన్ చేసి అన్యాక్రాంతం చేశారంటూ పిటిషనర్ తరఫున లాయర్ హైకోర్టు వాదించారు. అయితే పిటిషనర్ వాదనలను ధర్మాసనం ఏకిభవించలేదు. ఈ కేసులో ఇంప్లీడ్ పిటిషన్లు , ఇంటర్‌లోక్యుటరీ అప్లికేషన్ పిటిషన్లు కూడా హైకోర్టు కొట్టి వేసింది. మరోవైపు భూదాన్ భూముల వ్యవహారంలో ప్రధాన కేసు విచారణ మాత్రం కొనసాగుతూనే ఉంది. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని నాగారంలోని 181, 182 సర్వే నెంబర్‌లో సుమారు 103 ఎకరాలు భూదాన్ భూమి ఉంది. ఈ భూమిపై గత కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. అందులో సుమారు 50 ఎకరాల భూమి అన్యాక్రాంతం అయినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ 50 ఎకరాల భూమి ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడంతో.. వారు అందులో ఎ÷-లాట్లుగా విభజించి.. విక్రయాలు చేపట్టారు. అయితే ఈ అంశం ప్రస్తుతం హైకోర్టు(÷స్గ÷జీనిణజీనిజీ ఊతిణర అనీబీసబి) కోర్టు పరిధిలో ఉంది. దీంతో ఈ భూములకు సంబంధించి లావాదేవీలపై కోర్టు స్టే విధించింది. ఇక ఈ అంశంలో పెద్ద మొత్తంలో నగదు చేతులు మారినట్లు.. గతంలో ఈ వ్యవహారంపై దర్యాప్తు చేపట్టిన ఈడీ అధికారులు గుర్తించారు.

## ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో అవార్డులు

మొదటిపేజీ తరువాయి..

అవార్డులు సాధించింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా తెలంగాణ ప్రభుత్వం తరపున సెక్రెటరీ కోఆర్డినేషన్ డా. గౌరవ్ ఉప్పల్ అవార్డులను స్వీకరించారు. న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో శుక్రవారం ఆది కర్మయోగి జాతీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి జన్‌మన్, ఆది కర్మయోగి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, గ్రామ స్థాయి అధికారులను రాష్ట్రపతి సత్కరించారు. గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ జాతీయ స్థాయి సన్మాన కార్యక్రమం జరిగింది. గిరిజన సాధికారత కార్యక్రమాలు – ఖఓ-ఏంఔఓంఔ, ఆది కర్మయోగి అభియాన్, జనభాగిరధి, ధర్తి ఆబా జన్ భగీదరి అభియాన్ కింద ఉత్తమ పనితీరు కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, మంత్రిత్వ శాఖలు, అధికారులకు భారత రాష్ట్రపతి అవార్డులను ప్రదానం చేశారు. ప్రధాన మంత్రి జన్జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్‌లో తెలంగాణ ఉత్తమ పనితీరు కనబరిచింది. జాతీయ ర్యాంకింగ్‌లో 3వ స్థానంలో నిలిచింది. ముఖ్యంగా గిరిజన సమూహాలకు న్యాయం చేయడం, వారు నివసించే ప్రాంతాలను అభివృద్ధి చేయడం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పని చేసి.. మూడో స్థానంలో నిలిచింది. అలాగే.. తెలంగాణలోని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ పద్మ పి.విని సూపర్ కోచ్‌లు/రాష్ట్ర మాస్టర్ ట్రైనర్‌లలో ఒకరిగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా.గౌరవ్ ఉప్పల్ తో పాటు భద్రాద్రి కొత్తగూడెం,ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు జితేష్ వి పాటిల్, వెంకటేశ్ ధోత్రే లు, ఆదిలాబాద్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మత్, ఐటీడీఏ ఏటూరునాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ చిత్రా మిశ్రా, ట్రైబల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ సముజ్వల పాల్గొన్నారు.

## గుజరాత్‌లో కొలువుదీరిన కొత్త మంత్రివర్గం

గాంధీనగర్,అక్టోబర్17(ప్రజాజ్యోతి): గుజరాత్‌లో కేబినేట్‌ను పునర్వ్యవస్థీకరించారు. ముఖ్యమంత్రి మినహా మిగతా మంత్రులంతా రాజీనామా చేయడంతో శుక్రవారం నూతన క్యాబినెట్ ఏర్పాటు అయింది. గాంధీ నగర్‌లో శుక్రవారం 26 మంది సభ్యుల కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నర్ వీరితో ప్రమాణం చేయించారు. వారిలో క్రికెటర్ రవీంద్ర జడేజా భార్య, గుజరాత్ ఎమ్మెల్యే రివాబా జడేజా కూడా ఉన్నారు. గురువారం ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా గుజరాత్ మంత్రులందరూ తమ రాజీనామాలను సమర్పించారు. వ్యవస్థాగత, రాజకీయ సవాళ్లను ఎదుర్కొనే లక్ష్యంతో రాష్ట్ర క్యాబినెట్‌ను పునర్వ్యవస్థీకరించాలనే ప్రణాళికలో భాగంగా ఈ రాజీనామా పక్రియ చోటుచేసుకున్నట్లు పార్టీ నేతలు మీడియాకు వెల్లడించారు. గుజరాత్ అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 182. నిబంధన ప్రకారం.. మంత్రుల సంఖ్య 27 వరకు ఉండొచ్చు. 1990లో రాజ్‌కోట్‌లో జన్మించిన రివాబా ఆత్మియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్‌లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2016 ఏప్రిల్ 17న భారత క్రికెటర్ రవీంద్ర జడేజాను వివాహం చేసుకున్నారు. 2019లో భాజపాలో చేరారు. 2022 గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో జామ్‌నగర్ నార్త్ నుంచి పోటీ చేసి గెలుపొందారు. రాజ్‌పుత్ వర్గానికి చెందిన ఆమె కమలదళంలో చేరడానికి ముందు 2018లో కర్ణిసేన మహిళా విభాగానికి చీఫ్‌గా వ్యవహరించారు.

ప్రజాజ్యోతి



## నిర్మల్ - అయోధ్య బస్ సర్వీస్ ప్రాయాగ్ రాజ్, త్రివేణి సంగమం, కాశి, అయోధ్య



**నిర్మల్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ నుండి కాశీ అయోధ్యకు బస్సు ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమం, కాశీ (వారణాసి) అయోధ్యకు ఈ నెల 27వ తేదీ సోమవారం బస్సు ప్రారంభిస్తున్నట్లు డిపోమేనేజర్ కే పందరి తెలిపారు..27 వ తేదీ మధ్యాహ్నం 1 గంటలకు నిర్మల్ నుండి బయలుదేరి తెల్లవారు 28 వ తేదీన ప్రయాగ్ రాజ్ త్రివేణి సంగమంలో పవిత్ర స్నానం ఆచారించి మధ్యాహ్ణం 2 గంటలకు కాశీ (వారణాసి) చేరుకుం టుంది. ఆ రోజు రాత్రి కాశీ లోనే బస్సు ఉంటుంది. భక్తులు కాశీ విశ్వనాథ టెంపుల్, విశాలక్షి టెంపుల్, అన్నపూర్ణ టెంపుల్, గంగా హారతి అన్ని ఘాట్ లు దర్శించుకున్న తర్వాత 29వ తేదీ మధ్యహ్నామ్ 3 గంటలకు అయోధ్యకు చేరుకుంటుంది.అక్కడ బాల రాముని దర్శనం అయోధ్యలో వివిధ దేవాలయాలు దర్శించుకొని రాత్రి అయోధ్య నుండి బయలు దేరి 30 వ తేదీ రాత్రి నిర్మల్ చేరుకుంటుంది.ఒకరికి రూ!! 6400/- ఉంటుందని భోజన వసతి ఖర్చులు ప్రయాణికులే భరించాలని, బుకింగ్ కొరకు నిర్మల్ బస్టాండ్ నందు కాని మా అధికారిక వెబ్ సైట్ tgsrtcbus.in సర్విస్ నంబర్ 99999లో కాని టికెట్ బుక్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9959226003, 83280 21517, 7382842582 లో సంప్రదించాలని ఆయన తెలిపారు.ఈ సౌకర్యాన్ని నిర్మల్ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని డిపోమేనేజర్ కే పందరి తెలిపారు.

## ఆలయ 41వ వార్షికోత్సవ గోడప్రతుల కరపత్రాల ఆవిష్కరణ



**ఖానాపూర్ అక్టోబర్ 17(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో పవిత్ర ఉత్తర గోదావరి వాహిని ప్రాంతంలో భక్తాదులచే నిర్మించిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి 41 వ బ్రహ్మోత్సవాలల్లో భాగంగా స్వామివారి ఆహ్వాన కరపత్రాలు గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం శ్రీ వెంకటేశ్వర దేవస్థానం పద్మావతి నగర్ అధ్యక్షులు అడ్డగట్ల రాజన్న, తాజా మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజుర సత్యం ఆత్మ కమిటీ ఛైర్మన్ తోట సత్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ప్రతి ఏటా నిర్వహించే బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ ఏడు కూడా వారం రోజులపాటు స్వామివారి కార్యక్రమాలు కళ్యాణం ఉత్సవం రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ చక్రపాణి నరసింహ మూర్తితెలిపారు ఇందులో ప్రధాన కార్యదర్శి నిమ్మల రమేష్, యూత్ అధ్యక్షులు నడిమట్ల సురేష్ ఆలయ కమిటి సభ్యులు లింగాల రాము,రామ్ భీమన్న,నడిమట్ల రమేష్, గౌరికర్ రాజు, లింగాల లక్ష్మణ్,ఆకుల సురేష్, రాపెల్లి రాజు యాదవ్,కోల సంతోష్, షికారు శంకర్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బంద్‌ను విజయవంతం చెయ్యండి

**- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాందేడపు చిన్ను**



**నిర్మల్ అక్టోబర్ 17(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు బీసీలకు 42% రిజర్వేషన్ల అమలు కోసం బీజేపీపై ఒత్తిడి పెంచేందుకు రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ ఈ నెల 18న ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతు ఉంటుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బంద్ ను పూర్తిగా విజయవంతం చేయాలని నియోజకవర్గ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కోరారు.బీజేపీ, బీఆరెస్ పార్టీలు లోపాయికారి ఒప్పందంతో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతున్నాయని ఆరోపించారు. బంద్‌లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. ఇందులో అయ్యన్న గారి పోశెట్టి మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, యూత్ కాంగ్రెస్ కాన్సెన్స్ ప్రెసిడెంట్ అర్షద్, మహాలక్ష్మి ఆలయ ఛైర్మన్ కొడుకుల శ్రీకాంత్, దేవరకోట ఛైర్మన్ కొండ శ్రీనివాస్,డైరెక్టర్ నరేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సజద్దు హుసేన్, అద్ప శ్రీకాంత్,జాప అనిల్, నావిధ్, సిరిసిల్ల ప్రవీణ్, పూదరి శివ,సుంకరి బిమేష్ తదితరులు పాల్గొన్నారు..

## అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టుల నిరసన



**మంచిర్యాల, 17, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు శుక్రవారం నిరసన తెలిపారు. నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి మీడియాపై చంద్రబాబు ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ, మంచిర్యాల ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి జర్నలిస్టులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డేగ సత్యం, పింగళి సంపత్ రెడ్డిలు మాట్లాడుతూ, మద్యం వార్తలపై ఏపీ ప్రభుత్వం గత నాలుగు రోజులుగా సాక్షి ఎడిటర్ ధనుంజయ రెడ్డికి పలు మార్లు నోటీసులు ఇవ్వడాన్ని ఏపీ ప్రభుత్వ అరాచక పాలన, దమనకాండకు ఇదే నిదర్శనం అన్నారు. సాక్షి మీడియాపై ఏపీ ప్రభుత్వ కుట్ర సరైంది కాదని, మీడియా గొంతు నొక్కడం చూస్తుంటే పత్రిక స్వేచ్ఛపై దాడిగా ఉందన్నారు. సాక్షి ఎడిటర్ తో పాటు జర్నలిస్టులపై నమోదు చేసిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని, ప్రజా సంఘాలు, జర్నలిస్టులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో సాక్షి బ్యూరో ఆకుల రాజు, జర్నలిస్టులు సురేష్ చౌదరి, శ్రీనివాస్, వంశీకృష్ణ, కాచం సతీష్, రవిరాజు, ఉదయ్, కలవల శ్రీనివాస్, దేవరాజ్, రాయలింగు, భూపతి రవి, నరేష్, పూరెళ్ళ లక్ష్మణ్, యె ర్రం ప్రభాకర్, శ్రీధర్ ప్రజా సంఘాల నాయకులు దేవి పోచం, గుమ్ముల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సమాజంలో మెజార్టీ ప్రజలైన బీసీలు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు

**- బీసీ రిజర్వేషన్ల హైకోర్టు స్టే వ్యతిరేకంగా నేడు జరిగే బందును విజయవంతం చేయాలి**

**- బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కమిటీ పిలుపు**





**మంచిర్యాల, 17, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** సమాజంలో మెజార్టీ ప్రజలైన బీసీలు తమ న్యాయమైన హక్కుల కోసం పోరాటం చేస్తుంటే న్యాయం చేయాల్సిన కోర్టు కూడా మెజారిటీ ప్రజల పక్షాన ఉండకుండా వ్యవస్థలను ఆదిపత్య వర్గాలు తమ చెప్పు చేతుల్లో ఉంచుకోవడం జరిగిందని బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మంచిర్యాల జిల్లా ఎం కన్వెన్షన్ హాల్లో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా నాయకులు నరెడ్ల శ్రీనివాస్ వడ్డేపల్లి మనోహర్ మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్లకు స్టేకు వ్యతిరేకంగా నేడు జరగబోవు రాష్ట్ర బందులో మంచిర్యాల జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార వర్గాలు, రవాణా వ్యవస్థలు అత్యవసర సేవలు మినహా వైద్య సేవలు, పెట్రోల్ బంకులు, బ్యాంకర్స్, కూరగాయల మార్కెట్ వ్యాపారులు ఈ బందులో పాల్గొని బీసీ ప్రజల ఆకాంక్షలను చాటాలని బీసీ జేఏసీ పిలుపునిస్తుందన్నారు. 70 సంవత్సరాల బిసి ప్రజల ఆకాంక్షల మేరకు ఈ రాష్ట్రం లో స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ కనిపిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోను రాష్ట్ర హైకోర్టు స్టే విధించడం అంటే ఈ సమాజంలో ఉన్న మెజార్టీ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేకంగానే భావించడం జరుగుతుందని బీసీ జేఏసీ మంచిర్యాల జిల్లా కమిటీ నాయకులు అన్నారు .ఈ వ్యవస్థలో అగ్రవర్ణాల పెత్తనం సమాజం మొత్తంగా ఆవరించి ఉన్నదని, న్యాయ వ్యవస్థ పైన కూడా వారి అగ్రకుల పెత్తనం కొనసాగుతుందని భావిస్తుందని ,న్యాయ వ్యవస్థలు అంటే ప్రజలందరికీగౌరవం ఉంటుందని మెజార్టీ ప్రజల ఆకాంక్షలను కూడా గౌరవించాలని, నేడు జరగబోయే బందుకు కాంగ్రెస్ పార్టీ, టిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీలు, సిపిఐ పార్టీలు, అన్ని వామపక్ష పార్టీలు, మరియు అసంఘటిత కార్మిక సంఘాలు తమ సంపూర్ణ మద్దతు తెలిపినందుకు బీసీ జేఏసీ పక్షాన బీసీ ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. నేటి బందును విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ బందులో కూడా ప్రత్యక్షంగా పాల్గొని బందు విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బీసీ జేఏసీ నాయకులు కొండయ్య, కొండిల్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాదే సత్యం, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు అమెరి శెట్టి రాజు అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులు గాజుల ముఖేష్ గౌడ్, డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్, పల్లె భూమేష్, బీసీ నాయకులు నీలి శ్రీనివాస్, డాక్టర్ రాజు కిరణ్, ఊదారి చంద్రమోహన్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు రాజేశం గౌడ్, స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షుడు ముత్తోజు రమేష్ కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రమేష్ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, బి ఆర్ ఎస్ నాయకులు అంకం నరేష్,బేరా సత్యనారాయణ, బిఆర్ఎస్ బీసీ సీనియర్ నాయకులు బిజెపి నాయకులు గుడారపు కృష్ణమూర్తి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎదునూరి రమేష్, ఎంబిసి నాయకులు వైద్య భాస్కర్, బిఎంఎస్ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు విక్రమ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు పోట్ట మధుకర్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒడ్డె రాజమౌళి, వివిధ బీసీ సంఘాల జిల్లానాయకులు కర్ణకంటి రవీందర్ కిరణ్, వేముల అశోక్, రాయబారపు కిరణ్, విద్యార్థి సంఘ నాయకులు తోట రాజేష్ చేరాల వంశీ, ఎండి సల్మాన్, పురెళ్ల నితీష్,ఇంతల్ రాథోడ్, జుమ్మిడి గోపాల్, జాగిరి రాజేష్,బచ్చలి ప్రవీణ్, నామిని రాజేష్,హరీష్ గౌడ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## తప్పుల తడకగా సర్వే చేసి బీసీలకు కాంగ్రెస్ అన్యాయం చేసింది

**- నేటి తెలంగాణ రాష్ట్ర బంద్‌కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు**

**- పాత్రికేయుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్**



**మంచిర్యాల, 17, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** బీసీ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో రేపు జరగబోయే తెలంగాణ రాష్ట్ర బంద్ కు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ప్రటించారు . జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం లో జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ మాట్లాడారు .కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు కామారెడ్డి లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీలో భాగంగా తప్పుల తడకగా సర్వే చేసి బీసీ లకు అన్యాయం చేసిందని, బీసీలకు నిజమైన రిజర్వేషన్లు ఇవ్వాలని, బీసీ లను ఆదుకోవాలనే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి లేదన్నారు. బీసీ జనగణన పేరుతో తప్పుల తడకగా సర్వే చేసి అసెంబ్లీలో తీర్మానం చేసినప్పటికిని భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు శాసన మండలీ సభ్యులు అసెంబ్లీలో శాసనమండలిలో బేషరతుగా మద్దతు తెలిపారని అన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్ కు పంపించి కనీస సమయం కూడా ఇవ్వకుండా ఆదరబాదరగా జీవోను విడుదల చేసి ఎన్నికలకు వెళ్లడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాజ్యాంగ నియమ, నిబంధనలకు వ్యతిరేకంగా జీవోను తీసుకురావడం వల్ల ఎన్నికలు నిర్వహించలేని పరిస్థితిలో బీసీలకు అన్యాయం జరిగిందన్నారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి జాగృతికి చెందిన వ్యక్తి ప్రభుత్వం జీవో విడుదల చేసిన తర్వాత కోర్టుకు వెళ్లి ఎన్నికలను ఆపడం వెనక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర ఉందని అన్నారు. బీసీ రిజర్వేషన్లలో మైనార్టీలకు పది శాతం మతపరమైనటువంటి రిజర్వేషన్లు కల్పించడాన్ని ఆయన తప్పు పట్టారు. కావున నేడు బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే బందుకు మంచిర్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని ఆయన తెలియజేశారు. బీసీలను ఆదుకునేది భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని అన్నారు .జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ మాట్లాడుతూ, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు బీసీలతో ఆటలాడుతున్నాయని రెండు పార్టీలు బీసీ ల విషయంలో ఒకటే పోకడతో ఉన్నాయని, గతంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుతం బీసీలను అణగదొక్కిందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ రిజర్వేషన్ల పేరుతో కొత్త డ్రామాకు తెరలేపి బీసీలకు అన్యాయం చేసిందన్నారు.ఈ ప్రభుత్వంలో బీసీలకు ఎన్ని మంత్రి పదవులు ఇచ్చారు, రెడ్డిలకు ఎన్ని మంత్రి పదవి ఇచ్చారు అనేది ప్రజలందరూ గమనిస్తున్నార న్నారు. భారతీయ జనతా పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించి బీసీల పట్ల ఉన్న ప్రేమను చిత్తశుద్ధిని నిలబెట్టుకుందని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం ప్రకటించిన రిజర్వేషన్లను అమలు చేసేందుకు మతపరమైనటువంటి 10 శాతం రిజర్వేషన్లను తీసేస్తే మీరు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తామన్నారు. తూ తూ మంత్రంగా జీవోను తీసుకొచ్చి ఎట్లాగూ ఎన్నికలు జరుపకూడదు అనే ఒక ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందని, తక్కువ సమయంలోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినటువంటి ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అని , నేటి బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టబోయే బందుకు భారతీయ జనతా పార్టీ పూర్తిగా మద్దతిస్తుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల కృష్ణమూర్తి, జిల్లా ఉపాధ్యక్షులు అక్కల రమేష్, ఆఫీస్ సెక్రటరీ తోట మల్లికార్జున్,మంచిర్యాల మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ పల్లి రాకేష్,రాపర్తి వెంకన్న మండల అధ్యక్షులు అమీరిశెట్టి రాజు కుమార్, సత్రం రమేష్, కుర్రె చక్రవర్తి,నాయకులు పచ్చ వెంకటేశ్వర్లు, చిరంజీవి,సుమన్, నరేందర్, కుమారస్వామి, రాజేష్, సాయి,మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధిస్ట్ పర్సనల్‌లా కోసం ఉద్యమించాలి





**వాంకిడి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి వాంకిడి బుద్దిస్ట్ పర్సనల్‌లా కోసం ప్రతి గ్రామం, పట్టణం నుండి ఉద్యమించాలని భారతీయ బుద్దిస్ట్ పర్సనల్‌లా జాతీయ కార్యదర్శి, అంబేద్కర్ సాహిత్య అకాడమీ రాష్ట్ర అధ్యక్షులు మధు భావల్కర్ పిలుపునిచ్చారు. శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్‌లో నిర్వహించిన బౌద్ధ సంఘ అంబేద్కర్ సంఘం నాయకులుతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తోపాటు, విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. భారతీయ బౌద్ధులకు పర్సనల్ లా కోసం సుప్రీం కోర్టులో పిటిషన్ వేసి ఉందని వెంటనే తీర్పు వెల్లడించాలని, ఈ విషయంపై తెలంగాణ రాష్ట్రంలో చైతన్య సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాంకిడి మండల మహారాష్ట్ర సరిహద్దులో ఉండడంతో మొదటి సమావేశం నిర్వహిస్తున్నట్లు అనంతరం రాష్ట్రంలోని మంచిర్యాల, ఆదిలాబాద్, నిర్మల్, కరీంనగర్, నిజామాబాద్, హైదరాబాద్ పట్టణనల్లో సమావేశాలు నిర్వహించి చైతన్య సదస్సులు నిర్వహించి అవగాహన కల్పించానున్నట్లు తెలిపారు. ఈ నెల 25,26 తేదీల్లో నాగపూర్ పట్టణంలోని కామ్టీ లోని కబీర్ దాస్ గ్రంథాలయంలో జాతీయం స్థాయి సమావేశం జరగనుందని ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్రం నుండి అధిక సంఖ్యలో ప్రతినిధులు హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజి ప్రధాన కార్యదర్శి విజయ్ ఉప్రే, గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే సమాజ్ అధ్యక్షులు దుర్గం శ్యామ్ రావు లహుజీ దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు పాండుజి జాడే, సిద్ధార్థ యువజన సంఘం నాయకులు విట్టల్ చునార్కర్, రమేష్, మనోజ్ దుర్గం దీపక్, కొయ్యల మహేష్ పాల్గొన్నారు.

## బీసీ బంద్ విజయవంతం చేయండి

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**



**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 17 అక్టోబర్ :** బజారత్నూర్, ఇచ్చోడ మండలాల్లో బంద్‌లో పాల్గొననున్నా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ అన్ని మండ లాల్లో బంద్‌లో పాల్గొనాలని బోథ్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్త లకు సూచించరు. బీసీ బందు విజయవంతం చేయాలని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈనెల 18న తలపెట్టిన బంద్ ను తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. 42శాతం బీసీ రిజర్వేషన్ కోసం శాంతియుతంగా నిరసనలు వ్యక్తం చేయాలన్నారు. బీసీల శ్రేయస్సు కోసం జరుగుతున్న పోరాటానికి అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. వ్యాపారులు, విద్యార్థులు, సంఘాల ప్రతినిధులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని బీసీ సమాజ ఐక్యతను చాటాలని పేర్కొన్నారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే మా లక్ష్యం



**లోకేశ్వరం అక్టోబర్ 17(ప్రజాజ్యోతి) :** నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం కష్టపడుతున్నామని వారి అభ్యున్నతే మా లక్ష్యమని ముధోల్ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలోని అర్లీ బ్రిడ్జ్ గురువారం జరిగిన క్యాబినెట్ మీటింగ్లో నిర్ణయం తీసుకొని మంజూరు చేయడం జరిగిందని అందుకు గాను రోడ్ల భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలిపారు రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా సొసైటీ ద్వారా కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భోజన్న నిర్మల్ భైంసా మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు భీమ్ రెడ్డి ఆనందరావు పటేల్ ఆత్మ ఛైర్మన్ నర్సారెడ్డి ఎంపీడీవో సల్మాన్ రాజ్ బిజెపి నాయకులు మండే శ్రీధర్ బిజెపి మండల అధ్యక్షుడు సాయన్న పిఏసిఎస్ ఛైర్మన్ రత్నాకర్ రావు పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ చిన్నారావు లోకేశ్వర్ మాజీ ఎంపీటీసీ జయసాగర్ రావు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటి బందును పూర్తిగా విజయవంతం చేయాలి

**రాష్ట్ర (మేదరి) మహేంద్ర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మధిరె సత్యనారాయణ**

**ఖానాపూర్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ వ్యాప్తంగా బీసీ 42 శాతం రిజర్వేషన్ల మేరకు తలపెట్టిన బందును పూర్తిగా విజయవంతం చేయాలని రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మదిరె సత్యనారాయణ ఒక ప్రకటనలో కోరారు బందుకు తమ కుల సంఘాలు మద్దతు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈమెరకు తెలంగాణ రాష్ట్రంలోని రాష్ట్ర కమిటీ జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కమిటీల సభ్యులంతా బందులో పాల్గొని సహకరించాలని సత్యనారాయణ కుల సంఘాలకు పిలుపునిచ్చారు.

## బంధు జయప్రదం చేయాలి

**- బీసీ జేఏసీ పిలుపు**



**ఖానాపూర్ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** శనివారం బిసి జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌లో భాగంగా ఖానాపూర్ బంద్ ను జయప్రదం చేయలని ఖానాపూర్ బిసి జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు నందిరామయ్య బిసి రాజన్న, కొత్తపల్లి సురేష్ కుమార్, ఆకుల శ్రీనివాస్, నిమ్మల రమేశ్, ఏనుగందుల నారాయణ,బి సి రమేష్,అడ్డగట్ల రాజన్న, రాం భీమన్న,ఎన్ రమేశ్,ఎల్ రాములు, లక్మణ్ తుమ్మనపల్లి లక్మణ్ తదితరులు పాల్గొన్నారు

## పంచముఖ హనుమాన్ మందిర ప్రాంగణంలో వేరే మందిరాల నిర్మాణం తగదు



**ఖానాపూర్ అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణం చౌరస్తానే పంచముఖ హనుమాన్ చౌరస్తాగా పిలవడు తున్న ఆలయ ప్రాంగణంలో ఇతర ఆలయాలను ఇతరత్న పనులకు స్థానిక వివిధ పార్టీ లకు చెందిన నాయకులు రాజకీయాల కోసం ఓట్ల కోసం ప్రేరేపించి షెడ్లు వేయడం సరికాదని పంచముఖ ఆలయ కమిటీ సభ్యులు అల్లాడి వెంకటేశ్వర్లు తోట హనుమంతు తుమ్మనపల్లి లక్ష్మణ్ ఎడ్ల రాజేశ్వరి జోగు రాజేశ్వర్ బాలసంకుల రాజేందర్ సింగ్ ప్రవీణ్ గట్టు రాజేశ్వర్‌లు అన్నారు నిన్న అనగా తేదీ 16 రోజున స్థలంలో ఏదో నిర్మాణం కోసం పునుకోవడం తగదని పంచ ముఖ ఆలయ కమిటీ అభివృద్ధిని గుర్తెరిగి దీన్ని విరమించుకోవాలని అన్నారు రానున్న రోజుల్లో పంచముఖ హనుమాన్కు ఈ స్థలమంతా బాగుంటదని మేము వద్దంటున్నాను తప్ప వేరే ఉద్దేశం లేదన్నారు హిందువులమంతా ఒక్కటే మన లోపల ఐక్యమత్యంగా ఉండి పంచముఖ హనుమాన్ పూర్తిస్థాయి దేవాలయ నిర్మాణానికి కృషిచేసి ఆ ప్రాంగణమంతా ఒక్క హనుమాన్ మందిర్కే ఉంచాలని కోరుతున్నామని ప్రకటనలో అన్నారు.

## భీమన్న గుట్టపై ముదిరాజ్ల పోరాటం

**అన్యాక్రాంతం కాకుండా చూడాలని అదనపు కలెక్టర్‌కు వినతి**



**నిర్మల్,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు భీమన్న గుట్ట ప్రాంతం అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ముదిరాజ్లకు కేటాయించిన స్థలాన్ని వారికే అప్పగించి న్యాయం చేయాలని కోరుతూ ముదిరాజ్ కులస్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.ఎన్నో ఏళ్లుగా పండ్ల చెట్ల పెంపకం ద్వారా ముదిరాజ్ కులస్తులకు జీవనోపాధి కల్పిస్తున్న భీమన్న గుట్ట ప్రాంతం నేడు ఆక్రమణలకు గురవుతుందని ముదిరాజ్ కుల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని న్యాయం చేయాలని వారు కోరారు.లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ముదిరాజ్ కులస్తులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల నాయకులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు అండగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం

– ప్రమాణాలతో కూడిన విద్య, వైద్యం, పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దామోదర రాజనర్సింహ

– మక్తల్‌లో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన మంత్రులు రాజనర్సింహ, వాకిటి శ్రీహరి









**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో ప్రమాణాలతో కూడిన విద్య,మెరుగైన వైద్యం, పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ, సాంకేతిక శాఖ, జిల్లా ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గత ప్రభుత్వ హయంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదలకి సన్నబియ్యం,నూతన రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లను రాజకీయాలకు అతీతంగా మంజూరు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్లక్రమంలో భాగంగా శుక్రవారం మక్తల్ మండల పరిధిలోని సంగంబండ ( దివంగత చిట్టెం నర్సిరెడ్డి బ్యాలెన్సింగ్) రిజర్వాయర్ తో పాటు మక్తల్ పట్టణంలోని పెద్ద చెరువు మిని ట్యాంక్ బండ్ లో చేప పిల్లలను మత్స్య శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి తో కలిసి విడుదల చేశారు. తరువాత రూ.3 కోట్ల77 లక్షల వ్యయంతో మక్తల్ మినీ ట్యాంక్ బండ్ సుందరీకరణ పనులకు మంత్రులు శంకుస్థాపన చేసి వన మహోత్సవంలో భాగంగా మినీ ట్యాంక్ బండ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఆ తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రులు దామోదర రాజనర్సింహ,వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ తమ ప్రభుత్వంలో 100 శాతం రాయితీతో 26 వేల చెరువుల్లో 88 కోట్ల చేపపిల్లలు,10 కోట్ల రొయ్య పిల్లలను "ఉచితంగా పంపిణీ" చేస్తున్నట్లు వెల్లడించారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాళ్ళతో తనకు అవినాభావ సంబంధం ఉందని, తమ ప్రాంతాలు సంగారెడ్డి,జోగిపేట, సదాశివ పేట లలో ఆ సామాజిక వర్గానికి చెందిన వాళ్లు చాలా ఉన్నారన్నారు. బీసీ సమాజంలో నాయకత్వం ఎదగాలని, తద్వారా వెనకబడ్డ కులాలకు బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం అందుతుందన్నారు. ఎస్సీ సామాజిక వర్గాల 30 ఏళ్ల పోరాటానికి చరమగీతం పడి వారి వర్గీకరణ కల నెరవేర్చింది కాంగ్రెస్ పార్టీ అని, సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం అన్నారు. బీసీ సమాజంలో నూటికి నూరు శాతం కమిట్మెంట్ ఉన్న నాయకుడు వాకిటి శ్రీహరి అని ముదిరాజ్ కులంలో పుట్టిన శ్రీహరి ఆ జాతికే గర్వకారణం అని కొనియాడారు. గతంలో ఈ ప్రాంతానికి వచ్చిన సందర్భంగా తన శాఖకు సంబంధించి అనేక అభివృద్ధి పనులు మంజూరు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. ఇక పై ప్రతీ 30 కిలోమీటర్లకు ఒక డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ నిర్ణయం తీసుకుందని, జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువఉంటుందని,అలాంటి బ్లాక్ పాయింట్ల వద్ద ట్రామా సెంటర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని,ఈ ఏడాదిలో డిసెంబర్లో ట్రామా సెంటర్లు అందుబాటులోకి వస్తాయని మంత్రి చెప్పారు. గతంలో తాను ఇచ్చిన హామీ మేరకు 6 నెలల్లో మహబూబ్ నగర్ లో క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్, ఎం ఆర్ ఐ సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు.నారాయణపేట లో 50 సీట్లతో ఇప్పటికే మెడికల్ కాలేజీ అందుబాటులోకి తీసుకొని వచ్చామని, మరో 9 నెలల్లోచికిత్స కోసం హైదరాబాద్ వరకు వెళ్లకుండా గ్రామాల్లోనే చికిత్సా అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన తెలిపారు. సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీద బడుగు బలహీనర్గాలకు న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. పక్కన కృష్ణమ్మ పారుతున్నా గత పాలకుల నిర్లక్ష్యం వల్ల మక్తల్ ప్రాంతానికి నీళ్లు రాలేదనీ, కాంట్రాక్టర్లను బతికించడానికే గత పాలకులు ప్రాజెక్టులు తెచ్చారని ఎద్దేవా చేశారు. గత పాలకుల మాటలే తప్ప చేతలు లేవు అన్నారు.గత పాలకులు మైక్ పట్టుకున్న ప్రతిసారి జీవో 69,14 అని కాగితాలు చూపించి మాత్రమే కాలం గడిపారు తప్ప ప్రాజెక్టు పూర్తి చేయలేదనీ ధ్వజమెత్తారు. ఈ ప్రాంతం వెనుబాటు తనానికి గురి అయిందని గుర్తించి , జీవో నెం 69,14 ద్వారా ఈ ప్రాంతం సస్యశ్యామలం కావాలని నారాయణపేట– మక్తల్–కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతం అభివృద్ధి కావాలని కృషి చేస్తున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఈ ప్రాజెక్టు పూర్తి చేయకుండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చివరి అవకాశం కింద నీళ్లు ఇస్తాం జీవో ఇచ్చి కాన్సల్ చేసిందన్నారు. ఈ సందర్భంగా మనం సత్యసాయిబాబా ను గుర్తు చేసుకోవాలని 75 గ్రామాలకు నీరు అందిస్తూ పైపు లైన్ వేస్తే అలా కాదు మేము ఎక్కువ చదివాం మాకు ఎక్కువ తెలుసని, కాంట్రాక్టర్ల కోసం పక్కనే ఉన్న ప్రాజెక్టు మూసివేసి ఇక్కడ ఉన్న నీళ్లను శ్రీశైలం దగ్గర ఏలూరు బ్యాక్ వాటర్ కి తరలించి అక్కడినుండి నాగర్ కర్నూలు టు జడ్చర్ల టు మరికల్ నుండి నారాయణ పేట,మక్తల్ కి నీళ్లు ఇచ్చే పరిస్థితి దాపురించిందని, ఎక్కడ ఏ చిన్న పైపు పగిలినా నీటి సరఫరా నిలిచిపోతుందని చెప్పారు. 30 కిలోమీటర్ల దూరంలో కృష్ణమ్మ నీళ్లు ఇస్తుంటే 330 కిలోమీటర్ల దూరం టెలర్స్ పెట్టడం జరిగిందనీ,కాంట్రాక్టర్లను బతికించడానికే గత పాలకులు ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. పాలమూరు – రంగారెడ్డి కాలువల నీళ్లు ఇస్తాం అని కథలు చెప్పారు తప్ప ప్రాజెక్టు పూర్తి చేయకపోగా,నారాయణపేట – మక్తల్ – కొడంగల్ ప్రాజెక్టు పూర్తి చేస్తుంటే అడుగడుగునా అడ్డుకోవాలని చూస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రాజెక్టు కోసం భూమి ఇచ్చిన వారిని బి.ఆర్.ఎస్. నాయకులు రెచ్చగొడుతున్నారు.భూ సేకరణలో భాగంగా భూములు ఇచ్చిన వారికి మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో ఎకరానికి 14 లక్షలు ఉంటే 20 లక్షలు పెంచి ఇచ్చామని తెలిపారు.ఈ ప్రాంతం వెనుకబాటుతనానికి గురి కాకుండా మళ్ళీ ఒక భూత్పూర్, నేరేడుగం కాకుండా 94% రైతులు స్వచ్ఛందంగా ఈ ప్రాజెక్టుకు భూమి ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఏదైనా శాఖకు మార్చిలో బడ్జెట్ కేటాయిస్తే మళ్ళీ మార్చిలోనే బడ్జెట్ పెంచుతారు కానీ తాను మధ్యలో మంత్రిగా పదవి బాధ్యతలు తీసుకున్న తరువాత గతంలో ఎన్నడూ లేని విధంగా దాదాపుగా 123 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించడం జరిగిందని తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి మత్స్య శాఖ కేటాయించడం దేశంలోనే ఇదే మొదటిసారి అని పేర్కొన్నారు. గతంలో చేప పిల్లల పంపిణీలో అక్రమాలు జరిగాయనీ, తాను బాధ్యతలు తీసుకున్న తరువాత మత్స్య శాఖను ప్రక్షాళన చేశానని చెప్పారు. అన్ని చెరువుల దగ్గర చేప గుర్తు వున్న బోర్డు ఏర్పాటు చేసి అందులో చేప రకం,ఎన్ని చేపలు వదిలాం,సంఘం అధ్యక్షుడు పేరు, ఎస్ ఐ పేరు ఫోన్ నెంబర్ తో కూడిన వివరాలు ఉ ంటాయన్నారు. ఈరోజు ప్రారంభం చేసిన చేపల పంపిణీ ద్వారా 5 లక్షల కుటుంబాలకు ఉపాధి కలుగుతుందని, ఈ ఘనత తమ కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. మక్తల్ నియోజకవర్గంలో 255 నీటి వనరులు ఉన్నాయని వాటిలో 94 లక్షల చేప పిల్లలను వదలడం జరుగుతుందని, దీనివల్ల 46 మత్స్య సహకార సంఘాలలోని 4500 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని ఆయన తెలిపారు. మక్తల్ పట్టణంలో మినీ ట్యాంక్ బండ్ బ్యూటీఫికేషన్ పనులు దాదాపుగా 4 కోట్లతో ప్రారంభించామని, ఈ పనులు కూడ అడ్డుకోవడానికి బి.ఆర్.ఎస్ నాయకులు ప్రయత్నం చేశారనీ ఎన్ని అడ్డంకులు ఎదురైనా సుందరీ కరణ పనులను పూర్తి చేసి తీరుతాం అన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్ తో బాధ పడుతున్నసరే చేప పిల్లల పంపిణీ కార్యక్రమానికి వచ్చారని, ఇది వరకే మక్తల్ నియోజకవర్గానికి 2 ఆసుపత్రులు ఆత్మకూరు 22 కోట్లతో నిర్మాణం,మక్తల్ ప్రాంతంలో 42 కోట్లతో నిర్మాణం,2 డయాలసిస్ సెంటర్లు,5 అంబులెన్స్, అమరచింత మండల కేంద్రంలో ఉన్న ఆసుపత్రికి 23 మంది వైద్య శాఖ స్టాఫ్ ను మంత్రి దామోదర రాజనర్సింహ కేటాయించారని గుర్తు చేశారు. మన ప్రాంతానికి నిధులు కేటాయించడంలో చొరవ చూపిస్తున్న దామోదర రాజనర్సింహ మన జిల్లాకు ఇన్చార్జి రావడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎస్పీ డాక్టర్ వినీత్, ఎమ్మెల్యేలు డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఈర్లపల్లి శంకర్, రాష్ట్ర మత్స్యశాఖ చైర్మన్ సాయి, మత్స్య శాఖ డైరెక్టర్ నిఖిల, జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, జిల్లా మత్స్యశాఖ చైర్మన్ కాంత్ కుమార్, మత్స్యశాఖ జిల్లా అధికారి రహమాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భవిత విద్యాలయం స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

– బెడ్ రూమ్, కిచెన్ హాల్ ఉన్న ఇంటికి స్కూల్ పర్మిషన్

– ఎలాంటి పర్మిషన్ లేకున్నా పర్మిషన్ ఉన్నట్టు చూపి స్తున్నాడు

– ఎర్రవల్లి మండల విద్యాశాఖ అధికారి జె అమీర్ పాషాకి వినతిపత్రం

అందజేసిన పి వై ఎల్, జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య



**అలంపూర్ డివిజన్ అక్టోబర్ 17:**బెడ్ రూమ్ హాల్ కిచెన్ ఉన్న ఇంటికి స్కూల్ పర్మిషన్ ఇవ్వడం ఎంతవరకు కరెక్ట్. గద్వాల జిల్లా పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ.. అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీ భవిత విద్యాలయం స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న విద్యార్థులకు మౌలిక కావాల్సిన వసతులు అనగా ఆటస్థలం,ఆట వస్తువులు,లైబ్రరీ, బాత్రూం,ఫైర్ సేఫ్టీ,ఇలా మొదలగు వసతులు ఏమి లేవు అన్నారు. గురుకులం కోచింగ్ పేరిట రెసిడెన్షియల్ పర్మిషన్ లేకుండా హాస్టల్ నిర్వహిస్తూ వేలకు వేల ఫీజులు దండుకుంటూ సీటు వచ్చినక్క అదనంగా మరొక 10,000వేల రూపాయలు ఇవ్వాలంటూ తల్లిదండ్రులను నుండి వసూలు చేస్తున్న స్కూల్ యాజమాన్యం ఇలాంటి స్కూల్ యాజమాన్యాలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎంఈఓ ని కోరడం జరిగింది.



## బీసీ జేఏసీ బంద్‌కు భారతీయ జనతా పార్టీ సంపూర్ణ మద్దతు

– బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి శాంతి కుమార్



**మహబూబ్ నగర్ అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** బీసీ సామాజిక న్యాయం కోసం చేపడుతున్న పోరాటానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు ఇస్తోందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. శాంతి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీన బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్ కార్యక్రమానికి బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటించిన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బంద్ విజయవంతం చేయడానికి చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో బీసీ జేఏసీ చేపట్టిన ఈ ఉద్యమం, సామాజిక న్యాయానికి నిదర్శనం అని ఆయన అన్నారు. దేశంలో బీసీల హక్కుల కోసం బీజేపీ సుదీర్ఘకాలంగా పోరాడుతోందని, ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గంలో 27 మంది బీసీ మంత్రులు ఉండటం దీనికి స్పష్టమైన ఉ దాహరణగా ఆయన పేర్కొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం:**

కాంగ్రెస్ పార్టీ నిర్లక్ష్యం, రాజకీయ ద్రోహమే బీసీల అన్యాయానికి మూలకారణం అని ఆయన విమర్శించారు. హైకోర్టులో రిజర్వేషన్లపై విచారణ జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల వాదనలు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. బీసీల రిజర్వేషన్లకు హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. ఈ ద్రోహమే బీసీ సమాజాన్ని మోసం చేసింది అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు.

## పౌష్టికాహారంతో ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం: జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్











**గద్వాల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):** ప్రతి మనిషి శారీరక,మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం తీసుకోవడం అత్యంత అవసరమని,ఫలితంగా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 16 వరకు జాతీయ పోషణ మాసం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని బాల భవన్ లో ఐసిడిఎస్ గద్వాల అర్బన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.గర్భిణీలు,బాలింతలు, చిన్నారులు పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని ఏటా పోషణ మాసం కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందన్నారు.మహిళలు గర్భం దాల్చిన సమయం నుంచి ప్రసవం అనంతరం బిడ్డకు సుమారు వెయ్యి రోజులు పౌష్టికాహారంతో కూడిన పోషణ ఆవశ్యకత గురించి వివరించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.ఆహారంలో కార్బోహైడ్రేట్స్ తో పాటు ప్రోటీన్స్,విటమిన్స్,తదితర సమపాళ్లల్లో ఉంటేనే సంపూర్ణ పౌష్టికాహారం తీసుకున్నట్లని పేర్కొన్నారు.పౌష్టికాహారం ఆవశ్యకత గురించి గర్భిణీ స్త్రీలు,బాలింతలు,కిశోర బాలికలకే కాక ఆయా కుటుంబాల్లోనే పురుషులకు కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. కుటుంబానికి ఆర్థిక విషయాల్లో ముఖ్య భూమిక పోషించే మగవాళ్లకు పోషణ విషయంపై అవగాహన ఉంటే అందుకు అనుగుణంగా ఆహారంపై ఖర్చు చేయడానికి అవకాశం ఉందన్నారు.ఆయా అంగన్వాడి కేంద్రాల పరిధిలోని ఉండే గర్భిణీ స్త్రీలు, బాలింతలు,చిన్నారులకు ప్రభుత్వం నుంచి సరఫరా చేసే పాలు,గుడ్లు,ఇతరత్రా ఆహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు.గర్భంలోని బిడ్డ ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో ముఖ్యమని,సరైన పోషణ ఉంటేనే ఆ బిడ్డ శారీరకంగా,మానసికంగా ఆరోగ్యంగా పెరుగుతుందన్నారు.గతేడాది యూనిసెఫ్ నివేదిక ప్రకారం మన జిల్లాలో తక్కువ బరువుతో శిశువులు జన్మించడం జరిగిందని గుర్తు చేస్తూ,జిల్లాలో శిశు మరణాలు సంభవించకుండా పౌష్టికాహార ఆవశ్యకత గురించి ఒక్క నెలలోనే కాదు ఏడాదంతా తరచూ అవగాహన కల్పించాల్సిన బాధ్యత అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు,ఆయాలపై ఉందన్నారు.ప్రతి చిన్నారి పోషణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,నెలవారీగా శిశువుల బరువు,ఎత్తు తెలుసుకుంటూ వారికి అవసరమైన ఫీడింగ్ అందజేయాలన్నారు.మన సమాజంలో నేటికీ బాలింతలు కొన్ని ఆహార పదార్థాలు తీసుకోరాదనే అపోహలు ఉన్నాయని,కానీ వైద్యుల సూచన ప్రకారం పౌష్టికాహారంతో కూడిన బ్యాలెన్స్ డైట్ తీసుకోవడం అత్యంత ఆవశ్యకమన్నారు. చిన్నారులకు కనీసం ఆరేళ్ల వయసు వరకు అందించే పౌష్టికాహారం వారి ఆరు దశాబ్దాల జీవితానికి ఉపయోగపడుతుందని తెలియజేశారు.ప్రతి ఉద్యోగి నిబద్ధతతో పని చేస్తూ చిన్నారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా అందేలా కృషి చేయాలన్నారు.ఫలితంగా భవిష్యత్తులో దేశ అభివృద్ధిలో తమ వంతు పాత్ర పోషించే గొప్ప పౌరులను సమాజానికి అందించిన వారవుతారన్నారు.అనంతరం కలెక్టర్,ఇతర అధికారులు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం,శిశువులకు అన్నప్రాసన,గర్భిణీలకు సామూహిక సీమంతం కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే పోషణ ఆవశ్యకతను వివరించే గోడపత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా పోషణ గురించి,డ్రగ్స్ నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ,జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సునంద,డిఎంహెచ్ఓ డాక్టర్ సిద్ధప్ప,డిప్యూటీ డిఎంహెచ్ ఓ సంధ్య కిరణ్మయి,మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్,డిఆర్డిఎ ఏపిడి శ్రీనివాసులు,డిపిఎం సలోమి,బాలల సంరక్షణ అధికారి నరసింహ,ఐసిడిఎస్ అధికారులు,అంగన్వాడి కార్యకర్తలు,ఇతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ ఆలయాన్ని దర్శించుకున్న పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి







**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 17:** అలంపూర్ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవాలయానికి శుక్రవారం రోజున పాండిచ్చేరి మాజీ ముఖ్యమంత్రి,అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శిడాక్టర్.ఎస్.ఏ.సంపత్ కుమార్ గద్వాల జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత విరు హాజరైన సందర్భంగా జోగులాంబ ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆలయ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘం ద్వారా నైపుణ్యాభివృద్ధి అవసరం - ఫణిధర్ సంగం

### కిట్స్ వరంగల్‌లో "సమశోధిని-25" ప్రారంభం

**హసన్‌పర్తి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్-వరంగల్)లో జాతీయ స్థాయి విద్యార్థి సాంకేతిక సింపోజియం "సమశోధిని-25" ప్రారంభమైంది. సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ నార్తర్న్ టూల్ & ఎక్విప్‌మెంట్ సంస్థ టాలెంట్ ఎంగేజ్‌మెంట్ లీడ్ ఫణిధర్ సంగం హాజరై దీపప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫణిధర్ సంగం మాట్లాడుతూ, విద్యార్థి సంఘాల ద్వారా నైపుణ్యాభివృద్ధి కోసం సృజనాత్మకత, సహకారం, ఆవిష్కరణల దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఫ్రంట్ ఎండ్, బ్యాక్ ఎండ్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. నైపుణ్యాలు, కమ్యూనికేషన్, ఆత్మవిశ్వాసం ఉంటేనే విజయాన్ని సాధించగలమని అన్నారు. కిట్స్ చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, అదనపు కార్యదర్శి వి.సతీష్‌కుమార్ కార్యక్రమ నిర్వాహకులను అభినందించారు. సతీష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు సానుకూల దృక్పథం, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోకరెడ్డి తెలిపారు. "సమశోధిని" వేదిక విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలతో పాటు నాయకత్వ లక్షణాలు, కమ్యూనికేషన్ ప్రతిభను పెంచుతుందని. 12 వర్క్‌షాప్‌లు, పేపర్ ప్రెజెంటేషన్లు, ప్రాజెక్ట్ ఎక్స్‌పో, ఇన్నోవిజన్, ట్రెజర్ హంట్ వంటి 80కు పైగా సాంకేతిక కార్యక్రమాలు రెండు రోజులపాటు జరుగనున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గవర్నింగ్ బాడీ సభ్యుడు, రిటైర్డ్ జడ్జి కె.దేవీప్రసాద్ అధ్యక్షత వహించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.కోమల్‌రెడ్డి, డీన్‌లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థి ప్రతినిధులు పాల్గొన్నారు. సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు ఈ టెక్ ఫెస్ట్‌లో పాల్గొంటున్నారు.



## నూతన మండల అభివృద్ధి అధికారినిని సత్కరించిన బిఆర్ఎస్ నాయకులు



**హసన్‌పర్తి, అక్టోబర్ 17 (ప్రజావార్త) :** హసన్‌పర్తి మండల నూతన అభివృద్ధి అధికారి సుమన వాణిని ఈరోజు హసన్‌పర్తి మండలంలో ఘనంగా సన్మానించారు. హసన్‌పర్తి బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బండి రజని కుమార్ ఆమెకు శాలువా కప్పి సత్కారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రజని కుమార్ మాట్లాడుతూ.. "మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంపీడీవో సుమన వాణి మంచి కృషి చేయాలనీ,ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మేక భగవాన్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సంఘాల విక్టర్ బాబు, మల్లారెడ్డి, గ్రామపతి అధ్యక్షులు కొయ్యడ గోపి, మాజీ ఎంపీపీ కేతప్పాక సునీత తదితరులు పాల్గొన్నారు.

## నేటి బీసీ బంద్ విజయవంతం చేయాలి

– డిబిఎఫ్ పిలుపు



**హసన్‌పర్తి, అక్టోబర్-17(ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలంటూ అక్టోబర్ 18న బీసీ సంఘాలు ప్రకటించిన రాష్ట్ర బంద్‌కు దళిత బహుజన ఫ్రంట్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్ ఈ మేరకు పిలుపునిచ్చారు.వారు మాట్లాడుతూ బీసీలపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల ముందుకు తీసుకురావడమే ఈ బంద్ ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యాసంస్థలు, వ్యాపార వర్గాలు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి బంద్‌ను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.బీసీల రిజర్వేషన్లను తగ్గించే కుట్రలకు తగిన సమాధానం ఇవ్వాల్సిన సమయం ఇదేనని రమేష్, రాజేందర్ అన్నారు. అఖిలపక్షాలు, వామపక్షాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు బంద్‌కు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొర్ర సంపూర్ణ, చుంచు విజేందర్, మేకల అనిత, చుంచు నరేష్, మాదాసి సురేష్, బచ్చులకూరి సారంగపాణి, ఇసంపల్లి కిరణ్, చుంచు రాజు, ప్రశాంత్, బస్వారెడ్డి, శివకుమార్, సుదన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సుజాత విద్యానికేతన్‌లో హరిత దీపావళి వేడుకలు







**హసన్‌పర్తి, అక్టోబర్ 17 (ప్రతినిధి) :** కాలుష్య రహిత పర్యావరణం కోసం "హరిత దీపావళి" కార్యక్రమాన్ని హసన్‌పర్తి లోని సుజాత విద్యానికేతన్ హై స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. పర్యావరణ మిత్ర, ఎన్జీసీ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు దీపాలు వెలిగించి పూలతో పాఠశాలను అలంకరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ, దీపావళి పండుగను కాలుష్య రహితంగా జరుపుకోవాలని విద్యార్థులను ఆహ్వానించారు. బాణసంచా పేల్చడం వలన శబ్ద, వాయు కాలుష్యం ఏర్పడి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావాలు చూపుతాయని తెలిపారు. ప్రమాదకర రసాయనాలు కలిగిన టపాసులు మానవులకే కాక పశుపక్ష్యాదులకు కూడా హానికరమని, అందువల్ల హరిత టపాసులు వాడాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో సుజాత విద్యానికేతన్ పాఠశాల ప్రత్యేక గుర్తింపు సాధించిందని, గత మూడు దశాబ్దాలుగా వివిధ స్థాయిల్లో సుమారు అరవై వేల పురస్కారాలు అందుకున్నట్లు ఆయన తెలిపారు. ఇద్దరు రాష్ట్రపతులు, ఐదుగురు కేంద్ర మంత్రులు, ఇద్దరు గవర్నర్లు, ఇద్దరు ముఖ్యమంత్రులచే సత్కారం పొందిన దేశంలోని ఏకైక పాఠశాలగా పేరు తెచ్చుకున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, రాధా కుమారి, అరుణ, సంధ్య, సుచిత్ర, ప్రవళిక, సరిత, సుధారాణి, భవాని, వెంకటేశ్వర్లు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తప్పనిసరి చేయాలి

– సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు




**హసన్‌పర్తి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలో బీసీల జనాభా 52 శాతం ఉండగా, కేవలం 29 శాతం రిజర్వేషన్ మాత్రమే ఇవ్వడం తీవ్ర అన్యాయమని సీపీఐ(ఎం) హసన్‌పర్తి మండల కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించకపోతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో బీసీల హక్కులపై హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విస్మరించడం ప్రభుత్వాల అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో సరైన ప్రాతినిధ్యం కల్పించకపోతే సామాజిక న్యాయం సాధ్యం కాదన్నారు. ప్రభుత్వం వెంటనే బీసీల జనాభా లెక్కలు విడుదల చేసి, న్యాయమైన రిజర్వేషన్ అమలు చేయాలని గుమ్మడి రాజుల రాములు డిమాండ్ చేశారు. వెనుకబడిన వర్గాల హక్కుల కోసం సీపీఐ(ఎం) ఎల్లప్పుడూ పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పుల్ల అశోక్, మంద సుచందర్, వేలు సుమన్, వేలు రజిత, గబ్బెడ సతీష్, నాంపల్లి మౌనిక, అజీమా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ప్రముఖులు



**ఎల్కతుర్తి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రం లోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమానికి. ఎల్కతుర్తి మండల మార్కెట్ చైర్మన్ సుకినే సంతాజి కూతురు అల్లుడు, శ్రీ బుస్సారీ అశ్విని – శివాజీ ల ప్రథమ పుత్రిక మను శ్రీ కి నూతన వస్త్ర, ఫల, పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని ఆశీర్వదించిన. మాజీ శాసన సభ్యులు ఆరూరి రమేష్, తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వేంకటేశ్వర్లు, తెలంగాణ రైతు రక్షణ సమితి హనుమకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల హింగే భాస్కర్, మోటే చిరంజీవి, సుకినే సుధాకర్, హింగే రవీందర్, కదం రాములు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కౌడగాని రాంబాబు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొండూరు జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**రాయపర్తి అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పరిశుభ్రమైన, స్వచ్ఛమైన, నాణ్యమైన, సురక్షితమైన, మంచినీటిని అందించాలనే సంకల్పంతో కొండూరు గ్రామ వాస్తవ్యులు ప్రముఖ న్యాయవాది మహమ్మద్ ఫజల్ రెహమాన్ వారి తండ్రి స్వర్గీయ మహమ్మద్ అబ్దుల్ మన్న ను జ్ఞాపకార్థం సుమారు 55 వేల రూపాయల విలువచేసే వాటర్ ప్లాంట్ ను పాఠశాలకు అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇదే పాఠశాలలో గత 45 సంవత్సరాల క్రితం తను ఈ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించడం జరిగిందని అన్నారు. ఈ పాఠశాల తో ఉన్న అనుబంధం గురించి గుర్తు చేసుకున్నారు. తాను ఈ పాఠశాలలో ప్రాథమిక విద్యను అభ్యసించడం జరిగిందని, అప్పుడు మంచినీళ్ల కోసం తాను పడ్డ కష్టాలను గుర్తు చేసుకున్నానని, ఉన్నత పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ నెలకొల్పడం జరిగిందన్నారు. ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆత్మ న్యూనతను వీడి తమకు నచ్చిన విషయంపై శ్రద్ధ పెట్టి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. తమ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మలత మాట్లాడుతూ గ్రామంలోవిద్యను అభ్యసించిన న్యాయవాది రెహమాన్ తాను జన్మించిన గ్రామంలోని విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని అందించాలని ఉద్దేశ్యముతో పాఠశాలకు వాటర్ ప్లాంట్ అందజేయడం అభినందనీయం అన్నారు. అడ్వకేట్ రెహమాన్ ను ఆదర్శంగా తీసుకొని ఈ పాఠశాలలో చదువుకున్న ఉన్నత స్థానాల్లో ఉన్న మిగతా వారు కూడా పాఠశాలకు ఏదో విధంగా సేవ చేసి పుట్టిన గ్రామం ఋణము తీర్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సత్యనారాయణరావు మాట్లాడుతూ రెహమాన్ న్యాయవాది గ్రామంలోఉన్న ఎంతోమందికి న్యాయ సహాయం చేశారని చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ప్రాథమికో అన్నత పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## జయరామ్ తండాలో విద్యుత్ అధికారులు తండా బాట





**రాయపర్తి అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :** మండలంలోని జయరాం తండా గ్రామంలో విద్యుత్తు అధికారుల పొలం పాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సమస్యల దృష్ట్యా శుక్రవారం సమస్యలను పరిష్కరించడం జరిగింది. ప్రమాదకరంగా ఉన్న స్థానాల్లో 6 పోల్ లెవెల్‌లో రోడ్ క్రాస్ వేయడం జరిగింది. అదే విధంగా నాను నాయక్ తండాలో 11కెవి ఫీడర్ లీడర్ లూజు లైన్ ఉన్నచోట మిడిల్ పోలు వేయడం జరిగింది. రైతులు ఎవరైనా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద సమస్యలు ఉంటే విద్యుత్తు అధికారులకు తెలియపరచి పనులు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏడిఈ నట్రాజ్, అసిస్టెంట్ లైన్‌మెన్ శీను, శ్రీకాంత్, పురుషోత్తం, సురేందర్, వెంకన్న, రాజు, రైతులు పాల్గొన్నారు.

## సీజేఐ బి.ఆర్. గవాయిపై దాడిని ఖండించిన మాదిగ సంఘం నాయకులు



**హసన్‌పర్తి,అక్టోబర్-17 (ప్రజాజ్యోతి) :** దేశ ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి గారిపై దాడి చేసిన న్యాయవాది రాజేష్ కిషోర్‌పై దేశద్రోహం, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని, అలాగే ఈ దాడిని ప్రోత్సహించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మాదిగ సంఘాల ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆరేపల్లి పవన్ మాదిగ (ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు, మండల ఇన్‌చార్జ్) మాట్లాడుతూ – "దేశ ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడే బాధ్యత మనందరిపై ఉంది. దేశ అత్యున్నత న్యాయమూర్తిపై దాడి జరగడం ప్రజాస్వామ్యంపై దాడితో సమానం. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠిన చట్టాలు రూపొందించాలి" అని పిలుపునిచ్చారు.తరువాత హసన్‌పర్తి మండల తాసిల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజారపు బిక్షపతి మాదిగ (ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షుడు), నద్దునూరి ఆనందం మాదిగ, మేకల రమేష్ మాదిగ, తాళ్ల రమేష్ మాదిగ, మేకల ప్రవీణ్ మాదిగ, కుమారస్వామి, జన్ను శేఖర్ మాదిగ, రామంచ సంపత్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాలను పరామర్శించిన

## ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**బాధిత కుటుంబాలకు 50 కేజీల బియ్యం నూనె కాన్ అందజేత**

**రాయపర్తి అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :** మండలంలోని వివిధ గ్రామాలలో వివిధ అనారోగ్య కారణాలతో మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను బాదిత కుటుంబాలకు 50 కేజీల బియ్యం నూనె అందించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కోలన్ పల్లి గ్రామంలో శుక్రవారం నిరుపేద కుటుంబనికి చెందిన ఇంగోజు లింగమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ సహాయం చేసి మరియు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గడ్డల సంతోష్ ను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో2000 రూపాయలు ఆర్థిక సహాయం చేసినరూ. అలాగే కొండాపురం గ్రామంలో యాకుబ్ పాషా కూతురు నజీమా అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీలకు విషయము నూనె క్యాన్ ను ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుల పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఫౌండేషన్ ప్రతినిధిలు గజావెల్లి ప్రసాద్, ఎండి యూసఫ్, సంకినేని ఎల్లస్వామి స్థానిక నాయకులు అయిన పిఎసిఎస్ చైర్మన్ చిట్యాల వెంకన్న,గ్రామ పార్టీ అధ్యక్షులు వంగాల నర్సయ్య, పార్టీ ముఖ్య నాయకులు తోట నర్సింగం, తోట యోగనందు తదితరులు పాల్గొన్నారు.

## జామాయిల్ లోడు ట్రాక్టర్లు పట్టుకున్న ఫారెస్ట్ అధికారులు






**వెంకటాపురం,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కంకలవాగు వంతెన సమీపంలో గురువారం రాత్రి అటవీ అధికారులు రవాణా పత్రాలు సరిగా లేని జామాయిల్ లోడ్ తో వెళుతున్న టీఎస్ 24బి 6120 నెంబర్ గల ట్రాక్టర్ ను పట్టుకున్నారు. ఓవర్ లోడ్ తో అతివేగంగా వెళుతున్న ట్రాక్టర్ పై ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందడంతో అధికారులు అక్కడికి చేరుకొని ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకున్నారు. ఆలుబాక పంచాయతీ పరిధిలోని గ్రామం నుండి భద్రాచలం సారపాక ఐటిసి పేపర్ మిల్లుకు జామాయిల్ కలపను రవాణా చేస్తున్నట్టు తెలిసింది. అయితే రవాణా పత్రాలలో రైతుకు సంబంధించిన పట్టా భూమి వివరాలు,సర్వే నెంబర్ తదితర ముఖ్యమైన వివరాలు లేకపోవడంతో ట్రాక్టర్ ను వెంకటాపురం ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారు.

# జస్టిస్ గవాయిపై దాడి అమానుషం

- ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన
- దాడికి ప్రయత్నించిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలి
- వెంకటాపురం తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేత

**వెంకటాపురం,అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై జరిగిన దాడి ఆదిపత్య కులాల అనాగరిక చర్య అని ఎమ్మార్పీఎస్ వెంకటాపురం,వాజేడు మండలాల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ అన్నారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారం ములుగు జిల్లా వెంకటాపురం రెవెన్యూ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సీజేఐపై దాడికి ప్రయత్నించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ వేణుగోపాల్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్వామి మాదిగ మాట్లాడుతూ.. అక్టోబర్ 7న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసిరి దాడికి పాల్పడడం అనాగరిక చర్య అని,ఈ దాడి ప్రజాస్వామిక, రాజ్యాంగం మీద జరిగిన దాడిగానే ఉందని అన్నారు.ఈ చర్య సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని, దళిత, పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని అన్నారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కావడం కొన్ని ఆధిపత్య శక్తులు జీర్ణించుకోలేకపోతున్నాయని, అందుకే అహంకారపూరితమైన దాడికి తెగ పడ్డారని తెలిపారు.



దాడికి పాల్పడ్డ వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, అలాగే దాడి వెనక ఉన్న శక్తులను గుర్తించి వాళ్లకు కూడా శిక్షలు పడేలా అనుభవం కలిగిన రిటైర్డ్ జడ్జిలను దర్యాప్తు కోసం నియమించి సమగ్రమైన దర్యాప్తును జరిపించాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు ఉన్నత న్యాయస్థానాల్లో పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వేల్పుల మల్లేష్ మాదిగ, యాసం మహేష్ మాదిగ, కోగిల మల్లికార్జున్ మాదిగ, యాసం రమేష్ మాదిగ, మండల నాయకులు వేల్పుల రాజు మాదిగ, చెన్నం గౌతం మాదిగ, పుల్లూరు ముత్తయ్య తదితర మాదిగ నాయకులు పాల్గొన్నారు.



మైలారం గ్రామంలో పశువులకు గాలి కుంటూ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్నీ వరంగల్ జిల్లా DVAHO డా.బాలకృష్ణ గారు ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులందరూ తప్పనిసరిగా పశువులకు గాలి కుంటు టీకాలు వేసుకోవలని కోరనైనది. ఈ కార్యక్రమంలో డా. శ్రుతి, ఎండి.మక్బుల్ జెవిఓ వెంకటయ్య (ఎల్.ఎస్.ఏ), గణేష్ (వి.ఏ), కపిల్, గోపాల మిత్ర రమేష్ రైతులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు: తహసిల్దార్ దయానందం

తుంగతుర్తి, అక్టోబర్ 17, (ప్రజా జ్యోతి):
ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతన్నలు ధాన్యాన్ని విక్రయించే క్రమంలో దళారులను నమ్మి మోసపోవద్దని తుంగతుర్తి తహసిల్దార్ దయానందం అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పలు గ్రామాల్లో



ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులు తమ ఉత్పత్తులకు సరైన ధర పొందవచ్చని ఆయన తెలిపారు. ఐకెపి నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వసతులు కల్పించాలని సూచించారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలులో నిర్వాహకులు అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఏపిఎం అశోక్, సిసి రామయ్య, ఐకెపి నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

చిట్యాల అక్టోబర్ 17(ప్రజా జ్యోతి ప్రతినిధి):
చిట్యాల మండలం నేరడ గ్రామానికి చెందిన వడ్డేపల్లి నరసింహ గురువారం నాడు అకస్మాత్తుగా మరణించడంతో ఆయన పార్థివ దేహానికి





పూలమాలలు వేసి నివాళులర్పించిన 1999 2000 సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి చిన్ననాటి మిత్రులు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు తదనంతరము సీనియర్ పాత్రికేయులు కాసోజు శంకరాచారి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందజేసి నరసింహ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవుల శ్రీను, వడ్డగాని సైదులు,వీరమల్ల శ్రీను, ఐతగాని వేణు,మిరియాల మల్లికార్జున్,చేన్నోజు సుందరాచారి,వడ్డేపల్లి నగేష్, కడారి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అనంతగిరి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)బీ
అనంతగిరి మండల ఫరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో కుమారుడు శుక్రవారం పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అనంతగిరి మండల తహసీల్దార్ హిమబిందు ,పి ఎ సి ఎస్ చైర్మన్ బుర్రా



వెంకటేశ్వర్లు ప్రారంభించారు
ఈ సందర్భంగా తహశీల్దార్ హిమబిందు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఏగ్రేడ్ ధాన్యానికి 2,389 రూపాయలు, బిగ్రేడ్ సన్నరకం ధాన్యానికి 2,369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు మరియు క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో విక్రయించి లాభాలు పొందాలని అన్నారు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతులు తమ యొక్క పట్టాదారు పాసు పుస్తకం జీరాక్స్, ఆధార్ కార్డు జీరాక్స్, బ్యాంకు ఎకౌంట్ జీరాక్స్ ప్రతులను కొనుగోలు కేంద్రం సిబ్బందికి అందజేయాలని అన్నారు ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ కొల్లు వీరయ్య, సిఈవో కొల్లు ప్రభాకర్ రావు, అన్వేష్, కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మోతుకూరి రాజారావు, డైరెక్టర్ బడేటి అంజయ్య, రైతులు కొల్లు సుబ్బారావు, బుర్రా చిన వెంకన్న, గూడపురి వున్నయ్య దేవులపల్లి నరసింహరావు,బుర్రా నాగమల్లేశ్వరరావు, వీరబోయిన సైదులు ,గద్దె వెంకటేశ్వర్లు, పుల్లయ్య, ముత్తేష్ ,బుర్రా సైదులు, రైతులు,తదితరులు పాల్గొన్నారు

# పోలీస్ ప్రజా భరోసా ద్వారా చట్టాల గురించి ప్రజలకు వివరిస్తున్నాం

మఠంపల్లి అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):
సూర్యాపేట జిల్లా పోలీస్ స్టేషన్ ల వార్షిక తనిఖీలలో భాగంగా శు




క్రవారం మఠంపల్లి పోలీస్ స్టేషన్ ను ఎస్పీ నరసింహ తనిఖీ చేసినారు. ముందుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, ఎస్సై బాబు సిబ్బందితో కలిసి ఎస్పీ కి గౌరవ వందనంతో స్వాగతం తెలిపారు. స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన నూతన వాహనాల షెడ్ ను ఈ సందర్భంగా ఎస్పీ ప్రారంభించారు. మొక్కలు నాటి పచ్చదనం పరిశుభ్రత ఉండాలని సూచించారు. అనంతరం సీసీ కెమెరా కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ పరిశీలించారు. స్టేషన్ రికార్డ్స్,కేసుల దర్యాప్తు పెండింగ్ కేసుల వివరాలు,పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భద్రత, అంతరాష్ట్ర సరిహద్దులపై నిఘా,అక్రమ రవాణా,ఫిర్యాదుల నిర్వహణ,డయల్ 100 కాల్స్ పై స్పందన, పాత నేరస్తులు రౌడీషీటర్ల కదలికలపై నిఘా మొదలగు అంశాలను పరిశీలించారు. సిబ్బంది అందరూ కలిసికట్టుగా పనిచేసే ప్రజలకు ఉత్తమమైన పారదర్శకమైన వేగవంతమైన సేవలు అందించాలని కేసుల దర్యాప్తును వేగంగా నిర్వహించాలని కోర్టులతో సమన్వయంతో పని చేస్తూ త్వరితగతిన శిక్షలు అమలయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ఎలాంటి సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని ఒత్తిడి లేకుండా పనిచేయాలని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో గతంతో పోలిస్తే నేరాలు తగ్గుముఖం పట్టాయని రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు తగ్గాయని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని మఠంపల్లి ప్రాంతంలో 50 కి పైగా సీసీ కెమెరాలు పనిచేస్తున్నాయని అన్నారు. మఠంపల్లికి అంతరాష్ట్ర సరిహద్దు ఉన్నందున ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాము,జిల్లాలోకి వచ్చి పోయే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నాము





అసాంఘిక వ్యక్తులు అనుమానిత వ్యక్తులు ఉంటే వారి వివరాలు పక్కగా నమోదు చేస్తున్నామని సూచించారు. అలాగే రాష్ట్రంలో సన్న వడ్లకు సబ్సిడీ ఉన్నందున ఇతర రాష్ట్రం నుండి జిల్లాలోకి అక్రమంగా ధాన్యం దిగుమతి చేయకుండా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని సూచించారు. పరిశ్రమలు అధికంగా ఉండడం వల్ల ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులు కూలి వారు వస్తుంటారు వీరి వివరాలను పక్కాగా నమోదు చేస్తూ వారి సమస్యల పట్ల వారి భద్రత పట్ల కృషి చేస్తున్నామని సూచించారు. నేరాల నివారణకు జిల్లా పోలీస్ శాఖ పటిష్టంగా కృషి చేస్తుందని ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు,డిసిఆర్బి ఇన్స్పెక్టర్ హరిబాబు, హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమందరాజు, మఠంపల్లి ఎస్సై బాబు, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి,శేఖర్ రెడ్డి,సిసి సందీప్, ఐటి కోర్ కానిస్టేబుల్ సుమన్, కానిస్టేబుల్ అంజి, స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# రైతు సంక్షేమం దిశగా కాంగ్రెస్ పాలన

తుంగతుర్తి, అక్టోబర్ 17,(ప్రజా జ్యోతి):
రైతు సంక్షేమం దిశగా సీఎం రేవంత్ రెడ్డి పాలన కొనసాగుతుందని తుంగతుర్తి



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని సింగారం తండా, కేశవపురం, వేలుగు పల్లి, తుంగతుర్తి, సొసైటీ, దేవుని గుట్ట తండా, వెంపటి, గొట్టిపర్తి, దేవుని గుట్ట తండా, మంచ తండా, బండ రామారం గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ దయానందం,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు,వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అధికారులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చివరి వరి గింజ వరకు వడ్లను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులెవ్వరు ఆందోళన చెందకూడదన్నారు.రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి గిట్టుబాటు ధర పొందాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలు తీసుకువచ్చేటప్పుడు 17% తేమ వచ్చే విధంగా ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తాలు, మట్టి పేల్లలు లేకుండా నాణ్యతతో కూడిన ధాన్యాన్ని తీసుకురావాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2369 మద్దతు ధర తో పాటు సన్న రకానికి





రూ.500 రూపాయల బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సీసీ రామయ్య, ఏఇవో లు జోత్స్న, హిమబిందు మాజీ ఎంపిటిసి లు కేతిరెడ్డి లత విజయ్ కుమార్ రెడ్డి, కేతి రెడ్డి రవీందర్ రెడ్డి,సోమ్లు నాయక్, మార్కెట్ డైరెక్టర్ సగ్గం నర్సయ్య, సొసైటీ సీఈవో యాదగిరి , పసుల అశోక్ యాదవ్,సొసైటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల ఐకెపి నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఔషధాల అక్రమ,చట్ట విరుద్ధ కార్యకలాపాల సమాచారం ఇవ్వడి

**యాదాద్రి జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ**

భువనగిరి,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి)
ప్రజారోగ్య పరిరక్షణ మరియు ఔషధ తయారీ, వినియోగానికి,సంబంధించిన అక్రమ కార్యాక లాపాలను,నివారించేందుకు రాష్ట ఔషధ నియంత్రణ పరిపాలన ఒక టోల్ ఫ్రీ నెంబర్ 1800-599-6969 ను ఏర్పాటు చేసింది.ఇట్టి టోల్ నం. అన్ని పని దినాలలో ఉదయం10 గం.లనుండి సాయంత్రం 5.00 గం. ల వరకు అందుబాటులో ఉంటుందని,అలాగే ఈ మెయిల్dcatelangana@gmail, twitter handle @dcatelangana ద్వారా కూడా సమాచారం అందించ వచ్చని,యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి ఔషధ తనిఖీ అధికారి,బాలకృష్ణ ఏలే తెలిపారు.ముఖ్యంగా నివాస, వాణిజ్య,పారిశ్రామిక ప్రాంతాలలో మత్తు కలిగించే, నార్కొటిక్ సంబంధిత ఔషధాల తయారీ,వినియో గం,ప్రిస్క్రిప్షన్



లేకుండా అలవాటు,కలిగించే మందుల అమ్మకం,గర్భస్రావ కిట్లు మరియు,ఇతర నిషేదిత మందుల,అమ్ముకాలు,అలాగే మందుల నాణ్యతపై సమాచారాన్నిపైన పేర్కొనబడిన టోల్ ఫ్రీ నెంబరుకు అందించగలరని ప్రజా ఆరోగ్య బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంటుందని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయని అన్నారు.

# రాష్ట్ర బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు.

**బీసీ బిల్లు షెడ్యూల్ 9 లో చేర్చడంలో బిజెపి దే కీలక పాత్ర**

**బందుకు పిలుపు ఇవ్వడంతోనే బిజెపి బాధ్యత తీరిపోలేదు**

**సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధనుంజయ నాయుడు**

మఠంపల్లి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):
స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయిస్తూ తెలంగాణ అసెంబ్లీ చేసిన బిల్లు కు హైకోర్టులో స్టే ఇవ్వడాన్ని మరియు శాసనసభ ఆమోదించిన బిల్లును షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చకుండా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు చేసిన ద్రోహానికి నిరసనగా ఈనెల 18న జరగనున్న తెలంగాణ బంద్ కు సిపిఐ పార్టీ తన సంపూర్ణ పద్ధతిరిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు తెలియచేశారు. శుక్రవారం నాడు ఆయన మఠంపల్లి మండల కేంద్రంలో సిపిఐ ముఖ్యలతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ గత ఏడున్నర దశాబ్దాలుగా బీసీలను ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారే తప్ప రాజ్యాంగం వారికి ఇచ్చిన హక్కులను బూర్జువా పార్టీలు హరించి వేస్తున్నాయని,ముఖ్యంగా సమాజానికి సంతోషకరమైనప్పటికీ మరి అందరూ బందులో పాల్గొంటే బీసీ బిల్లుకు



అందులోనూ బీసీలకు జరుగుతున్న అన్యాయాలను న్యాయస్థానాలు కూడా పట్టించుకోవడంలేదని కనీసము సుప్రీంకోర్టు అయిన బీసీలకు అనుకూలంగా తీర్పు ఇస్తుందని ఆశ పడ్డామని కానీ 92 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్ ఇవ్వడం ఏమిటి కేవలం 8 శాతం ఉన్న అగ్రవర్ణాలకు కూడా 50% రిజర్వేషన్లు ఇవ్వడం ఏమిటి అని ప్రశ్నించిన వారికి న్యాయం చేయకుండా కోర్టు తీర్పు ఇవ్వడం దురదృష్టకర సంఘటనగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ఈనెల 18న జరిగే తెలంగాణ బంద్ కు అన్ని పార్టీలు మద్దతు తెలిపారు అడ్డుపడుతున్నది ఎవరు అని ప్రశ్నించారు. బీసీలు చేసిన ఉద్యమానికి దిమ్మ తిరిగి ప్రతి ఒక్కరూ దిగివస్తున్నారని షెడ్యూల్ తొమ్మిది లో చేర్చకుండా అడ్డుపడుతున్న పార్టీకి దేశవ్యాప్తంగా బీసీలు తగురీతిలో బుద్ధి చెపుతారని కాకపోతే సమయం కోసం ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఆయన వెంట మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, సైదులు నరేందర్ ఉన్నారు.

# సర్కారు బడుల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయం

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):
ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమన్నారు మండల విద్యాశాఖ అధికారి లావూరి బాలు నాయక్. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలోని హనుమాన్ పేట ప్రాథమిక పాఠశాలకు పొదిలి వెంకటయ్య, రత్తమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారులు పొదిలి శ్రీనివాసరావు, విశాలాక్షి, హరిబాబు,వెంగమాంబ, నాగరాజు,అనిత దంపతులు 30 వేల రూపాయల విలువైన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ను అందజేశారు. ప్లాంటును ఎంఈఓ బాలునాయక్ ప్రారంభించారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బాలు, ఉపాధ్యాయులు నాగమణి, సాజిద్, సలీమా, భాగ్యలక్ష్మి, పాఠశాల చైర్మన్ పాల్గొన్నారు.



# బీసీ బంద్ విజయవంతం చేయాలి

**బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి**

అనంతగిరి, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) :
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని నిరసిస్తూ బీసీ సంఘాలు ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ విజయవంతానికి అన్ని వర్గాల ప్రజలూ సహకరించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా కోరారు రాష్ట్రంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ,కాంగ్రెస్ హామీ ఇచ్చినట్లుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుచేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు,మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు కూడా బంద్‌లో పాల్గొననున్నట్లు చెప్పారు. జాతీయ స్థాయిలో ఓబీసీ సంక్షేమ శాఖ ఉండాలని కోరిన ఏకైక తొలి నాయకుడు కేసీఆర్ అని అన్నారు. బీసీ రిజర్వేషన్లపైన తమ పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా కేటీఆర్ చెప్పారని తెలిపారు. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదని విమర్శించారు. ఈ బంద్ కు మండలంలోని విద్యాసంస్థలు, వ్యాపారవేత్తలు, ఉద్యోగులు,యువకులు,విద్యార్థులు సహకరించాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తమ పోరాటాలు ఆగవని,తెలంగాణలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ బందులో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



# గుండెపోటుతో ఆశ కార్యకర్త ఆకస్మిక మృతి

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న మచ్చ అరుణ జ్యోతి(45) గుండెపోటుకు గురై శుక్రవారంతెల్లవారుజామున మృతి చెందింది. గురువారం విధులు ముగించుకొని ఇంటికి వచ్చింది. తెల్లవారుజాము లో చాతిలో నొప్పి వస్తుందంటూ భర్త సైదులు కు చెప్పి ఇంట్లోకుప్ప కూలి పడిపోయి ఆకస్మాత్తుగా మృతి చెందింది. మృతురాలికి భర్త ఇద్దరు కుమారులు ఉన్నారు. గ్రామంలో ఆశా కార్యకర్తగా అంకిత భావంతో పనిచేస్తూ అకాల మరణం పొందిన అరుణ జ్యోతి పార్థివా దేహాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బ్రహ్మచారి, సహచర ఆశా కార్యకర్తలు సందర్శించి నివాళులు ఘటించారు. ఆశా కార్యకర్తల కోసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు కోరినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారన్నారు. పేదరికంలో ఉన్న ఆశా కార్యకర్త కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## 42% రిజర్వేషన్ అమలు చేయని ఎన్నికలు మాకు వద్దు

- బీసీల న్యాయబద్ధమైన హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం
- ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన గుడిసె చిన్నయాదగిరి



**భిక్కనూరు అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి మాట్లాడుతూ.. బీసీల న్యాయపరమైన హక్కుల కోసం 42% రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీ ఏమైంది, సుప్రీంకోర్టు, హైకోర్టు ఎందుకు తిరస్కరించింది,బీసీల ఎదుగుదలను తొక్కాలని నిర్ణయించుకున్నప్పుడు అసెంబ్లీలో ఎందుకు బిల్లును ఆమోదించారు అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీసీల అత్యధిక జనాభా ఒకకోటి 76 లక్షలు ఉండగా ఎన్నికల సమయంలో వారి ఓట్లు కావాలి కానీ, గద్దెనెక్కడానికి వారు పనికిరారా అని ప్రశ్నించాడు. రాష్ట్ర ప్రభుత్వం అగ్రవర్ణాలకు తొత్తుగా పనిచేస్తుందా అని ప్రశ్నించాడు. విద్యా, రాజకీయ, ఉద్యోగ లలో అభివృద్ధికి ఎందుకు ప్రభుత్వం ఇంత నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తుంది అని మంటి పడ్డారు. ఈ బిల్లు ఆమోదానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. బిల్లుఆమోదానికి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లుసంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ మాట్లాడుతూ...బీసీల హక్కుల సాధన కొరకు ఈనెల 18 నా జేఏసీ రాష్ట్ర బందుకు పిలుపునివ్వగా వారి నిర్ణయాన్ని తాము ఆహ్వానిస్తున్నామని బిసిహక్కుల సాధన కొరకు ఎంతటి పోరాటాల కైనా తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నారాగౌడ్, జె పి సత్యనారాయణ, ఎం కృష్ణ గౌడ్, కుమ్మరి శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## 18న బీసీ సంఘాల జేఏసీ బంద్ పిలుపుకు పీడీఎస్‌యు టీఎస్ఎఫ్ టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల సంపూర్ణ మద్దతు: బాల్ రాజు



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)** స్థానిక బాన్సువాడ పట్టణంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎన్. బాల్ రాజ్, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు,పుట్ట భాస్కర్, టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ లు మాట్లాడుతూ బీసీలకు 42 % శాతం రిజర్వేషన్లను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18వ తేదీ బంద్ కార్యక్రమానికి మద్దతు తెలియజేస్తుంది. సామాజిక న్యాయం సకల రంగాల్లో న్యాయం జరగాలని మేము ఎంతశాతం ఉన్నామో, మాకు అంత వాటా జనాభా ప్రకారం ప్రతి ఒక్కరికి రావాలని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో శాసన రంగాల్లో ప్రతి ఒక్కరి వాటాను ఎవరికి వారు పంచాలని అభిప్రాయాన్ని రాష్ట్ర కమిటీ భావిస్తుంది వారి న్యాయమైన డిమాండ్ స్థానిక సంస్థల్లో బీసీలు134 ఉపకులాల ఉన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్లు ప్రకటించిన విషయం తెలిసిందే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు స్థానిక సంస్థల్లో ఎన్నికలో సర్పంచ్ ఎంపిటిసి, జెడ్పిటిసి రిజర్వేషన్లను అమలు చేయడం జరిగింది, కానీ నోటి కాడి ముద్దను లాగేసుకున్న అగ్రవర్ణాలు, రెడ్డి జాగృతి తరపున మాధవరెడ్డి హైకోర్టులో కేసు వేసినందున హైకోర్టు స్టే విధించింది, అగ్రవర్ణాలు బీసీలకు మోసం చేసే కుట్ర ఏదైతే జరుగుతుందో దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు చట్టసభల్లో రిజర్వేషన్లు రావాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ సంఘాల జేఏసీ ఏదైతే బందుకు పిలుపును ఇచ్చిందో దాన్ని విద్యార్థి0 సంఘాలు జిల్లావ్యాప్తంగా పాల్గొని మద్దతు తెలియజేయాలని పిలుపునిస్తున్నాం, ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ప్రకాష్, శ్రీకాంత్, రాజు, సాయికుమార్, రాజేందర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కులాల బందుకు సంపూర్ణ మద్దతు

- ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్
- రాష్ట్రంలో 42% రిజర్వేషన్ అమలు అయ్యేంతవరకు బీసీల పోరాటం ఆగదు
- బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే వదిలిపెట్టేది లేదు

**భిక్కనూరు అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన ఎంబీసీ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ గోత్రాల శివశంకర్ సమితిమాట్లాడుతూ... బీసీల 42% రిజర్వేషన్ తిరస్కరణకు నిరసనగా ఈనెల 18న జేఏసీ రాష్ట్ర బందుకు సంపూర్ణ మద్దతు తెలిపాడు. రాష్ట్రంలో బీసీల ఎదుగుదలను ఓర్వలేక అడ్డుపడుతున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ బీసీల ను గురించి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాడు. నాయకులే బీసీల పట్ల చిన్నచూపు ధోరణితో మాట్లాడితే సహించేది లేదని, ఉద్యమాలు బీసీ బిడ్డలకు కొత్త కాదని, బీసీల హక్కుల సాధనకై నిరంతర పోరాటాలు చేస్తామని హెచ్చరిస్తూ, విద్యా,ఉద్యోగ, వృత్తి, సామాజిక మొదలైన రంగాలలో బీసీలను అనగదొక్కడానికి వేస్తున్న ఎత్తుగడలను చూసి, ఒక బీసీ అల్ప వర్గానికి చెందిన బిడ్డగా ప్రభుత్వ సిగ్గుమాలిన చర్యకు సిగ్గు పడుతున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుడిసె చిన్న యాదగిరి, గంగల రవీందర్, నారా గౌడ్, శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అబ్దుల్ అహ్మద్ నామినేషన్



**బాన్సువాడ, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)** జాతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో జిల్లా అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా "సంఘటన్ సృజన్ అభియాన్" కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా పార్టీ ఆశావాహుల నామినేషన్ పత్రాలను స్వీకరించి, వాటిని ఏఐసీసీకి పంపి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల నియామకాన్ని చేపడుతోంది. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ బాన్సువాడ పట్టణంలోని శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ పరిశీలకుడు, రాజ్యసభ ఎంపీ రాజ్‌పాల్ ఖరోలా, టీపీసీసీ ముఖ్య పరిశీలకుడు అశోక్ రెడ్డి హాజరై నామినేషన్ పత్రాలను స్వీకరించారు.ఈ సందర్భంగా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు, టీపీసీసీ మాజీ కార్యదర్శి అబ్దుల్ అహ్మద్ కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి తన నామినేషన్ పత్రాలను ఏఐసీసీ పరిశీలకులకు సమర్పించారు. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభమైంది. పార్టీ బలోపేతం కోసం కృషి చేసే నాయకుడిని అధిష్ఠానం ఎంపిక చేస్తుంది," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ పోగు నారాయణ, బీర్కూర్ పట్టణ మాజీ అధ్యక్షులు కర్రే నాగరాజు, గౌరవ మాజీ అధ్యక్షుడు పోతుల వెంకటేశం, మహానాడు మాజీ అధ్యక్షుడు నల్జేరు మొగులయ్య, గోవర్ధన్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ వసతి గృహంలో వైద్య శిబిరం

**భిక్కనూరు అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బిసి సంక్షేమ వసతి గృహం ను వైద్యాధికారి దివ్య సందర్శించి,వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు మందుల పంపిణీ చేశారు. వసతిగృహంలోని ఎక్కువ మంది పిల్లలు కెబిస్ వ్యాధితో బాధపడుతున్నారని గుర్తించి, పిల్లలందరినీ కూర్చోబెట్టి వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, దుప్పట్లను, టవల్ లను వేడి నీటితో శుభ్రపరుచుకోవాలని, చేతి గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలని, వేళ్ళ సందుల్లో చిన్న కురుపులు లాంటివి ఏర్పడిన వెంటనే వైద్యులను సంప్రదించాలని,తడి దుస్తులను ధరించరాదని తెలిపారు. ఈ కార్యక్రమం నీ ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సునీత, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరి పంటకు మద్దతు ధర పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా పాలనాధికారి

- ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 17. (ప్రజాజ్యోతి)** సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, క్యాంప్ కార్యాలయం సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పౌరసరఫరాల సంస్థ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసిన "వరి పంటకు మద్దతు ధర" పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ యొక్క పోస్టర్లు జిల్లాలోని ప్రతీ పి.పి.సి. సెంటర్లకు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, డి.సి.ఎస్.ఓ వెంకటేశ్వర్లు, డి.ఆర్.డి.ఏ సురేందర్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బంద్కు టీజీవిపి సంపూర్ణ మద్దతు




**భిక్కనూరు అక్టోబర్ 17( ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలో టీజీవిపి సమావేశంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు గంధం సంజయ్ మాట్లాడుతూ.. 18 న తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్నటువంటి 42% రిజర్వేషన్ కొరకే బీసీ సంఘాలు తలపెట్టినటువంటి తెలంగాణ బందుకు తెలంగాణ విద్యార్థి పరిషత్ బిజెపి సంపూర్ణంగా మద్దతు తెలిపింది.కామారెడ్డి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క పాఠశాలలు మరియు కళాశాలలు సంపూర్ణంగా బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గమనించి బందుకు సహకరించాల్సిందిగా పాఠశాల మరియు కళాశాల యజమాన్యాలకు పిలుపునిచ్చాడు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బిక్నూర్ మండల ప్రెసిడెంట్ భరత్ రాజ్,ధనుష్ రాహుల్ అఖిల్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలు ఐక్యంగా ఉండి హక్కులు సాధించుకోవాలి

- జాతీయ అధ్యక్షుడు పిట్ల శ్రీధర్



**బాన్సువాడ ఆర్ సి అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** బీసీలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలరని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు పిట్ల శ్రీధర్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో బీసీ జేఏసీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నిర్వహించే బంద్‌కు ప్రతి ఒక్కరూ సహకరించాలి అని కోరారు. రాష్ట్ర జనాభాలో 60 శాతం ఉన్న బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రెడ్డి వర్గానికి చెందిన ఓ వ్యక్తి బీసీ రిజర్వేషన్లపై కోర్టులో కేసు వేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 9 శాతం ఉన్న ఉన్నత వర్గాలకు 10% రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు బీసీలు వ్యతిరేకించలేదని గుర్తు చేశారు. విద్యా, ఉపాధి, రాజకీయ రంగాల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు తప్పనిసరిగా ఉండాలని పిట్ల శ్రీధర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వనం గంగాధర్, తదితరులు వారాల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల రాజులు, అచ్చుకట్ల జీవన్, బాలకృష్ణ, లింగం, శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏవో నర్సయ్య



**నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 17 (ప్రజా జ్యోతి)** కెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించిన ఏవో నర్సయ్య.నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలో శుక్రవారం ఐకెపి సెంటర్ ద్వారా సిరికొండ గ్రామ సంఘం ఆధ్వర్యంలో పరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏవో నర్సయ్య. అనంతరం ఏపీఎం సువర్ణ మేడం మాట్లాడుతూ.. ప్రభుత్వం మహిళలకు 50 శాతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఇచ్చినందుకు మండల మహిళా సంఘాల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి మాట్లాడుతూ దళారులకు ధాన్యం అమ్మి మోసపోవద్దు ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ల ద్వారా ధాన్యం విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం సన్న వడ్లకు గురువారం క్యాబినెట్ మీటింగ్ లో బోనస్ ప్రకటించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సన్న వడ్ల రైతులకు బోనస్ అందిస్తున్నందుకు మండల ప్రజల తరపున రైతుల తరపున ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సెంటర్ సువర్ణ మేడం, సెంటర్ ఇన్చార్జి రాజేందర్, సత్యనందు, ఐకెపి సిబ్బంది మహిళా సంఘాలు, ఏవో నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, ఓబీసీ మండల అధ్యక్షుడు గ్యామ శోభన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేగం సాయన్న, వీడీసీ చైర్మన్ ఇందూరు స్వామి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కమ్మర్‌పల్లిలో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కమ్మర్ పల్లి అక్టోబర్ 17,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో శుక్రవారం రోజున మొక్కజొన్న కొనుగోలు కేంద్రాని నిజామాబాద్ జిల్లా సహకార అధికారి శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమం లో చైర్మన్ రేగుంట దేవేందర్,ఎఎంసి చైర్మన్ పాలేపు నర్సయ్య,వైస్ చైర్మన్ సుంకేటబుచ్చన్న, కాంగ్రెస్ నాయకులు సుంకేట్ రవి, బుచ్చి మల్లయ్య , గుడిసె అంజమ్మ, నిమ్మ ప్రసాద్, గణేష్, దూల్లూరు కిషన్ గౌడ్ క్లస్టర్ అధికారి పోశన్న ,స్థానిక ఎ.ఓ రమ్యశ్రీ,ఎ.ఇ.ఓ జె కావ్య ,సొసైటి డైరెక్టర్లు,సీఈఓ శంకర్ సిబ్బంది అరుణ్, రాజేశ్వర్, రాజ శేఖర్ గ్రామ రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

## ఉప్లూర్‌లో గాలి కుంటు వ్యాది నివారణ టీకాలు





**కమ్మర్ పల్లి అక్టోబర్ 17,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలంలోని ఉప్లూర్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని మండల పశు వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ రావు ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో 65 గోజాతి 369 గేదేజాతి పశువులకు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ గంగాధరయ్య, అసిస్టెంట్ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి పశువుకు తప్పకుండా టీకా వేయించుకోవాలని అలాగే ప్రతి ఆరు నెలలకు ఒకసారి గాలికుంటు నివారణ టీకాలు వేయించుకోవాలని సూచించారు. జీవాలు గాలికుంటు వ్యాధి బారిన పడడం వల్ల నోటిలో పుల్లతో చొంగ కారడం, కాలి డెక్కలలో పగుళ్ళు ఏర్పడి నడవలేకపోవడం ,పాల ఉత్పత్తి తగ్గిపోవడం ,చూడి పశువులు అబార్షన్లు అవడం ,వంటి లక్షణాలు ఏర్పడతాయి .కావున రైతులు ముందు జాగ్రత్త కొరకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు చేయించుకోవాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు మరియు పశు వైద్య సిబ్బంది , ప్రవీణ్ రెడ్డి, స్వరన్ గోపాలమిత్ర, పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతుల పంపిణీ

**మోర్తాడ్ అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన రెండవ నిర్మాణాత్మక మూల్యాంకనంలో ప్రతి తరగతిలో టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థులకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మోర్తాడ్ బ్రాంచ్ మేనేజర్ సుధారాణి శుక్రవారం విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో మంచి ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో మోర్తాడ్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలరాజు రమణాచారి ఉపాధ్యాయులు సాగర్ నరసింహమూర్తి జ్యోతి బ్యాంక్ సిబ్బంది ప్రవీణ్ పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమ వసతి గృహంలో వైద్య శిబిరం






**భిక్కనూరు అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బిసి సంక్షేమ వసతి గృహం ను వైద్యాధికారి దివ్య సందర్శించి,వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో అనారోగ్యంతో బాధపడుతున్న పిల్లలకు మందుల పంపిణీ చేశారు. వసతిగృహంలోని ఎక్కువ మంది పిల్లలు కెబిస్ వ్యాధితో బాధపడుతున్నారని గుర్తించి, పిల్లలందరినీ కూర్చోబెట్టి వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. విద్యార్థులందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు, దుప్పట్లను, టవల్ లను వేడి నీటితో శుభ్రపరుచుకోవాలని, చేతి గోర్లను ఎప్పటికప్పుడు కత్తిరించాలని, వేళ్ళ సందుల్లో చిన్న కురుపులు లాంటివి ఏర్పడిన వెంటనే వైద్యులను సంప్రదించాలని,తడి దుస్తులను ధరించరాదని తెలిపారు. ఈ కార్యక్రమం నీ ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ సునీత, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎం శ్యామల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం కాంగ్రెస్ పార్టీదే

### – మాజీ ఉపసర్పంచ్ రమేష్ ముదిరాజ్



**వర్గల్ ప్రజా జ్యోతి:** గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని మాజీ ఉపసర్పంచ్ రమేష్ ముదిరాజ్ అన్నారు వర్గల్ మండల కేంద్రంలో శుక్రవారం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పదేళ్ల కాలపాటు పరిపాలనలో గ్రామాలు ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని ప్రతి గ్రామంలో నీటి మరియు విద్యుత్ డ్రైనేజీ సమస్యలు సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు . గ్రామాల అభివృద్ధి కోసం నిధులు రాకపోవడంతో సర్పంచులు అప్పులు తీసుకువచ్చి గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేశారు వారు వారు ఖర్చుపెట్టిన డబ్బులు కూడా రాకపోవడంతో అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సర్పంచ్లకు కొంత నిధులు ఇవ్వడం జరిగిందన్నారు ఆడబిడ్డకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిషన్ భగీరథ పేరా ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్స్ ఇచ్చి త్రాగునీటి సమస్య తీరుస్తామని చెప్పి కోట్ల రూపాయల నిధులు కేటాయించి గాలికి వదిలేశారన్నారు కొన్ని గ్రామాలలో మిషన్ భగీరథ పథకం ద్వారా నీళ్లు రావడంలేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 6 గ్యారంటీల పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళున్నారు ముఖ్యంగా రాష్ట్రంలో మహిళలకు అందరికీ ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టి మహిళల చేత ఎంతో ఆదరణ పొందింది అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం చేపట్టలేదని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెట్టగానే దేశంలో కొన్ని రాష్ట్రాల్లో ఈ పథకాలను అమలు చేస్తుందని అన్నారు.

## పీఆర్సీ వెంటనే అమలు చేయాలి: ఐదు డీఏలు విడుదల చేయాలి




**నంగునూరు అక్టోబర్ 17ప్రజా జ్యోతి** పీఆర్సీవెంటనే అమలు చేసి పెండింగ్ లో ఉన్న డీఏ లు విడుదల చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి.తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. నంగునూరు మండలంలో టీపీటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వంతో పాటు విద్యారంగ సమస్యల సేకరణలో భాగంగా ముండ్రాయి రాజగోపాల్ పేట. పాలమాకుల, బద్దిపడగ, మగ్దుంపూర్, నంగునూరు, నర్మెట, అంక్షపూర్ తదితర పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా టీపీటీఎఫ్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు జి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2023 జులై నుండి అమలు కావలసిన పీఆర్సీ అమలు చేయకుండా కాలయాపన చేస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం చేకూరుస్తోందన్నారు. వెంటనే పీఆర్సీ అమలు చేసి పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా పెండింగ్లో ఉన్న ఉమ్మడి సర్వీసు రూల్స్ అమలు చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారులు, జిల్లా ఉప విద్యాధికారుల పోస్టులను భర్తీ చేయాలని కోరారు. తద్వారా పాఠశాల పర్యవేక్షణ చేయాలే తప్ప ఉపాధ్యాయుల ద్వారా చేయడం సరైన చర్య కాదన్నారు. దీనివల్ల విద్యా బోధనకు ఆటంకం కలుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు ఎనిమిది నెలల నుండి వేతనాలు రావడం లేదనీ వెంటనే జిల్లా కలెక్టర్ వేతనాలు విడుదల చేయాలని కోరారు. పెండింగ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం మాట తప్పడాన్ని తీవ్రంగా ఖండించారు. పెండింగ్ బిల్లుల కొరకు ప్రతి నెలా రూ.700 కోట్లు ఇస్తామని టీ జీ ఈ జే ఏ సీ నాయకులకు హామీ ఇచ్చి రెండు నెలలు మాత్రమే చెల్లించారన్నారు. ఆగస్టు నెలలో సుమారు రూ.200 కోట్ల జీ పీ ఎఫ్ బిల్లులు మాత్రమే చెల్లించి చేతులు దులుపుకున్నారని వాపోయారు. సెప్టెంబర్ నెల బకాయిలు విడుదల చేయలేదన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు తరగతికి ఒక గది, తరగతి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. అయిదు వేల ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు మంజూరు చేసి ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ అయిన ఉపాధ్యాయుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల సస్పెన్షన్ గురైన బద్దిపడగ ప్రధానోపాధ్యాయురాలిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధి కనబరచకపోవడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎ.సత్యనారాయణ, జి.శివాజి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పొన్నమల్ల హరికృష్ణ, పొట్లపల్లి నాగయ్య, జిల్లా కౌన్సిలర్లు పి.రాజు, నంగునూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, రాజిరెడ్డి, గిరి తిరుపతి, రాజమౌళి, అంబిక, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చారిత్రాత్మక నిర్ణయం

### – మాదిగ రిజర్వేషన్ ఉద్యమ పోరాటానికి తొలి ఫలితం



**సిద్ధిపేట,అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) :**సమాజంలో ఉన్న అసమానతలను, రాజకీయ నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపుతూ సాగిన ఈ ఉద్యమానికి స్పందించిన మొదటి ప్రభుత్వం కాంగ్రెస్ నేని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. శుక్రవారం సిద్ధిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న ఎస్సీ జనాభా ఆధారంగా రిజర్వేషన్‌ను 15% నుంచి 18%కి పెంచాలన్నారు. అన్ని రాజకీయ, సంక్షేమ రంగాలలో వర్గీకరణ ప్రకారం అమలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నో దశాబ్దాలుగా సాగుతున్న బీసీ ఉద్యమానికి కాంగ్రెస్ హయాంలో ఊరట లభించనుందన్నారు. ఈ సమావేశంలో ఎంఆర్పీఎస్ సీనియర్ జాతీయ నాయకులు పెద్దమాతరి బాబ మాదిగ , రాష్ట్ర నాయకులు బొందని రాజమల్లు మాదిగ ,జిల్లా సీనియర్ నాయకులు రోమాల బాబు మాదిగ , బాకూరి అశోక్ , గాజుల శాల్మోహన్ రాజ్,గుండుకాడి భూపతి,కోపని చంద్రం,వేముల శ్రీనివాస్,కాటేపాక రాజు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండానే ఎగరాలి

### – సునీతా గోపినాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి – మాజీ డిప్యూటీ స్పీకర్ యం పద్మాదేవేందర్ రెడ్డి







**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 17:** బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ గెలుపుతో జూబ్లీహిల్స్‌లో మళ్లీ గులాబీ జెండానే ఎగురాలని మాజీ డిప్యూటీ స్పీకర్ యం . పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఎర్రగడ్డ డివిజన్ లో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్‌తో కలిసి మద్దతుగా మాజీ డిప్యూటీ స్పీకర్ ,మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు యం . పద్మాదేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ప్రజలకు సంక్షేమం, అభివృద్ధికి గోపీనాథ్ చేసిన సేవలను గుర్తు చేశారు. అదేవిధంగా మరోమారు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలను నయవంచన చేసేందుకు ప్రచారం పేరుతో తిరుగుతున్న కాంగ్రెస్ నాయకులకు “బాకీ కార్డు” చూపించి ఆరు గ్యారంటీల అమలుపై నిలదీయాలన్నారు. అనంతరం పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ%% 2023 శాసనసభ ఎన్నికల్లో అబద్ధపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో అభివృద్ధి జపం పటిస్తూ మరోమారు ప్రజలను నయవంచనకు గురి చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకుల దొంగ మాటలను నమ్మవద్దని జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండి సునీతా గోపీనాథ్ ను గెలిపించుకున్నప్పుడే నియోజకవర్గంలోని ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపీనాథ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, లింగారెడ్డి,మాజీ కౌన్సిలర్ లు బీమారి. కిషోర్ , సోహెల్ ,నాయకులు ప్రభు రెడ్డి జుబేర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## యశోద హాస్పిటల్స్‌లో కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ విజయవంతం



**సిద్ధిపేట,అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) :**దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధి తో బాధపడుతున్న బాల గనగోని (41) కి యశోద హాస్పిటల్స్, హైటెక్ సిటీలో విజయవంతంగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డా. మురళీనాథ్ మాట్లాడుతూ ప్రతి కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ పేషెంట్‌కు వ్యక్తిగత పర్యవేక్షణ, ఆధారపూర్వక చికిత్సలను అందిస్తామన్నారు. ప్రీ-ట్రాన్స్‌ప్లాంట్ హృదయ పరీక్షలు,శస్త్రచికిత్సా సిద్ధత,అధునాతన శస్త్రచికిత్స పర్యవేక్షణతో చికిత్స పూర్తి చేశారు. శస్త్రచికిత్స అనంతరం నిర్వహించిన అల్ట్రాసౌండ్, కలర్ డ్యుప్లెక్స్ సోనోగ్రఫీ నివేదికల ప్రకారం కొత్త కిడ్నీ చక్కగా పనిచేస్తోంది, రికవరీ సానుకూలంగా కొనసాగుతోందన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్ల పంపిణీ

### – కీర్తిశేషులు చంద్రారెడ్డి జ్ఞాపకార్థం



**కొండపాక: అక్టోబర్ 17ట ప్రజా జ్యోతి** మండల పరిధిలోని బంధారం గ్రామంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన కాంరెడ్డి సుంకేశ్వర్ రెడ్డి తన తండ్రి కీర్తిశేషులు చంద్రారెడ్డి జ్ఞాపకార్థంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో చిన్న సమావేశం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం మాట్లాడుతూ ౹ విద్యార్థులు కృషి చేస్తే తప్పక ఉన్నత స్థాయికి చేరగలరన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుపడాలని ఆకాంక్షించారు. తరువాత సుంకేశ్వర్ రెడ్డి విద్యార్థులకు పరీక్షల సమయంలో అవసరమయ్యే 70 ప్యాడ్లను అందజేశారు. విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ, “ఇలాంటి సహాయం మా చదువుకు ఉపయోగపడుతుంది” అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నిమ్మ వెంకటరెడ్డి .భాగ్యలక్ష్మి. నర్సిరెడ్డి. కనకయ్య. రమేష్‌తో పాటు సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నార్కోటిక్ డ్రగ్స్ తయారు చేస్తే చర్యలు

### – జిల్లా ఔషధ నియంత్రణ శాఖ ఏడీ రాజు

**సిద్దిపేట అర్బన్ , అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి మెదక్ జిల్లాలో ఏదైనా ప్రాంతాల్లో కానీ, ఇళ్లు, ఫ్యాక్టరీలలో నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్ స్టాన్సెస్ వంటి డ్రగ్స్ తయారీ కార్యకలాపాలు ఉంటే టోల్ ఫ్రీ నం. 18005996969 తో పాటు ఆయా జిల్లాల డ్రగ్ ఇన్స్పెక్టర్లకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఔషధ నియంత్రణ శాఖ ఏడీ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మీ ఏరియాల్లో అనుమానాస్పదంగా కనిపించినా, ఎవరైనా వ్యక్తులు డ్రగ్ విక్రయాలు చేస్తున్నట్లు తెలిసిన వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలను గుర్తిస్తే నకిలీ, నాణ్యత లేని మందులను మార్కెట్లోకి రాకుండా నివారించవచ్చని చెప్పారు.

## ఖాతాదారులు వెంటనే రీ కెవైసి చేయించాలి

### – టీజీబీ సిద్దిపేట ఆర్ఎం శ్రీ ఆర్ ఉదయ్ కిరణ్




**సిద్ధిపేట , అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) :** భారతీయ రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శకాల ప్రకారం దీర్ఘకాలంగా లావాదేవీలు లేని ఖాతాలపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిద్దిపేట రీజినల్ మేనేజర్ శ్రీ ఆర్. ఉదయ్ కిరణ్ తెలియజేశారు. పది ఏళ్లుగా లావాదేవీలు లేని ఖాతాలను డెఫ్ కు బదిలీ , రెండు సంవత్సరాలుగా లావాదేవీలు లేని ఖాతాలు తాత్కాలికంగా నిలిపివేయబడ్డాయని, ఇలాంటి ఖాతాలను మళ్లీ సక్రియం చేసుకోవాలంటే, ఖాతాదారులు బ్రాంచ్‌ను సంప్రదించి రీ- కెవైసి పూర్తి చేయాలని ఒక ప్రకటనలో ఉదయ్ కిరణ్ తెలిపారు. కెవైసి పునరుద్ధరణ అనంతరం మాత్రమే నిధులు తిరిగి పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఖాతాదారుడు ఆర్బీఐ నిబంధనల మేరకు తాజా కెవైసి పత్రాలను సమర్పించడం తప్పనిసరన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు మద్దతు తెలిపిన జహీరాబాద్ బీసీ జేఏసీ మెంబర్స్



**జహీరాబాద్, అక్టోబర్ 17( ప్రజా జ్యోతి న్యూస్ )** నేడు శనివారం ఉదయం 09 భవాని మందిర్ చౌరస్తా నుండి బస్టాండ్ వరకు స్వచ్ఛంద బంద్ కు బీసీ బంధువులు మరియు అన్ని పార్టీల బీసీ కార్యకర్తలు తమ తమ మద్దతు తెలుపాలని మనం బీసీలు అందరం ఏకతాటికి రావాలని మనకు జరిగినా అన్యాయాన్ని ఈ బంద్ ధార తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని జహీరాబాద్ బీసీ జేఏసీ నెంబర్లు కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాలు మరియు బిఆర్ఎస్ పార్టీ బీసీ సోదరులు మరియు బిజెపి పార్టీ బీసీ సోదరులు జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జహీరాబాద్ నియోజకవర్గం అన్ని మండలాల నుండి బీసీ బందులు. శుక్రవారం అతిథి హోటల్లో బీసీ తాలుక జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం కావడం జరిగింది. నేడు జరగబోయే బంద్ కు తమ తమ మద్దతు తెలుపుతున్నామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ పెద్ద గొల్ల నారాయణ,, కోహిర్ మండల్ మాజీ జెడ్పిటిసి, నర్సింలు, కొండాపురం నరసింహు లు, విశ్వనాథ్ యాదవ్ బిజెపి, తట్టు నారాయణ, బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు వెంకటేశం బిఆర్ఎస్ జర సంఘం మండల్ మొహమ్మద్ఇమ్రాన్, బీసీ మైనార్టీ, సంగారెడ్డి జిల్లాఅధ్యక్షులు, శంకర్ సాగర్ బిసి, జగన్ బిజెపి,, మాదినం శివప్రసాద్ జాగో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదిపర్లు పాల్గొనడం జరిగింది.

## బీసీ బందుకు సర్పంచుల సంఘం పూర్తి మద్దతు

### – సిర్గాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు శోభావతి శేరికార్



**నారాయణఖేడ్ అక్టోబర్ 17 ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు తెలిపారు. బీసీలకు న్యాయమైన ప్రాతినిధ్యం లభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా బంద్ చేపడుతున్న బీసీ సంఘాలకు సర్పంచుల సంఘం మద్దతు సంపూర్ణంగా ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు విద్య,ఉద్యోగ మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో 42% రిజర్వేషన్లు చట్ట బద్దంగా బీసీలకు అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాలు శనివారం చేపడుతున్న బందు కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాకే ఎన్నికలు నిర్వహించాలి

### – బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్

### – తొగుట మండల బీసీ జేఏసీ అధ్యక్షుడుగా పాతుక్కుల వెంకటేశం, ఏకగ్రీవంగా ఎన్నిక




**తొగుట అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన తర్వాతే, ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బొడ్డు నర్సింలు యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం తొగుట మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాత రిజర్వేషన్లతో పద్ధతిలో ఎన్నికల నిర్వహిస్తే ఎన్నికలు బహిష్కరిస్తామని, తొగుట మండలంలో 42 శాతం రిజర్వేషన్ సాధన సమితి అధ్యక్షుడిగా పాతుక్కుల వెంకటేశం, కన్వీనర్ గా ఆక్కారం సత్తయ్యలు గౌరవాధ్యక్షుడుగా ఆల్వాల కృష్ణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఊళ్లెంగల సాయి ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా సిరినేని గోవర్ధన్, చిక్కుడు చంద్రం ముదిరాజ్, కార్యదర్శులు చిప్ప నర్సింలు, వెల్పుల స్వామి, సంయుక్త కార్యదర్శి పిట్ల సత్తయ్య, సుతారి రమేష్, కార్యవర్గ సభ్యులు కంకణాల నర్సింలు, భోదానం కనకయ్య, కుర్మ యాదగిరి, ముడికే స్వామి, సంఘం భరత్, రాముల రామ్మెల్లఅనిల్, భాస్కర్ గౌడ్, దేవుని పోచయ్య, బోయిని బాలరాజ్, కాముని లక్ష్మీనారాయణ, గొడుగు ఐల్లయ్య, బుర్ర నర్సింహులు, ఆత్మకూరు శ్రీకాంత యాదవ్ ఐలుగొండ చంద్రశేఖర్ గౌడ్గౌడ్ బట్టి కాడి సురేష్, బొడ్డు తిరుపతి, నరసింహులులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లుగా తెలిపారు.

## విధులు బహిష్కరణ చేసి నిరసన తెలిపినన్యాయవాదులు



**నారాయణఖేడ్ అక్టోబర్ 17 ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో విధులునిర్వహిస్తున్న అడ్వకేట్ డి. చంద్ర శేఖర్ రావు ని బెదిరించిన వ్యక్తి పైచట్టపరమైన చర్యలు తిసుకోవాలని డిమాండ్ చేస్తూ నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలోశుక్రవారం విధులు బహిష్కరణ చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె. బోజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి పి. నర్సింహా రావు పటేల్ సీనియర్ అడ్వకేట్స్ మారుతీ రెడ్డి, లక్ష్మన్ రావు, సాయిలు సుధాకర్, జీవన్ కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పాదయాత్ర ప్రారంభించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ...

– సికింద్రాబాద్ గణేష్ ఆలయం నుండి శబరిమల పాదయాత్ర ..





**బోయిన్ పల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** అయ్యప్ప స్వామి మాలధారణ అనేది ఎన్నో జన్మల పుణ్యఫలమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సికింద్రాబాద్‌లోని గణేష్ టెంపుల్ వద్ద నుండి శబరిమల వరకు 120 మంది అయ్యప్ప భక్తులు నిర్వహిస్తున్న పాదయాత్రను ఆయన ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఆలయ పండితులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం అయ్యప్ప స్వాముల పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.గత 18 సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం పాదయాత్రగా శబరిమలయాత్ర నిర్వహిస్తున్నామని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి పాదయాత్ర బృందం సభ్యుడు వెంకటేష్ యాదవ్ తెలిపారు. నవంబర్ 23న శబరిమల చేరుకుని స్వామి దర్శనం చేసుకోనున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, ఆకుల హరికృష్ణ, నాగులు, ఓదెల సత్యనారాయణ, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్ మండల కార్యాలయం ఆవరణలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**అబ్దుల్లాపూర్ మెట్టు అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హయత్ నగర్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గల ఎల్లమ్మ టెంపుల్ దగ్గర గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గుర్తించడం జరిగిందని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు. మృతదేహం మగ వ్యక్తిగా గుర్తించడం జరిగిందని అతని వయస్సు సుమారు 45 సంవత్సరముల నుండి 50 సంవత్సరాల మధ్య ఉంటుందన్నారు. మృతదేహం రూపురేఖలను బట్టి ముస్లిం వ్యక్తిగా భావిస్తున్నామన్నారు. ఈ వ్యక్తికి సంబంధించిన వివరాలు ఎవరికైనా తెలిస్తే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని లేదా 8712662640,8712662285 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపారు.

## హిందూ దేవాలయం పరిరక్షణ కోసం కేంద్ర మంత్రికి వినతి పత్రం

– రైల్వే స్థలంలో ఉందని రైల్వే అధికారులు గుడికి నోటీసులు
– వడ్డెర బస్తీ ప్రజల ఆరాధ్య దైవంగా పూజిస్తున్నారు
– బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి






**సికింద్రాబాద్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** మాణికేశ్వర్ నగర్ ఫేజ్–2లో ఉన్న సాయిబాబా ఆలయాన్ని రక్షించేందుకు కేంద్ర మంత్రిని నిర్వాహకులు వినతిపత్రం సమర్పించారు. ఇటీవల రైల్వే అధికారులు ఆలయం రైల్వే స్థలంలో ఉందని పేర్కొంటూ తొలగింపు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో ఆలయ నిర్వాహకులు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలా కాలంగా వడ్డెర బస్తీ ప్రజల ఆరాధ్య దైవంగా ఉన్న సాయిబాబా దేవాలయం పై ప్రజలకు గాఢమైన భక్తి ఉందని, అందువల్ల దేవాలయాన్ని తొలగించకుండా పరిరక్షణ చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని వడ్డెర బస్తీ ప్రజలు కోరారు. అలాగే సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న మాణికేశ్వర్ నగర్ నుండి వారసిగూడకు ఆర్‌యూబీ (రైల్వే అండర్ బ్రిడ్జ్) నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, లాల్ బహదూర్ కమ్యూనిటీ హాల్‌కి అదనపు అంతస్తు నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని బండ కార్తీక చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై కేంద్ర మంత్రి ని కలిసిన వారిలో సాయిబాబా టెంపుల్ ప్రెసిడెంట్ గుండు రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, కమిటీ హాల్ ప్రెసిడెంట్ వెంకటేష్, బీజేవైఎం అయ్యప్ప రెడ్డి, తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ ఉపేందర్ యాదవ్, బిసి నాయకుడు నగేష్, మణి స్వామి, చరణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల మహా పాదయాత్ర ప్రారంభోత్సవములు పాల్గొన్న పిఎసి చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి):** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి లో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయం లో జరిగిన శబరిమల మహా పాదయాత్ర ప్రారంభోత్సవం కార్యక్రమంలో కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన ,స్వాములకు అన్న ప్రసాదాలు వడ్డించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.



# పరిగి బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో.. పరిగి నియోజకవర్గ "సంపూర్ణ బంద్"ను పాటిద్దాం





– జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు సాధిద్దాం
– బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ముకుందద నాగేశ్వర్

**పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** తెలంగాణలో జనాభా ప్రాతిపదికన బీసీలకు రిజర్వేషన్లు హక్కుల సాధన కొరకు రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు అక్టోబర్ 18 శనివారం తెలంగాణ బంద్ కి పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా పాలశితలీకరణ కేంద్రం పరిగి లో వివిధ బీసీ సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు వివిధ పార్టీల నాయకులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొని తమ సలహాలు సూచనలు చేశారు. పరిగి నియోజకవర్గంలోని వ్యాపార సముదాయాలు, వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా సంపూర్ణంగా బందును పాటించి మద్దతు తెలుపాలని వివిధ వర్తక, వాణిజ్య సంఘాలను కలిసి సమాచారం ఇచ్చి సహకరించాల్సిందిగా కోరారు. శనివారం ఉదయం 9 గంటలకు పరిగి అమరవీరుల చౌరస్తా నుండి బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించాలని ర్యాలీలో పార్టీలకతీతంగా బీసీ సంఘాల నాయకులు ప్రజలు ప్రజాసంఘాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొనాలని కోరారు. అదేవిధంగా పరిగి నియోజకవర్గంలోని అన్ని వ్యాపార వాణిజ్య సముదాయాలు పాఠశాలలు, కళాశాలలు స్వచ్ఛందంగా సంపూర్ణ బందును పాటించాల్సిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీల నాయకులు బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు ముకుంద నాగేశ్వర్, పరిగి మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు చాకలి రాములు, చాకలి ఆంజనేయులు, ఆంజనేయులు, ఎస్.పి. శ్రీనివాస్, నర్సింలు, దోమ శ్రీశైలం ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ మీర్ తాహిర్ అలీ, అబ్దుల్ బషీర్, గౌస్, సింగం, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

– మహిళల భద్రతకు అండగా షీ టీమ్
– పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు






**పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** మహిళల భద్రత కోసమే షీ టీమ్ నిరంతరం పనిచేస్తుందని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు తెలిపారు. పరిగి పోలీస్ స్టేషన్ పరిధి గడిసింగాపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ మాట్లాడుతూ మహిళలు బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పరిచిన టోల్ ఫ్రీ నెంబర్లు 100, 181 ను సంప్రదించాలని అన్నారు. అదేవిదంగా మొబైల్ వాడకం దారులు అనుకొని పరిస్థితులలో సైబర్ క్రైమ్ లో మోసపోయినట్లు గుర్తించిన వెంబడి టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని ఇవ్వాలన్నారు. అంతే కాకుండా మహిళలు బాలికలు టి–సేఫ్ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలన్నారు. ముఖ్యంగా యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ, తదితర అంశాలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో పాటు షీ టీం సభ్యులు సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్‌లు కల్పించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది



ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి

**పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** స్థానిక సంస్థల ఎన్నికలలో ఇద్దరి కన్నా ఎక్కువ మంది సంతానం వున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేయొచ్చు అని చట్ట సవరణ చేయడానికి కేబినెట్ తీసుకున్న నిర్ణయం పట్ల పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. పరిగి పట్టణములోని వారి నివాసంలో శుక్రవారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో ప్రజాపాలన ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 1 నుండి 9 వరకు ప్రజా పాలన దినోత్సవాలు జరపాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి జరిగిందని కావున గ్రామాలు స్థాయి నుండి సంబరాలు జరపాలని తెలిపారు. బీసీ రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం చిత్త శుద్ధి తో ఉంది ఇప్పటికే చట్ట సభలో బిల్లు ఆమోదం తెలిపి గవర్నర్ అలాగే రాష్ట్రపతి వద్ద పెండింగ్ ఉండడం వల్ల జీవో ద్వారా రిజర్వేషన్ కల్పనకు కృషి చేసినప్పటికీ జీవను రద్దు చేయడం ద్వారా బీసీలకు న్యాయం చేయాలని లక్ష్యంతో త్వరలో ప్రభుత్వం కార్యచరణ సిద్ధంగా ఉందని తెలిపారు. కోర్టు ఆదేశాల ప్రకారం స్థానిక సంస్థలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా బీసీ రిజర్వేషన్లు అమలు బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 18 వ తేదీన నిర్వహించే తెలంగాణ బంధుకు కాంగ్రెస్ పార్టీ తరఫున పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగిందని అందుకు వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ఈ బందులో పాల్గొనాలి అని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కారాబాద్ జిల్లా కొడంగల్‌కు అగ్రికల్చర్ కాలేజ్ మంజూరు కావడం ఈ ప్రాంత ప్రజలకు మంచి అవకాశమని మన ప్రాంతంలో అగ్రికల్చర్ విద్యను అభ్యసించాలన్న విద్యార్థులకు చాలా దగ్గరగా భవిష్యత్తులో అందుబాటు లోకి రావడం జరుగుతుందనిఎమ్మెల్యే అన్నారు.

అగ్రికల్చర్ కళాశాలకు అనుబంధంగా కృషి విజ్ఞాన కేంద్రం గురించి పరిగి మండలంలో ఏర్పాటు చేయడానికి స్థల పరిశీలనలో ఉందని స్థలం గుర్తించిన తర్వాత 50 ఎకరాలలో కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కే అధ్యక్షులు సిద్ధాంతి పార్థసారథి పంతులు, పట్టణ అధ్యక్షులు ఇరగడపల్లి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, సీనియర్ నాయకులు ఆనం ఆంజనేయులు, రాజ పుల్లారెడ్డి, సర్వర్, మైపాల్, మొయిస్ భాయ్, జర్పుల శ్రీనివాస్, విటల్ నాయక్, బంగ్లా యాదయ్య గౌడ్, అనంత రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు ఎర్రగడ్డ పల్లి జగన్, వెంకటేష్, అన్వర్, సాయిరాం రవికాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త చెదారంతో సీతాఫల్మండి బొందల గడ్డ







– జిహెచ్ఎంసి శానిటేషన్ పనులను త్వరగా పూర్తి చేయండి
– అధికాలకు సమాజిక సేవా సమితి విజ్ఞప్తి

**సికింద్రాబాద్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** సికింద్రాబాద్ సీతాఫల్మండిలోని స్మశానవాటిక పరిసర ప్రాంతంలో పరిశుభ్రత లోపం తీవ్రంగా మారిందని, స్థానిక ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని సమాజిక సేవా సమితి అధ్యక్షుడు డి.చందర్ డిప్యూటీ కమిషనర్‌కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.

గత కొంతకాలంగా స్మశానవాటికలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోందని, వర్షా కాలం కారణంగా దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి చుట్టుపక్కల ప్రాంత ప్రజలు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. స్మశానవాటిక చుట్టుపక్కల ఉన్న వాటర్ ట్యాంక్ ప్రాంతం, చెట్ల మధ్య చెత్త పేరుకుపోవడం వల్ల పరిసరాలు అస్వచ్ఛంగా మారాయని, అక్కడ శుభ్రత పనులు క్రమంగా జరగడం లేదని పేర్కొన్నారు. గత సంవత్సరం వరకు ప్రతి 15 రోజులకు ఒకసారి స్మశానవాటికలో క్లీనింగ్ పనులు నిర్వహించేవారు. కానీ ఈ ఏడాది మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని అయన ఆరోపణ చేశారు. దీంతో స్మశానవాటిక చుట్టూ ఉన్న పౌరులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు అని చందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆరోగ్య భద్రత దృష్ట్యా వెంటనే క్లీనింగ్ సిబ్బందిని నియమించి, స్మశానవాటిక ప్రాంతంలో శుభ్రత పనులు చేపట్టాలని ఆయన డిప్యూటీ కమిషనర్‌కి విజ్ఞప్తి చేశారు.

ఈ సమస్యపై అసిస్టెంట్ ఇంజనీర్, డివిజన్ సూపరిం టెండెంట్‌కు కూడా ఫిర్యాదుఫిర్యాదు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ సమస్య పై స్థానికులు కూడా మున్సిపల్ అధికారులను పలుమార్లు అప్రమత్తం చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యం కంటే ముఖ్యమైనది లేదు అని చందర్ స్పష్టం చేస్తూ, స్మశానవాటికలో శానిటేషన్ పనులను వెంటనే పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ బంద్ విజయవంతం చేద్దాం

బీసీ రిజర్వేషన్లు సాధిద్దాం ఈటల



**బోయిన్‌పల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం బీసీ సంఘాల పిలుపుమేరకు శనివారం నిర్వహించనున్న "తెలంగాణ బంద్" కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొననున్నారు. కంటోన్మెంట్ జూబ్లీ బస్ స్టేషన్ వద్ద బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జరుగనున్న ఈ నిరసనలో ఎంపీ ఈటల రాజేందర్ శనివారం ఉదయం 6 గంటలకు పాల్గొని బీసీ సంఘాలకు సంఘీభావం ప్రకటించనున్నారు. బీసీలకు న్యాయం చేయడం, 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఉద్యమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బీసీ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని ఎంపీ ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు.

## గ్యారిమిలో పాల్గొన్న పరిగి బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**పరిగి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలో టిఎస్ఆర్టిసి డిపోలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన గ్యారిమి భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ గ్యారిమి కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ ఛైర్మన్ అశోక్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మీర్ తాహేర్, గౌస్ పాషా, కళాపూర్ జంగయ్య ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ఆర్ డెలివరీలను వేగవంతం చేయాలి

– మిల్లర్లను ఆదేశించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్



**వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి) :** సిఎంఆర్ డెలివరీలను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రైస్ మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం ధన్నారంలోని శ్రీ వెంకటరమణ రైస్ మిల్లును సందర్శించిన అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ రబీ 2024–25కి సంబంధించిన సిఎంఆర్ డెలివరీల విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా డెలివరీల ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లు యజమానిని ఆదేశించారు. జిల్లా అదనపు కలెక్టర్‌తో పాటు పౌరసరఫరాల జిల్లా అధికారి మోహన్ కృష్ణ ఉన్నారు.

## నేడు తాండూరు బందును విజయవంతం చేద్దాం

– 42 శాతం రిజర్వేషన్స్ సాధించే వరకు పోరాడుదాం
– బీసీ సంఘం నాయకుడు రాజ్ కుమార్



**తాండూరు, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :** నేడు జరుప తలపెట్టిన తాండూరు బందును విజయవంతం చేసినందుకు నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు కందుకూరి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ సాధించే దిశగా చేపట్టిన ఈ ఉద్యమంలో భాగంగా నేడు తెలంగాణ రాష్ట్ర బంద్ కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. తాండూర్ పట్టణంలో అన్ని వ్యాపార సముదాయాలతో పాటు రవాణా వ్యవస్థ కూడ సంపూర్ణంగా బంద్ పాటించేందుకు సహకరించాలాని ఆయన కోరారు. అందులో భాగంగా ఆర్టీసీ బస్సులు, హొటల్స్, షాపింగ్ మాల్స్, సినిమా థియేటర్ లు, బట్టల దుకాణాలు, కిరాణా షాపులు వైన్ షాప్స్, పెట్రోల్ పంప్స్ సహా అన్ని వ్యాపార సంస్థలు మూసివేయబడతాయని తెలిపారు. ఇట్టి విషయాన్ని గుర్తించి గ్రామీణ ప్రాంతాలకు చెందిన సామాన్య ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందుగా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని విన్నవించారు.అత్యవసర సేవలకు (ఆసుపత్రి )మాత్రమే మినహాయింపు ఉంటుందన్నారు.

## బీసీ బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణ మద్దత్తు ఉంది

– ఎమ్మెల్యే బీఎంర్



**తాండూరు, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసినప్పటికీ కేంద్రంలోని బిజెపి సర్కారు అడ్డుకుంటుందని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి విమర్శించారు. నేడు బీసీ సంఘం పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బంద్ కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతు నిస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై నేటి బీసీ బంద్"కు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనలతో తాండూర్ నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొని,విజయవంతం చేయాలని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## బీసీ జెఎసి బందుకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఉంటుంది


– తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూరు అక్టోబర్ 17 ప్రజాజ్యోతి :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధన కోసం నేడు బీసీ జేఏసీ పిలుపుమేరకు టిఆర్ఎస్ పార్టీ సంపూర్ణంగా మద్దతునిస్తుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు 18 రాష్ట్ర బంద్ లో భాగంగా తాండూరు నియోజకవర్గంలో చేపట్టే బిసి బందుకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులందరూ స్వచ్ఛందంగా పాల్గొని బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు.

## తెలంగాణ బంద్ విజయవంతం చేద్దాం

– బీసీ రిజర్వేషన్ 42 శాతం సాధించుకుందాం
– గోపాల్ ముదిరాజ్ గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం కార్యదర్శి



**ఎల్బీనగర్, అక్టోబర్ 17 ప్రజాజ్యోతి ప్రతినిధి :** 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం బీసీ సంఘాలు పిలుపుమేరకు రేపు తెలంగాణ బంద్ విజయవంతం చేయాలని గ్రేటర్ హైదరాబాద్ బీసీ సంఘం కార్యదర్శి గోపాల్ ముదిరాజ్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడికక్కడ బస్సులు బంద్ ప్రభుత్వ కార్యాలయాలు వ్యాపార సంస్థలు సమస్తం బంద్ చేయాలని పిలుపునిచ్చారు రేపు ఉదయం 8 గంటలకు కర్మన్ ఘాట్ క్రాంతి క్లబ్ నుండి ర్యాలీగా బయలుదేరి బంద్ విజయవంతం చేయాలని అన్ని బీసీ సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నరసన్న హుండీ ఆదాయం 5,53,403 లక్షలు

బీర్ పూర్, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి)
బీర్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని శుక్రవారం లెక్కించారు. రూ.5,53,403 లక్షల ఆదాయం సమకూరినట్లు కార్యనిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ తెలిపారు.



దేవాదాయశాఖ జగిత్యాల జిల్లా పరిశీలకులు ఎం. రాజమౌళి, ధర్మపురి దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, బీర్ పూర్ పోలీస్ స్టేషన్ పోలీసు సిబ్బంది ఎం. శంకర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, దేవస్థానం అర్చకులు వొద్దిపర్తి పెద్ద సంతోష్ కుమార్ , చిన్న సంతోష్ కుమార్, మధు కుమారా చార్యులు ,తిరుమల సేవా గ్రూప్ కరీంనగర్ ఇంచార్జి ఏ. రవీందర్, మరియు సభ్యులు భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతల స్వీకరణ

బీర్ పూర్, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి)
మండల వ్యవసాయ అధికారిగా ఎన్. తిరుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించినారు. తిరుపతి కరీంనగర్ జిల్లా లో ఎ.ఇ.వో పనిచేసి పదోన్నతి పై జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల వ్యవసాయ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మండలంలోని కొల్వాయి సహకార సంఘంలోని ఎరువుల అమ్మకాలు స్టాక్ రిజిస్టర్, ఈపాస్ లో వివరాలను ఆయన





పరిశీలించి, ఎరువుల విక్రయాలలో నిబంధనలు తప్పక పాటించాలని ఆదేశించారు. రైతులతో సమావేశం ఏర్పాటు చేసి వర్షాకాలం వరి కోతలపై రైతులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమం లో రైతులు, ఏ.ఈ.ఓ లు అయ్యోరు వినోద్, శిరీష, సీ.ఈ.ఓ రాజేందర్ తదితరులు

# అనాధగా మారిన బాలునికి ఆర్థిక సాయం

చొప్పదండి, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):
తల్లిదండ్రులను కోల్పోయి అనాధగా మారిన చొప్పదండి మండలం రాగంపేట కు చెందిన దీకొండ స్వాద్విన్ కుమార్ కి అదే గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు పేరం కిషన్ శుక్రవారం రు. 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లతారాజేశం, సింగిల్



విండో డైరెక్టర్ శంకర్, మాజీ వార్డు సభ్యులు ప్రభాకర్, సురేష్, బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ రమేష్, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు రమణ సాయి, మాజీ అధ్యక్షులు సాగర్ తదితరులు పాల్గొన్నారు..

# 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

_ విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు..
_ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్..

ముస్తాబాద్: అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి )
అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు...
ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో6 వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.



అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా,రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని అన్నారు. డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు అనే వ్యాసారాస అంశంపై వ్యాసాన్ని పేపర్పై రాసి, దానిని చిత్రం లేదా పి డి ఎఫ్ ఫార్మాట్లో 500 పదాలు మించకూడా అప్లోడ్ చేసి సబ్మిట్ చేయాలని, దానితోపాటు మీ పేరు, విద్యార్హత మరియు ఇతర వివరాలు నమోదు చేయాలని తెలిపారు.

# ఆర్ఎంపీలు-ఆపద్భాంధవులు.

- అత్యవసర సేవల్లో అండగా గ్రామీణ వైద్యం
- చాలీచాలని డబ్బులతో కుటుంబ పోషణ
- ప్రమాదం జరిగితే క్షణాల్లో ప్రాథమిక వైద్యం
- డబ్బులున్న లేకున్నా చికిత్స

కొడిమ్యాల,అక్టోబర్ 17,(ప్రజాజ్యోతి):
ప్రజలందరికీ ఆరోగ్యాన్ని అందించడంలో ఆర్ఎంపీ,పీఎంపీ ల పాత్ర చాలా కీలకం.పల్లెల్లో ఎవరికి ఏ జబ్బు వచ్చిన,ప్రమాదం జరిగిన మారుమూల గ్రామాల్లో డాక్టర్లు అందుబాటులో లేని పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడే క్రమంలో రోజువారీ చికిత్సలు, ప్రాథమిక సమస్యలకు ఆర్ఎంపి,పీఎంపీ వైద్యులు సేవలు అందిస్తున్నారు.డబ్బులు లేకున్నా చాలా సార్లు ఉచితంగా మానవతా దృక్పథంతో చికిత్స అందిస్తున్నారు.వీళ్లకు మునుపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత డా. వై.ఎస్.రాజశేఖర రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రభుత్వ ఆసుపత్రుల



ద్వారానే కొంతమంది ఆర్ఎంపీ,పీఎంపీ వైద్యులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. అత్యవసర సేవల్లో అండగా గ్రామీణ వైద్యం గ్రామాల్లో,పల్లెల్లో,తండాలలో నివసించే ప్రజలు వారి జీవనం నిత్యం వ్యవసాయంతో పంట పొలాల్లో ఉదయం నుండి రాత్రి వరకు పని చేసుకునే సమయంలో అకస్మాత్తుగా కళ్ళు తిరిగి పడిపోవడం,పాము కాటు,తేలుకాటులకు గురికావడం,గాయాలు,దెబ్బలు తగలడం వారి జీవన విధానంలో నిత్య కృత్యం..అలాంటి సమయంలో వారికి మొదటగా గుర్తుకు వచ్చేది ఆర్ఎంపీ వైద్యుడి సెల్ ఫోన్ నెంబర్..ఆ నెంబర్ కు కాల్ చేయగానే హుటాహుటిన వారు చేనులోకే వెళ్లి డబ్బులు ఇస్తారా ఇవ్వరా అని చూడకుండా,అర్ధరాత్రైనా సరే వారి దగ్గరకే వెళ్లి ప్రథమ చికిత్స అందించి వారి ప్రాణాలకు హాని కలగకుండా చూసి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోమని,లేదా ఆరోగ్యశ్రీలో ఇది వర్తిస్తుందని వారికి అవసరమైన సలహాలు ఇచ్చి,ఏమి కాదని ధైర్యాన్ని ఇచ్చి,ఎందరో ప్రాణాలు కాపాడుతున్న విషయం విదితమే..చాలీచాలని డబ్బులతో కుటుంబ పోషణ గత 30,40 సంవత్సరాలుగా ఇదే వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఆర్ఎంపీ,పిఎంపీ గ్రామీణ వైద్యులు ఎందరో చాలీచాలని డబ్బులతో కుటుంబ జీవనాన్ని వెల్లదీస్తూ వారి గుండె నిండా ఎంత రోదన ఉన్న ముఖంపై చిరునవ్వుతో అందరి సమస్యలకు సలహాలిస్తూ,తీరుస్తూ ఆర్ఎంపి,పిఎంపి వైద్యులు ఆపద సమయంలో ఎందరో ప్రాణాలను కాపాడుతున్న ఆపద్బాంధవులని పల్లెల్లోని,తండాల్లోని ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇటీవల కాలంలో ప్రభుత్వ వైద్యుల పేరుతో గ్రామీణ వైద్యులపై జరుగుతున్న తనిఖీలు గ్రామీణ వైద్యుల్లో భయభ్రాంతులు సృష్టిస్తున్నాయి. కొంతమంది వైద్యులు తప్పులు చేస్తే అందరినీ ఒకే తాటిపై కొట్టడం సరికాదని ప్రజలు,గ్రామాలు,ఆరోగ్య కేంద్రాలు అన్నీ కలిసి పని చేస్తేనే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని గ్రామీణ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# చీఫ్ జస్టిస్ పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

- చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి మీద దాడి చేయడం అంటే న్యాయ వ్యవస్థ, రాజ్యాంగ స్ఫూర్తి మీద దాడి చేయడమే.
- సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ కే రక్షణ లేకపోతే సాధారణ దళితుల పరిస్థితి ఏమిటి?
- దాడి ఘటనను సుమోటో గా స్వీకరించి నిందితులపై క్రిమినల్ కేసులు బుక్ చేయాలి

కోరుట్ల,అక్టోబర్ 17 ప్రజాజ్యోతి

భారత అత్యున్నత న్యాయ స్థానమైన సుప్రీంకోర్టులో చీఫ్ జస్టిస్ బి.ఆర్. గవాయి పై బూటు విసిరి దాడికి పాల్పడ్డ అడ్వకేట్ రాకేష్ కిషోర్ ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు
జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది....ఈ సందర్భంగా మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గవాయి దళితుడు కావడం వల్లనే ఈ దాడి జరిగిందని అన్నారు.గవాయ్ స్థానంలో అగ్రకులాలకు చెందిన జడ్జి ఉంటే ఈ దాడి జరిగి ఉండేది కాదని అన్నారు. గవాయిపై జరిగిన



దాడితో దళితుల ఆత్మగౌరవం ప్రమాదంలో పడింది అని అన్నారు. దళితులు ఉన్నత స్థానంలో ఉండడాన్ని ఉన్నత వర్గాలకు చెందిన శక్తులు జీర్ణించు కోలేకపోతు న్నాయని, ఈ సంఘటన జరిగి పది రోజులు గడుస్తున్న ఇప్పటికీ నేరస్తుడి మీద కేసులు పెట్టకపోవడం, అరెస్ట్ చేయకపోవడం దుర్మార్గమని అన్నారు.ఎన్నో సంఘటనల మీద కేసులు సుమోటోగా తీసుకుంటున్న టువంటి పోలీస్ వ్యవస్థ అలాగే న్యాయవ్యవస్థలు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మీద దాడి జరిగితే ఎందుకు సుమోటోగా తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిపై కేసు నమోదు చేయకపోతే ఈ దేశంలో సామాన్యుల పరిస్థితి ఏ విధంగా ఉంటుందని ప్రశ్నించారు.ఇకనైనా తక్షణమే దాడి చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, వెంటనే కేసు నమోదు చేయాలని అలాగే ఈ సంఘటన వెనుక ఉన్న శక్తులను గుర్తించడానికి సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జి తో కమిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సి.జే. పై దాడి చేయడం అంటే యావత్తు న్యాయ వ్యవస్థ మీద, భారత రాజ్యాంగం మీద ప్రజాస్వామ్య స్ఫూర్తి మీద దాడి చేయడమేనని, ఇలాంటివి ఈ వ్యవస్థకు అత్యంత ప్రమాదకర మైనదని మండిపడ్డారు.రాజ్యాంగ విలువల పట్ల లోతైన అవగాహన, సామాజిక న్యాయం పట్ల స్పష్టత, ఎన్నో చారిత్రాత్మకమైన తీర్పులు వెల్లడించిన జ్ఞాన సంపన్నుడిగా పేరుగాంచిన, రాజ్యాంగమే ప్రామాణికంగా భావించే న్యాయ కోవిదుడిపై దాడికి దిగడం అనాగరికమైన చర్య అని, ఈ దాడికి పాల్పడ్డ నిందితుని అరెస్ట్ చేసేంతవరకు, దళితులకు రక్షణ కల్పించేంతవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు అక్టోబర్ 27,న లక్షలాది మందితో హైదరాబాదులో దళితుల ఆత్మగౌరవ ప్రదర్శనను నిర్వహించి తీరుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో గట్ల సాయి ప్రసాద్, మంగ సాయి నిఖిల్, లక్ష్మి అనురాధ గంగు మల్లయ్య రాకేష్ తదితరులు పాల్గొన్నారు....

# తెలంగాణ బంద్ కు ఏఐఎస్ఎఫ్ మద్దతు

ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పెండెల ఆదిత్య

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17( ప్రజా జ్యోతి )
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్, రాష్ట్రపతికి పంపిన బిల్లును ఆరు నెలలైన ఆమోదించకుండా .42% బీసీ బిల్లు జివో నీ తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటున్నదని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు న్యాయం జరుగుతుందని, బిజెపి ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు రావలసిన హక్కులను కాలరాస్తుందని, రాష్ట్రంలో రాజకీయ లబ్ధి కోసం మద్దతుఅంటూ కేంద్రంలో బిజెపి బీసీ బిల్లును అడ్డుకుంటుందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యార్థిలోకం కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వ్యతిరేక విధానాలపై తల్లిదండ్రులను ఆలోచింపజేసి రానున్న రోజుల్లో బిజెపికి ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, రాష్ట్రంలో ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్న ఉపయోగం లేకుండా పోయిందని, బిజెపికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే బీసీ రిజర్వేషన్ల బిల్లు గవర్నర్ రాష్ట్రపతి చేత ఆమోదింపచేసి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, 18వ తేదీన బీసీ జేఏసీ సంఘాల ఆధ్వర్యంలో



"బంద్ ఫర్ జస్టిస్" పేరుతో నిర్వహిస్తున్న తెలంగాణ బంద్ కి ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కౌన్సిల్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులు బంద్ కి సహకరించాలని, ఈ బంద్ ద్వారానైనా అసెంబ్లీ ఆమోదించిన బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్రవేయాలని పెండెల ఆదిత్య డిమాండ్ చేశారు.

# పారమిత లో ఘనంగా దీపావళి వేడుకలు

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)
స్థానిక నగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో దీపావళి ముందస్తు వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇట్టి వేడుకల్లో విద్యార్థిని విధ్యార్థులు సంస్కృతి సంప్రదాయాలు




ఉట్టిపడే వేషధారణలతో దీపావళి పండుగ యొక్క ప్రాముఖ్యతను నాటక రూపంలో, కథల రూపంలో కళ్ళకు కట్టినట్టుగా వివరించారు. వేడుకలలో భాగంగా విధ్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో భాగంగా పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి మాట్లాడుతూ చెడు పైన మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిర్వహించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు పారమిత తల్లిదండ్రులకు, మిత్రులకు శ్రేయోభిలాషులకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వినోదరావు ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజి, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విధ్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

# బీసీల బంద్ కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సంపూర్ణ మద్దతు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంబటి జోజి రెడ్డి..

కరీంనగర్ టౌన్, అక్టోబర్ 17( ప్రజాజ్యోతి)
బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఈ నెల 18న తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు బంద్ కు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్యాక్ పార్టీ పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, సెంటర్ కమిటీ సభ్యుడు అంబటి జోజి రెడ్డి తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో జోజి రెడ్డి మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా 18న బంద్ జరపాలని బీసీ కుల సంఘాలు నిర్ణయించడం జరిగిందని పేర్కొన్నారు. బీసీ సంఘాల నాయకుడు బిజెపి రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వం తో మాట్లాడి పార్లమెంట్లో బిల్లు పాస్ అయ్యే విధంగా ఒత్తిడి తీసుకోవాలని కోరారు.. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి స్థానిక సంస్థ ఎన్నికలకు వెళ్లాలని అన్నారు.. కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం అయ్యేవిధంగా పోరాటం చేయాలని అన్నారు. బీసీలకు 42




శాతం రిజర్వేషన్ కల్పించేంతవరకు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు. బీసీ సంఘాలతో కలుపుకొని రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జోజి రెడ్డి అన్నారు... కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కొత్త డ్రామాకు తేడా లేపి పార్టీ పరంగా, మరియు పాత రిజర్వేషన్ ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.. బీసీల హక్కుల సాధన కోసం ఈ నెల 18వ తేదీన నిర్వహించబడుతున్న బీసీల బంద్కు పార్టీ తరఫున పూర్తిస్థాయి మద్దతు అందజేస్తామని అన్నారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ప్రజలను బంద్ను శాంతియుతంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో విజయవంతం చేయాలని కోరారు. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఈ బంద్ ద్వారా ప్రభుత్వం బీసీల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జోజి రెడ్డి డిమాండ్ చేశారు.

# పిల్లలలో పోషణలోపం నివారణకు పటిష్ట చర్యలు

శుక్రవారం సభలో ప్రభుత్వ సేవల పర్యవేక్షణ
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 17( ప్రజాజ్యోతి)

పిల్లలలో లోప పోషణ నివారణకు ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం, శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రం అంగన్వాడీ సేవలను పర్యవేక్షిస్తామని తెలిపారు. శుక్రవారం సభలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు అందించడం, సరైన పోషకాహారం సూచించడం ద్వారా జిల్లాలో రక్తహీనత గుర్తించిన మహిళల్లో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారని తెలిపారు.
శుక్రవారం సభలో ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవల గురించి తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలో పిల్లల చదువుపైనే మాత్రమే కాకుండా వారి పోషణ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపుతారని అన్నారు. పిల్లల బరువు ఎత్తులను పర్యవేక్షిస్తూ, పోషణ లోపం లేకుండా చూస్తామని అన్నారు. అవసరమైన పిల్లలను ఎన్ఆర్సి సెంటర్ కు రిఫర్ చేసి సాధారణ






బరువుకు తీసుకువస్తామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీల్లో విటమిన్ గార్డెన్ల ద్వారా కూరగాయల సేద్యం చేస్తూ వాటిని మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నామని అన్నారు. కిషోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీలతోపాటు బాలింతలు కూడా ఐరన్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 45 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ సరఫరాలో నాణ్యత ఉంటుందని అన్నారు.చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పోషణపై మాత్రమే శ్రద్ధ పెడుతూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. మహిళల సంక్షేమం, ఆరోగ్యం గురించి జిల్లా కలెక్టర్ ఆలోచించి శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు చేస్తోందనిఆర్థిక సాధికారత సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రం చెందుతుందన్న ముఖ్యమంత్రి సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళతామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణీలకు సీమంతాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సాంప్రదాయ ఆటలు ఆడారు.ఈ కార్యక్రమంలో గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ రాము, సిడిపిఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసీడిఎస్ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# నగర ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- నాణ్యతతో వసతి గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీరు సరఫరా లక్ష్యం
- నగరంలో త్రాగునీటి పనులకు 220 కోట్లు మంజూరు
- ప్రజల అంగీకారంతోనే రోడ్డు వెడల్పు పనులు
- ముస్తఫానగర్ బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక ఖమ్మం నగరంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు,శుక్రవారం స్థానిక ముస్తఫా నగర్ లో 3 కోట్ల రూపాయలతో నిర్మించనున్న బీసీ బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ముస్తాఫా నగర్ లో బీసి వసతి గృహం కోసం నూతన భవన నిర్మాణానికి మూడు కోట్లు మంజూరు చేశామని అన్నారు. ఖమ్మం నగరంలో పాతబడి కూలిపోయే స్థితిలో ఉన్న 3 సంక్షేమ హాస్టల్స్ నిర్మాణానికి ప్రభుత్వం మొత్తం 9 కోట్లు మంజూరు చేసిందని అన్నారు. ఈ హాస్టల్స్ నిర్మాణ పనులు పూర్తి నాణ్యతతో చేపట్టాలని, భవిష్యత్తులో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ప్రజల అంగీకారం ఉంటే బోనకల్ రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు. రోడ్డు వెడల్పు జరిగితేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. ప్రజలు ప్లాస్టిక్, చెత్తను రోడ్లు, మురికి కాల్వలలో వేయవద్దని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోక పోతే రోగాల బారిన పడి డబ్బులు అనవసరంగా ఆసుపత్రిలో ఖర్చు అవుతాయని అన్నారు.ఖమ్మం నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని త్వరలో త్రాగునీటి సౌకర్యం కల్పన కోసం మరో 220 కోట్లు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో ఎక్కడ ఖమ్మంలో మంచినీటి సమస్య ఉండటానికి వీలు లేదని, ప్రతి ఒక్కరికి శుద్ధమైన త్రాగు నీరు అందాలని అన్నారు.మనం కష్టపడి సంపాదించిన డబ్బులు పిల్లల భవిష్యత్తు కోసం ఖర్చు పెట్టాలని, అనవసరంగా ఆసుపత్రుల పాలు చేయవద్దని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, స్వామి నారాయణ స్కూల్ కూడా త్వరలో రాబోతున్నాయని అన్నారు.పేద విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముఖ్యమంత్రి గురుకులాల్లో డైట్



చార్జీలను 40 శాతం, కాస్మోటిక్ చార్జీలను 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు.నగరంలో రోడ్డు వెడల్పు పనులకు ప్రజలు సహకరించాలని, పావలా నష్టపోతే ప్రజలకు రూపాయి వరకు పరిహారం అందిస్తూ ఆదుకుంటున్నామని మంత్రి తెలిపారు. రైల్వే స్టేషన్ రోడ్డు వెడల్పు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. కార్పొరేటర్లు తమ డివిజన్ పరిధిలో వెడల్పు చేయాల్సిన రోడ్ల వివరాలు అందించాలని అన్నారు.భగవంతుని దయ, ప్రజల ఆశీర్వాదంతో ఖమ్మం జిల్లా పరిధిలో జరిగిన అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో తనకు భాగస్వామ్యం వహించే అవకాశం లభించిందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఖమ్మం నగరం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, స్థానిక కార్పొరేటర్ రోజ్ లీన, కార్పొరేటర్లు, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి,ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇఇ లు రంజిత్, కృష్ణలాల్, మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ప్రజా ప్రతినిధులు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి రధచక్ర అవార్డులలో సత్తుపల్లి డిపో ఉద్యోగులు

- కరీంనగర్ జోన్ ఈడి సోలోమన్ గారు రీజనల్ మేనేజర్, సరిరాం చేతుల మీద అవార్డుల స్వీకరణ
- అభినందించిన డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత

సత్తుపల్లి అక్టోబర్17(ప్రజా జ్యోతి)

సత్తుపల్లి ఆర్టీసీలో రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్ర అవార్డుకు ఎంపికైన డిపో ఉత్తమ ఉద్యోగులకు ఖమ్మంలో కరీంనగర్ జోన్ ఈడి సోలోమన్ , ఖమ్మం రీజినల్ మేనేజర్ ఏ సరిరాం అవార్డులను అందించారు. ఖమ్మం రీజియన్ పరిధిలో ఉన్న డిపోలలో రెండవ త్రైమాసిక ప్రగతి రథచక్రా



అవార్డులను ఖమ్మం బస్టాండ్ నందు ఉత్తమ ఉద్యోగులకు అందించారు.సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన అన్ని కేటగిరీల ఉద్యోగులకు ఈడి సోలోమన్, రీజినల్ మేనేజర్ ఏ సరిరాం, సత్తుపల్లి డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత సమక్షంలో వారి సేవలకు గుర్తింపుగా ప్రశంసా పత్రాలు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. సత్తుపల్లి డిపో నుండి ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన వారు వివరాలు అన్ని కేటగిరీలలో

జీ.బాలరాజు ఈ 826808 కండక్టర్

జి. విజయ రాణి ఈ 826374 కండక్టర్

కే.ఉపేందర్ ఈ 827293 టీమ్ డ్రైవర్

కే యం కృష్ణ బ్యాడ్జి నెంబర్ 635 పీహెచ్చీ డ్రైవర్ ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఖమ్మం రీజియన్ స్థాయిలో సత్తుపల్లి డిపోను ముందంజలో ఉండే విధంగా కృషి చేసి ఉత్తమ ఉద్యోగులకు ఎంపికైన ఉద్యోగులను డిపో మేనేజర్ ఊటుకూరి. సునీత ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆమె ఆకాంక్షించారు .

# బీసీ రిజర్వేషన్లు 42 శాతం రక్షించుకోవడం కోసం బంద్ కు మద్దతు తెలియజేసి గోడ పోస్టర్లు రిలీజ్ చేసిన డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక రేపటి బందుకు కాంగ్రెస్ పార్టీ మరియు ఐ ఎన్ టి సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు పూర్తి మద్దతు తెలియజేసి పోస్టర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా వర్తక సంఘ వ్యాపార సంఘ స్కూల్స్ కాలేజీ యజమానులందరికీ ఖమ్మం ప్రజలందరికీ మా విజ్ఞప్తి నేడు సంపూర్ణ మద్దతు తెలిపి బంధు సక్సెస్ చేయాలని కోరుచున్నాము స్థానిక సంస్థ ఎన్నికల్లో



కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో మండలిలో ఏకగ్రీవ తీర్మానం చట్టం చేసి ఎన్నికలు వెళ్తే కోర్టులు వల్ల బ్రేక్ పడ్డది దీని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా జాయింట్ ఆక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ ఆర్ కృష్ణయ్య కో చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర బందు ప్రకటించిన నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున బంధు చేయాలని ఖమ్మం జిల్లా బందును వ్యాపార వర్గాలు ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్లు సంపూర్ణ మద్దతు తెలియజేసి బందును విజయవంతం చేయాలని బీసీలందరూ మన వాటా కోసం మన పోరాటం రోడ్లమీద కొచ్చి మండలాల్లో డివిజన్ స్థాయిలో కూడా బందు విజయవంతం చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీఖమ్మం జిల్లా కన్వీనర్స్ పిండిప్రోలు రామమూర్తి బత్తిని మధు గౌడ్ నాగ రామాచారి మోత్కూరు వెంకటేశ్వర చారి మొరం పోతగాని రమణ కుమార్ పాపారావు యామ రవి బచ్చలకూర పద్మాచారి లగిశెట్టి మహేష్ గుడిగంటి వీరన్న కాసాని బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక,ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

- పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా ఇన్ ఫ్రా పెంచుకోవాలి
- సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రతిపాదనలు సిద్ధం చేయండి
- డయల్ 1912 ప్రతిష్ఠాత్మకమైనది పరీక్షించేందుకు నేనే స్వయంగా ఫోన్ చేస్తా
- విద్యుత్ సిబ్బందికి ప్రత్యేక యూనిఫామ్
- ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ పని తీరుపై సమీక్షించిన డిప్యూటీ సీఎం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక తెలంగాణ రైజింగ్ విజన్ 2047 అమలులో విద్యుత్ శాఖ కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.డిప్యూటీ సీఎం, ఖమ్మం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో శుక్రవారం ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ★ విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడానికి తీసుకోవాల్సిన చర్యలపై అందిన ప్రతి సలహా నోట్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ కోరిన విధంగా భవిష్యత్తు అవసరాల దృష్ట్యా సబ్ స్టేషన్ల ఏర్పాటుకు స్టడీ చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఖమ్మం జిల్లాలో పెరుగుతున్న పారిశ్రామిక అవసరాల దృష్ట్యా రెండు 400 కేవి సబ్ స్టేషన్ లను మంజూరు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. ఖమ్మం జిల్లా పరిధిలో 5 యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు చేశామని, ప్రతి యంగ్ ఇండియా స్కూల్ ఒక గ్రామం తలపిస్తుందని,కొత్త పారిశ్రామిక పార్కులను ఖమ్మం జిల్లాకు మంజూరు చేయడం జరిగిందని, వీటిని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ పంపిణీ, రవాణా వ్యవస్థ బలోపేతం చేయాలని అన్నారు.విద్యుత్ స్తంభాలు, వైర్లు లూజుగా ఉండటం వల్ల ప్రాణ నష్టం జరగడానికి వీలు లేదని, పొలం బాట కార్యక్రమం కింద ప్రతివారం క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తూ నివారణ చర్యలు కట్టుదిట్టంగా చేపట్టాలని డిప్యూటీ సీఎం విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.వరదల, వర్షాల సమయంలో నీటిలోనే వెళ్లి మన విద్యుత్ సిబ్బంది పనిచేసి రికార్డు సమయంలో విద్యుత్ పునరుద్ధరణ చేస్తున్నారని అన్నారు.ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న సిబ్బంది కృషి ఫలితాన్ని కొద్దిమంది తమ స్వార్థం కోసం చెడగొట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. అధికారులు, సిబ్బంది సంయుక్తంగా పని చేస్తూ విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు.గతంలో సంవత్సరాలుగా పదోన్నతులు, బదిలీలు జరగలేదని, మన ప్రజా ప్రభుత్వంలో పదోన్నతులు, బదిలీలు పారదర్శకంగా జరిగాయని, ఇటీవల డైరెక్టర్ల నియామకం కూడా చేశామని అన్నారు.తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు.లైన్ మెన్ నుంచి సీఎండి వరకు ప్రతి ఒక్కరు తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తే మంచి ఫలితాలు మన విద్యుత్ శాఖ సాధిస్తుందని అన్నారు. ఎన్.పి.డి.సి.ఎల్. సిబ్బందికి యూనిఫామ్ అందించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. 1912 నెంబర్ ను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని, విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కారం కావాలని అన్నారు. డయల్ 1912 కు తానే స్వయంగా ఫోన్ చేసి పరీక్షిస్తానని డిప్యూటీ సీఎం అన్నారు.గృహ వినియోగదారులకు సరఫరాలో ఎక్కడా ఇబ్బందులు రావద్దని, వ్యవసాయ విద్యుత్ నూతన కనెక్షన్ దరఖాస్తులను త్వరగా మంజూరు చేయాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరా సౌర గిరి జల వికాసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని నీటి పారుదల మేజర్ కాల్వలు, భూముల వద్ద సోలార్ విద్యుత్ ప్యానల్స్, మీడియం ప్రాజెక్టుల వద్ద ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దేవాదాయ భూములలో కూడా సోలార్




ప్రాజెక్ట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి పెంచడం వల్ల తక్కువ ధరకు సరఫరా చేయవచ్చని తెలిపారు.పైలెట్ ప్రాజెక్టు క్రింద మహబూబ్ నగర్, ఖమ్మం జిల్లాలోని కొన్ని గ్రామాలలో పూర్తి స్థాయి సోలార్ విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వ్యవసాయానికి కూడా ఆసక్తి గల వారికి సోలార్ విద్యుత్ పంపు సెట్లు ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు.గృహజ్యోతి లబ్దిదారులకు జీరో బిల్లు అందిస్తూ ప్రభుత్వం నెలకు ఆ కుటుంబానికి ఎంత బిల్లు ప్రభుత్వం చెల్లిస్తుందో తెలియజేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు.ఎన్.పి.డి.సి.ఎల్. సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ గత సమ్మర్ లో మనకు ఎక్కడా ఇబ్బంది రాలేదని, రాబోయే వేసవి కాలం కోసం ఇప్పటి నుంచే ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని అన్నారు. భారీ వర్షాల వల్ల ఎక్కడైనా సబ్ స్టేషన్ దెబ్బతింటే సత్వరమే ఇతర సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా జరిగేలా వ్యవస్థ 90 శాతం పైగా ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.ఎమర్జెన్సీ వాహనాలను అన్ని పరికరాలతో అందుబాటులో పెట్టుకున్నామని, వీటికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతివారం పొలంబాట నిర్వహించి లూజు వైర్ల సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని అన్నారు. గృహజ్యోతి పథకం క్రింద రెండు ఉమ్మడి జిల్లాలలో దాదాపు 10 లక్షలకు పైగా కుటుంబాలకు లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 వేల కోట్ల రూపాయలను డిస్కంలకు ప్రభుత్వం గృహ జ్యోతి క్రింద విడుదల చేస్తున్నదని అన్నారు. 54 కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వ విద్యా సంస్థలకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు.విద్యుత్ సిబ్బందికి కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ ఎదగాలనే విజన్ తో మనం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తయారు చేస్తున్నామని, దీనిలో విద్యుత్ సంబంధిత ఇన్ ఫ్రా పెంచడం చాలా కీలకమని అన్నారు.ఖమ్మం జిల్లాలో నూతనంగా ఒక చోట 400 కేవి సబ్ స్టేషన్, రఘునాథ పాలెం యంగ్ ఇండియా సమీకృత గురుకులాల సమీపంలో మెడికల్ కాలేజీ, స్టేడియం రాబోతున్నాయని, అక్కడ 33/11 కేవి ఇండోర్ సబ్ స్టేషన్ మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు.ప్రతి యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా అవసరం ఉన్న చోట్ల సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అన్నారు. రోజు రోజుకి విస్తృతంగా పెరుగుతున్న ఖమ్మం నగరంలో మయూరి సెంటర్,బస్టాండ్ ఏరియాలో డిమాండ్ పెరగడం వల్ల విద్యుత్ అంతరాయం వస్తున్నాయని,అక్కడ బస్టాండ్, ఎన్.ఎస్.పి. భూమి ఉందని, అక్కడ ఇండోర్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ పవర్ కేబుల్స్ వేసేందుకు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పవర్ ఇన్ ఫ్రా సంబంధించి భూ కేటాయింపులు సత్వరమే జరిగేలా ప్రాధాన్యతతో పని చేస్తున్నామని అన్నారు.ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డైరెక్టర్ లు వి. మోహన్ రావు,వి.తిరుపతి రెడ్డి, టి. మధుసూదన్,సి. ప్రభాకర్, సిఈలు టి. సదర్ లాల్, కె. తిరుమల్ రావు, రాజు చౌహాన్, ఆర్ చరందాస్, ఉమ్మడి జిల్లా ఎస్.ఈ. లు, డి.ఈ. లు,ఏ.డీ.ఇ.లు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సాక్షి పైన వేధింపులు పత్రికా స్వేచ్ఛకు ముప్పు

భద్రాచలం, అక్టోబర్ 17,ప్రజాజ్యోతి :

ప్రజల తరపున నిజాలను వెలికి తీస్తున్న సాక్షి పత్రికపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చూపిస్తున్న కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ భద్రాచలం జర్నలిస్టులు శుక్రవారం నిరసన తెలిపారు. పత్రిక స్వేచ్ఛను కాపాడాలని, సాక్షి ఎడిటర్ ఆర్. ధనుంజయ రెడ్డి పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కల్తీ మద్యం పై సాక్షిలో వెలువడిన వార్తకు సంబంధించి గత ఐదు రోజుల్లో మూడుసార్లు




ఎడిటర్ ధనుంజయ రెడ్డికి నోటీసులు అందజేయడమే కాకుండా, హైదరాబాద్‌లోని ప్రధాన కార్యాలయానికి వెళ్లి పోలీసులు నోటీసులు అందించడం పత్రికా స్వేచ్ఛకు విరుద్ధమని వారు అభిప్రాయపడ్డారు.ఈ నేపథ్యంలో భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద వివిధ జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.ప్రెస్ క్లబ్ అఫ్ భద్రాచలం అధ్యక్షులు, తెలంగాణ ఐజేయూ కమిటీ సభ్యులు బీ.వీ. రమణా రెడ్డి, జిల్లా కార్యదర్శి ఆనంద్ లు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సాక్షి ఎడిటర్‌పై కక్షపూరితంగా వ్యవహరిస్తోంది. ఎడిటర్ స్థాయి వ్యక్తిని వేధించడం, కార్యాలయాల్లోకి పోలీసులు ప్రవేశించడం, వివరణకు సమయం ఇవ్వకపోవడం ఇవన్నీ పత్రికా స్వేచ్ఛకు పెద్ద ముప్పు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులు దీన్ని ఖండించాలి. ఈ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి" అని అన్నారు. భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో వారు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారిలో సాక్షి జిల్లా బ్యూరో చీఫ్ కృష్ణ గోవింద్, భద్రాచలం ఆర్సీ జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుద్దుకూరి జ్ఞానేందర్, సత్యానంద్, దిలీప్, దుర్గాప్రసాద్ రెడ్డి, బొల్లె రాంబాబు, విజయ్, రంజిత్ నాయక్, బండారి మహేష్, కాటా సత్యం, మురళి, రవికుమార్, సాయి కౌశిక్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఈశ్వర్, ప్రసాద్ యాదవ్, ప్రేమ్, నాగేశ్వరరావు, జగన్, ప్రదీప్, పాకాల శివగౌడ్, శేఖర్, కరకు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం.

పాల్వంచ (రూరల్)అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):

మండల పరిధిలోని రామచంద్రపురం ప్రాథమికోన్నత పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గుగులోత్ కృష్ణ,భూక్య వినోద్,జానకి ప్రమోషన్‌పై వెళ్లిన సురేష్ బానోత్‌లకు శుక్రవారం ఘన సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో జగన్నాధపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు వెంకట



నర్సమ్మ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ రాథోడ్ సన్మానం చేశారు.ఈ సందర్భంగా రమేష్ రాథోడ్ మాట్లాడుతూ,బదిలీ లేదా ప్రమోషన్ ఉద్యోగ జీవితంలో సాధారణమైనప్పటికీ,పాఠశాల, పూర్వ విద్యార్థులు,గ్రామస్తులతో ఏర్పడిన అనుబంధం జీవితాంతం గుర్తుండిపోతుందని అన్నారు.శాలువాతో ఉపాధ్యాయులను సత్కరించారు. వెంకట నర్సమ్మ మాట్లాడుతూ,ఇంత మంచి సిబ్బందితో కలిసి పనిచేయడం తన అదృష్టమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ములకలపల్లి పి ఆర్ టి యు మండల ప్రధాన కార్యదర్శి తేజావత్ వెంకటయ్య,చందర్, రాజేంద్రప్రసాద్, కిషన్, చీమల రాంబాయి,విజయ,జూంకి లాల్, జయమ్మ,చుక్కమ్మ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ వర్కర్లకు పిఎఫ్ మోసాన్ని అరికట్టాలి

- జీతానికి అనుగుణంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్
- సిఐటియు ఆధ్వర్యంలో హాస్పిటల్ ఎదుట వర్కర్ల ధర్నా

కొత్తగూడెం,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):

ప్రభుత్వ హాస్పిటల్ కాంట్రాక్ట్ వర్కర్లకు పిఎఫ్ లో జరుగుతున్న మోసాన్ని అరికట్టి జీతానికి అనుగుణంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వర్కర్లకు జీతానికి అనుగుణంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిఐటి ఆధ్వర్యంలో హాస్పిటల్ ఎదుట వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ మాట్లాడుతూ వర్కర్ల జీతానికి అనుగుణంగా పిఎఫ్ ఈఎస్ఐ కట్ చేయకుండా తక్కువ జీతానికి పిఎఫ్ కట్ చేస్తూ వర్కర్లను కాంట్రాక్టర్



మోసం చేస్తున్నాడని ఆరోపించారు అయినా అధికారులు మాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తారని ఆరోపించారు. జీతానికి అనుగుణంగా పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తే వర్కరు పిఎఫ్ పై రుణాన్ని కూడా తీసుకునే అవకాశం ఉంటుందని అలాంటి అవకాశం లేకుండా వర్కర్లను మోసం చేస్తున్నారని ఆరోపించారు. శానిటేషన్ మెటీరియల్ కోసం వర్కర్ల జీతం నుండే కోత విధిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని కాంట్రాక్టర్ నేరుగా హాస్పిటల్కు శానిటేషన్ మెటీరియల్ సప్లై చేయాలని, అన్ని డిపార్ట్మెంట్లో పనిచేసే వర్కర్లకు సంవత్సరానికి నాలుగు జతల యూనిఫారాలు బూట్లు పంపిణీ చేయాలని సేఫ్టీ మెటీరియల్ అందించాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు జీవో ప్రకారం కనీస వేతనం ఇరవై ఆరు వేలు, ప్రస్తుత కాంట్రాక్టర్ టెండర్ ముగిసిందని భవిష్యత్తులో టెండర్ వేసే కాంట్రాక్టర్లు కనీస వేతనం అమలు చేస్తామని హామీ ఇచ్చిన వారికే అవకాశం ఇవ్వాలని అన్నారు. కనీస వేతనం అమలు చేయకుండా కాంట్రాక్టర్ వర్కర్లను ఊడిగం చేయించుకునే విధానానికి వ్యతిరేకంగా సిఐటియు ఆందోళన చేస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ వర్కర్ల సమస్యల పరిష్కారానికి హాస్పిటల్ అధికారులు మరియు జిల్లా వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని హాస్పిటల్ సూపరిండెంట్ రాధా మోహన్ కి అందించారు. కాంట్రాక్టర్ వర్కర్లకు అందిస్తున్న పీఎఫ్ సౌకర్యం జీవో ప్రకారం ఇస్తున్నాడా లేదా అనేది అధ్యయనం చేసి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, సక్రం, విజయ్, గంగ, బండారు లక్ష్మి ,ధర్మపురి లక్ష్మి , అనిల్, మల్లికాంబ, జయమ్మ,సంధ్య, వెంకటేశ్వర్లు,సరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బిసి రిజర్వేషన్ ఆమోదించాలి

కొత్తగూడెం,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి):బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడి బీసీ ఐక్య కార్యచరణ కమిటీ బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని, అందులో భాగంగా కొత్తగూడెంలో బస్టాండ్ సెంటర్ ముందు అఖిల భారత యువజన సమైక్య ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని రాస్తారోకో నిరసన కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. అనంతరం ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఫహీమ్ దాదా మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమం తరహాలో ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బీసీ బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జీవతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ అమలు స్థానిక సంస్థ ఎన్నికలు నిలిచిపోడానికి దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు బిల్లు కేంద్రానికి పంపించిన స్పందించలేదన్నారు శాసనసభలో అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించి ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కి పంపించిన ఆమోదించకపోవడం వల్ల రిజర్వేషన్లు ఆగిపోయాయన్నారు, బిజెపి కులతత్వ మనోవాద పార్టీ అయినందున కుల వ్యవస్థ, అసమానతలు ఉండాలని మనోధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని కోరుకుంటుందని ఆరోపించారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలకు రావాల్సిన హక్కులన్నిటిని కాలరాస్తుందని ధ్వజమెత్తారు బీసీల పట్ల బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలం పరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిఫై చేయవచ్చని తమిళనాడులో కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, మంత్రులు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నము చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఖయ్యూమ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్, చంద్రగిరి ప్రసాద్, రసూల్ పాషా, రణధీర్, జావిద్,రాకేష్, రౌతు సురేష్, శివ, విజయ్ కాంత్, శ్రీకాంత్, వెంకట్, సోహెల్, అమన్, బాలు, సంజయ్, అభినయ్, చంటి గఫర్ తదితరులు పాల్గొన్నారు.



# బంద్ ఫర్ జస్టిస్.. నేడు రాష్ట్ర బంద్

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు ఆయన ఇప్పటికే అన్ని పార్టీలను నేరుగా కలిసి కోరారు. బిసి బంద్‌కు అందరి మద్దతు ఉందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. బీసీ బిల్లును అడ్డుకునే వాళ్లు కూడా ఈ బంద్‌లో పాల్గొంటున్నారని చెప్పుకొచ్చారు. శుక్రవారం మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా బంద్‌లో పాల్గొంటానని ఉ




ద్ఘాటించారు. ఈ బంద్‌లో కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు పాల్గొంటారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ పేటెంట్ హక్కు అని ఉద్ఘాటించారు. తాము అధికారంలో ఉన్నప్పటికీ ఉన్నతంగా ఆలోచించి ఈ బంద్‌లో పాల్గొంటున్నామని వివరించారు. బీజేపీ నేతలు ఎన్ని మాటలు చెప్పినా బీసీల హృదయాల్లో చోటు సంపాదించుకోలేరని విమర్శించారు. కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఈ బంద్‌లో పాల్గొనాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని ఆ పార్టీ భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. రేపటి బీసీ బంద్‌ని జయప్రదం చేయాలని సూచించారు. రేపటి బీసీ బంద్‌కి అన్ని రాజకీయ పార్టీలు ఒకే వేదికపైకి వచ్చి బీసీలకు న్యాయం చేయాలని కోరారు. బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో ఉందని ఉద్ఘాటించారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరారని పేర్కొన్నారు కాంగ్రెస్ డెడికేషన్ కమిషన్ పెట్టి శాస్త్రీయ పద్ధతిలో కులగణన చేసిందని గుర్తుచేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్ ఇచ్చేందుకు సుప్రీంకోర్టులో ఎస్ఎల్పీ వేశామని తెలిపారు. అన్ని రాజకీయ పార్టీలని ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ కలిసి బీసీ బంద్‌కి మద్దతు కోరారని గుర్తుచేశారు. ఆర్. కృష్ణయ్యపై గురుత్వర బాధ్యత ఉందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్. కృష్ణయ్య తెలంగాణలో చేసే ప్రయత్నం ఢిల్లీలో కూడా చేయాలని కోరారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లని ఆర్. కృష్ణయ్య ఢిల్లీకి తీసుకెళ్లి బీసీ రిజర్వేషన్ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీతో చర్చించాలని సూచించారు. తాము కూడా మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వారితో కలిసి ఢిల్లీకి వచ్చి ప్రధాని మోదీని, రాష్ట్రపతిని కలుస్తామని తెలిపారు. కాంగ్రెస్ బీసీ కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. బీసీలకు న్యాయం చేసి బీజేపీ క్రెడిట్ తీసుకున్న తమకు నష్టం లేదని చెప్పుకొచ్చారు. కేబినెట్‌లో బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం తెలిపి గవర్నర్‌కి పంపించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రి కొండా సురేఖ అంశంపై ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్‌గౌడ్ చర్చిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్‌లో స్వాతంత్రం ఉంటుందని ఉద్ఘాటించారు. అప్పుడప్పుడూ సమస్యలు వస్తాయని.. అవి సద్దుమనుగుతాయని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌లో నియంత పాలన ఉండదని.. సమస్యలన్నీ సద్దుమనుగుతాయని తెలిపారు. ఇవన్నీ చిన్న చిన్న సమస్యలేనని, టీ కప్పులో తుఫాన్ లాంటివేనని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బీసీ బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించారు. బీసీల రిజర్వేషన్ల కోసం తాను పోరాడతానని ఉద్ఘాటించారు. బంద్ ఫర్ జస్టిస్ పేరుతో 18వ తేదీన బీసీ సంఘాలు బంద్‌కి పిలుపునిచ్చాయి. బీసీ రిజర్వేషన్లు ఆమోదించాలంటూ బీసీ సంఘాలు ఆందోళన నిర్వహించనున్నాయి. ఈ క్రమంలో బీసీల బంద్‌కు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మద్దతు తెలపాలని తెలంగాణ బీసీ జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య లేఖ రాశారు. అయితే, ఆర్. కృష్ణయ్య లేఖపై స్పందించారు కవిత. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్‌లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్‌లో పాల్గొంటోందని... అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్లు భావించాలా..? అని ప్రశ్నించారు. అసెంబ్లీ, కౌన్సిల్‌లో బిల్లులు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వంపై కొట్లాడకుండా బీసీ రిజర్వేషన్లపై ఉత్తుత్తి జీవో ఇచ్చిన కాంగ్రెస్ తామే ముందుండి బంద్ చేయిస్తామనడం హాస్యాస్పదంగా ఉందని కవిత విమర్శించారు.

## గతంలో లాలూ హయంలో జంగిల్ రాజ్యం

పాట్నా,అక్టోబర్17(ప్రజాజ్యోతి): ఆర్జేడీ సుప్రీం లాలూ ప్రసాద్ హయాంలో బిహార్‌లో 15 ఏళ్ల పాటు 'ఆటవిక రాజ్యం' సాగిందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. దీంతో రాష్ట్రం అర్ధ శతాబ్దం వెనక్కి వెళ్లిపోయిందని, ఆ సమయంలో బిహార్ గౌరవం, వైభవం, ప్రతిభ వంటివన్నీ కోల్పోయాయని తెలిపారు. ఇప్పుడు ఇదే 'జంగిల్ రాజ్' కొత్త ముఖాలతో ప్రజల ముందుకు వస్తోందని తేజస్వి యాదవ్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. బిహార్‌లోని పాట్నాలో శుక్రవారంనాడు జరిగిన మేథావుల సదస్సులో అమిత్‌షా మాట్లాడుతూ, ఆర్జేడీ ఆటవిక పాలనతో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బిహార్‌లో ఏర్పాటు చేసిన పరిశ్రమలన్నీ రాష్ట్రాన్ని వదిలిపోయాయని చెప్పారు. అవినీతి కేసులో జైలు నుంచి లాలూ ప్రసాద్ వచ్చినప్పుడు ఏనుగుపై ఊరేగింపు జరిపారని, ఇదెంత సిగ్గుచేటు వ్యవహారమో మనం ఊహించలేమని అన్నారు. బిహార్‌లో అప్పట్లో మీరు 6 విడతల్లో ఎన్నికలు నిర్వహించిన విషయం లాలూ, రాహుల్ కంపెనీకి గుర్తుందా అని అమిత్‌షా ప్రశ్నించారు. భద్రతా ఏర్పాట్లను దృష్టిలో ఉంచుకుని ఆర్జేడీ హయాంలో 6 విడతల్లో ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చిందని, బిహార్ ఇప్పుడు సురక్షితంగా ఉన్నందునే కేవలం రెండు విడతల్లోనే ఎన్నికలు నిర్వహిస్తున్నామని చెప్పారు. కాగా, 243 మంది సభ్యుల బిహార్ అసెంబ్లీకి రెండు విడతలుగా నవంబర్ 6,11 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి.

# దేశ నిర్మాణం దిశగా యువతలో స్ఫూర్తిని నింపనున్న సర్దార్ @150 యూనిటీ మార్చ్: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 17(ప్రజాజ్యోతి): సర్దార్@150 యూనిటీ మార్చ్‌లో చురుకుగా పాలుపంచుకోవాల్సిందిగా యువతకు, విద్యార్థులకు, ప్రజా ప్రతినిధులకు, తెలంగాణ పౌరులకు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి ఈ రోజు విజ్ఞప్తి చేశారు. ఉక్కు మనిషి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతిని స్మరించుకోవడానికి సర్దార్@150 యూనిటీ మార్చ్‌ను మేరా యువ భారత్ (MY Bharat) పోర్టల్ నేతృత్వంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. స్థానిక కవాడిగూడలోని సీజీఓ టవర్స్‌లో శుక్రవారం నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి ప్రసంగించారు. నిస్వార్థ సేవ, ఏకత, దేశ నిర్మాణం వంటి ఆదర్శ భావనలకు సర్దార్ పటేల్ మార్గదర్శకత్వం వహించారనీ, ఈ భావనలకు ప్రతీకగా జాతీయ స్థాయిలో చేపట్టే కార్యక్రమాల్లో యువత ముందువరుసలో నిలవాలనీ శ్రీ కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇండియన్ యూనియన్‌లో హైదరాబాద్ విలీనం కావడంలో సర్దార్ పటేల్ చరిత్రాత్మకమైన పాత్రను




పోషించారని శ్రీ కిషన్ రెడ్డి ముఖ్యంగా ప్రస్తావించారు. ''ఆయన దార్శనికతతో, దృఢసంకల్పంతో పూనుకోకపోతే భారత్‌లో హైదరాబాద్ విలీనం సాధ్యమయ్యేదే కాదు'' అని మంత్రి స్పష్టం చేశారు. సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ జీవితం, నాయకత్వం అందించిన స్ఫూర్తితో జాతీయ సమగ్రత, ఏకత, యువజన భాగస్వామ్యం వంటి ఆదర్శభావనలను ఒక ఉత్సవంగా జరుపుకొనే కార్యక్రమమే సర్దార్@150 యూనిటీ మార్చ్ అని మంత్రి అభివర్ణించారు. ఎమ్ వై భారత్ తెలంగాణ స్టేట్ డైరెక్టర్ (ఇన్‌ఛార్జి) శ్రీ అన్షుమన్ ప్రసాద్ దాస్, ఎన్ఎస్ఎస్ ప్రాంతీయ డైరెక్టర్ హైదరాబాద్ శ్రీ ఎం. రామకృష్ణ కూడా విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

నేపథ్యం సర్దార్@150 యూనిటీ మార్చ్‌లో భాగంగా తెలంగాణ అంతటా యువతను భాగస్వాములను చేస్తూ రాబోయే రెండు నెలల్లో పాదయాత్రలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

భారత్‌ను సమైక్యపరచడంలో సర్దార్ పటేల్ అందించిన సుదీర్ఘ వారసత్వాన్ని గౌరవించుకొంటూ, యువజనుల్లో ఏకత, దేశభక్తి, పౌర బాధ్యత భావనలను నింపాలన్నదే ఈ కార్యక్రమం సంకల్పంగా ఉంది. దేశ నిర్మాణంలో ప్రజలను భాగస్వాములను చేయాలన్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత నుంచి ప్రేరణను పంది, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ 'మై భారత్' సహకారంతో 'వికసిత్ భారత్ పాదయాత్రల'ను ఏర్పాటు చేస్తోంది. ఈ యాత్రలను దేశాభిమానాన్ని పెంచడానికీ, ఏకతను బలపరచడానికీ యువత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికీ దేశం నలుమూలలా నిర్వహిస్తున్నారు. ఈ దార్శనికతలో ఓ విడదీయరాని భాగమే సర్దార్@150 యూనిటీ మార్చ్‌లు. ఇవి 'ఏక్ భారత్, ఆత్మనిర్భర్ భారత్' ఆదర్శ భావనలను యువజనులు తమ దైనందిన జీవనంలో పాటించేలా వారిలో ప్రేరణను కలిగిస్తాయి. ఈ ప్రచారోద్యమాన్ని డిజిటల్ మాధ్యమం ద్వారా ఈ నెల 6న మొదలుపెట్టారు. దీనిలో భాగంగా సామాజిక మాధ్యమాల్లో రీల్ పోటీలు, వ్యాస రచన పోటీలతో పాటు సర్దార్@150 యువ నాయకుల కార్యక్రమం, 15 ఏళ్ల మొదలు 29 ఏళ్ల వయస్సు వారికి క్విజ్ పోటీ వంటి కార్యక్రమాలు ఉంటాయి. మొదటి దశలో ఈ నెల 31 నుంచి నవంబరు 25వ తేదీ వరకు జిల్లా స్థాయి పాదయాత్రలు చేపడుతారు. ప్రతి పార్లమెంటరీ నియోజక వర్గంలోనూ వరుసగా మూడు రోజుల పాటు వీటిని నిర్వహిస్తారు. దేశంలో అన్ని జిల్లాల్లో ప్రతి రోజూ 8 నుంచి 10 కి.మీ. మేర పాదయాత్ర ఉంటుంది.

# ఖమ్మం, సాయిరాం హాస్పిటల్‌కు "బెస్ట్ ఎమర్జింగ్ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ అఫ్ ది ఇయర్ అవార్డు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
స్థానిక ఖమ్మం నగరంలోని రేవతి సెంటర్





నందు గల ప్రముఖ మల్టీస్పెషలిటీ హాస్పిటల్ సాయిరాం హాస్పిటల్" కు మరోసారి తన అత్యుత్తమ వైద్య సేవల నాణ్యమైన క్లిష్టతరమైన వైద్యం అందిస్తున్నందుకు గాను ప్రముఖ మీడియా సంస్థ హైబిజ్.టీవీ హైద్రాబాద్ వారు నిర్వహించిన 5వ ఎడిషన్ హెల్త్‌కేర్ అవార్డ్స్ %-% 2025 కార్యక్రమంలో, సాయిరాం హాస్పిటల్‌ను బెస్ట్ ఎమర్జింగ్ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ అఫ్ ది ఇయర్ అవార్డు తో సత్కరించారు. ఈ అవార్డును తెలంగాణ మాజీ మంత్రి టి. హరీశ్ రావు చేతుల మీదుగా సాయిరాం హాస్పిటల్ చైర్‌పర్సన్ డయాబెట్ స్పెషాలిటీ డా. స్వాతి జంగాల,మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ గోల్డ్ మెడలిస్ట్ డా. సునీల్ కుమార్ జంగాల స్వీకరించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 16, 2025 న హైద్రాబాద్‌లోని హెచ్ ఐ సి సి నవోటెల్ హొటల్లో గురువారం సాయంత్రం 7 గంటలకు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డా.స్వాతి జంగాల, డా. సునీల్ కుమార్ జంగాల మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఖమ్మం పరిసర జిల్లాల ప్రజలకు కార్పొరేట్ వైద్యం ఖమ్మం లో అందించడమే కాకుండా,ఏమి సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను ఈ అవార్డు మా సాయిరాం హాస్పిటల్‌కి ఒక గొప్ప గుర్తింపు. ఇది మా వైద్య బృందం కృషి,నిబద్ధత మరియు ప్రజల విశ్వాసానికి ప్రతిఫలం. రాబోయే రోజుల్లో కూడా ఆధునిక వైద్య సాంకేతికతతో మరింత మెరుగైన సేవలను అందించే దిశగా మేము ముందుకు సాగుతాము అని తెలిపారు. సాయిరాం హాస్పిటల్ ఖమ్మం ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణుల వైద్య సేవలు మరియు రోగి కేంద్రీకృత సంరక్షణను ఒకే చోట అందిస్తూ,సమగ్ర ఆరోగ్య పరిరక్షణలో విశిష్ట గుర్తింపును పొందింది అన్నారు.

# అనుమానాస్పద స్థితిలో గృహిణి ఆత్మహత్య...!

**భర్త, కుటుంబసభ్యులే చంపి, ఆత్మహత్య గా చిత్రీకరిస్తున్నారంటూ మృతురాలి తండ్రి ఫిర్యాదు**

**నిందితులను శిక్షించాలంటూ బంధువుల ఆందోళన**

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ): అడవిదేవులపల్లి మండల కేంద్రంలో శుక్రవారం అనుమానాస్పద స్థితిలో రమావత్ రజిత (32) మృతి చెందింది.



కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకుందంటూ...ఆమె భర్త ఆంజనేయులు మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రికి తరలించి.. బంధువులకు సమాచారం అందించి మాయమైపోయాడు.. మార్చురీలో ఉన్న కూతురు శవాన్ని చూసి తల్లడిల్లిన ఆమె తండ్రి, తన కూతురు ఆత్మహత్య చేసుకోలేదని, ఆమె భర్త, వారి కుటుంబ సభ్యులు హత్య చేసి,ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారు అంటూ ఆరోపిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఏరియా ఆసుపత్రికి పెద్ద ఎత్తున చేరుకున్న మృతురాలి బంధువులు నిందితులను కఠినంగా శిక్షించాలంటూ ఆందోళనకు దిగారు. ఇది హత్యా... ఆత్మహత్యా అనే విషయాన్ని తేల్చే పనిలో ఉన్నారు పోలీసులు. మృతురాలి తండ్రి కథనం మేరకు సూర్యాపేట జిల్లా, తుంగతుర్తి మండలం, బాపన్ భాయి తండాకు చెందిన సపావత్ పరుశురాములు తన కూతురు రజితను నల్లగొండ జిల్లా అడవిదేవులపల్లి మండలం బాలంపల్లి గ్రామానికి చెందిన రమావత్‌ఆంజనేయులు కిచ్చి 2015 లో



వివాహం జరిపించారు. వారికి ఇరువురు బాలికలు, బాలురు కవలలు సంతానం. ఆంజనేయులు అడవిదేవులపల్లి మండల కేంద్రంలో ఓ ప్రైవేట్ పాఠశాల నిర్వహిస్తు కుటుంబంతో అక్కడే ఉంటున్నాడు. కాగా గత కొంతకాలంగా మరో మహిళతో అక్రమ సంబంధంకొనసాగిస్తున్నాడని ఈ విషయంపై తన కూతురు తాము నిలదీయగా, నా ఇష్టం వచ్చినట్టు చేస్తానని, అవసరమైతే ఆమే కోసం మీ అమ్మాయిని చంపుతానని లేదా తాను చస్తానని అంటూఉండేవా డని ఆరోపించారు. ఇటీవల దసరా పండగ కు తమ ఇంటికి వచ్చిన అల్లుడైన ఆంజనేయులు ను తన కూతుర్ని ఎందుకువేధిస్తున్నా వంటూ అడగగా మాతో గొడవపడి భార్యను,పిల్లల్ని తీసుకుని వెళ్లిపోయాడని ఈ క్రమంలో బుధవారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఆంజనేయులు తన కూతురు రజిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని తమకు వరుసకు బంధువైన ఓ వ్యక్తికి ఫోన్ చెప్పాడని, తాము ఆస్పత్రికి చేరుకునేసరికి అక్కడినుండి అల్లుడు పారిపోయాడనితెలిపారు. తన కూతురు రజితను భర్త ఆంజనేయులు, మామ సూర్య, అత్త బాజు, మరిది జోగ్యా లు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ పరుశురాములు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు అడవిదేవులపల్లి ఎస్సై వి. శేఖర్ తెలిపారు. గురువారం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి పెద్ద ఎత్తున చేరుకున్న మృతురాలి బంధువులు హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్న నిందితులను అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలంటూ ఆసుపత్రి ముందు, సాగర్ రోడ్డు పై బైటాయించి ఆందోళన చేపట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని వారితో మాట్లాడి ఆందోళన విరమింప చేశారు.

## బీహార్ మహాఘట్‌బంధన్ సిఎం అభ్యర్థిగా తేజస్వీ యాదవ్

పాట్నా,అక్టోబర్17(ప్రజాజ్యోతి): బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ దగ్గర పడుతుండగా విపక్ష మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై స్పష్టత వచ్చింది. కూటమి ప్రధాన భాగస్వామ పక్షమైన ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ 'మహాఘట్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి అని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు అఖిలేష్ ప్రసాద్ సింగ్ అధికారికంగా శుక్రవారం నాడు ధ్రువీకరించారు. పాట్నాలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, సీట్ల పంపకాలకు సంబంధించిన చర్చలు కొనసాగుతున్నాయని, బీజేపీ–జేడీయూ కూటమికి వ్యతిరేకంగా విపక్ష ఐక్య కూటమి పోటీకి కట్టుబడి ఉందని చెప్పారు. 'తేజస్వి యాదవ్ మహాఘట్‌బంధన్ ముఖ్యమంత్రి అభ్యర్థి. సీట్ల షేరింగ్ ప్రక్రియ త్వరలోనే ఖరారవుతుంది' అని సింగ్ తెలిపారు. సింగ్‌తోపాటు ఇంతకుముందు కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ సైతం సీఎం అభ్యర్థిత్వంపై తేజస్వి యాదవ్‌కు మద్దతుగా మాట్లాడారు. తేజస్విని సీఎం అభ్యర్థిగా ప్రకటించడంలో తప్పేమిలేదన్నారు. ఎన్డీయే కూడా తమ ముఖ్యమంత్రి అభ్యర్థిపై స్పష్టత ఇవ్వాలన్నారు. తేజస్వి సీఎం అభ్యర్థిత్వంపై మహాకూటమిలో ఎలాంటి ఇబ్బందులు కనిపించనప్పటికీ సీట్ల పంకాల విషయంలో టెన్షన్ కొనసాగుతోంది. కాంగ్రెస్ పార్టీ 48 మంది అభ్యర్థుల జాబితాను గురువారం నాడు ప్రకటించింది. అయితే భాగస్వామ్య పక్షాలతో విభేదాలు ఇంకా సమసిపోలేదు. వికాస్‌షీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) చీఫ్ ముఖేష్ సహాని సీట్ల షేరింగ్‌పై అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోందని తారిఖ్ అన్వర్ తెలిపారు. తాము కూడా పొరపాటు చేశామని, తగినంత సమయం చేతిలో ఉన్నా ముందే సీట్ల షేరింగ్‌పై ఒక అవగాహనకు వచ్చి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. కాగా, సీట్ల పంపకాల విషయంలో ఎలాంటి అసంతృప్తులకు తావీయకుండా ఎన్డీయే వ్యూహాత్మకంగా వ్యవహరించింది. జేడీయూ, బీజేపీలు చెరో 101 సీట్లలో పోటీ చేసేందుకు నిర్ణయించాయి. చిరాగ్ పాశ్వాన్ లోక్ జన్‌శక్తి పార్టీ (రామ్ విలాస్) 29 స్థానాల్లోనూ, కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ సారథ్యంలోని హిందుస్థాన్ అవామ్ మోర్చా (సెక్యూలర్), రాజ్యసభ ఎంపీ ఉపేంద్ర కుష్వాహ రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎం) చెరో 6 స్థానాల్లోనూ పోటీ చేసేందుకు అవగాహన కుదిరింది.

## వచ్చే నెల 11న ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలకు సెలవు

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ నెల 21 వరకు నామినేషన్లకు తుది గడువు ఉంది. వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఉప ఎన్నికల్లో గెలుపు లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు ప్రచారంలో ముమ్మరంగా పాల్గొంటున్నాయి.

## నగరంలో ఫారెక్స్ సంస్థలపై ఈడీ దాడులు


మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్నారనే ఫిర్యాదులపై ప్రిజమ్, గరుడ, విక్టరీ, విమల్‌నాథ్ ఫోరెక్స్ సంస్థల్లో ఈడీ అధికారులు తనిఖీలు చేశారు. గతంలో ఆర్‌బీఐ అధికారులు నిర్వహించిన దాడుల్లోనూ ఆయా సంస్థల్లో అవకతవకలు బయటపడ్డాయి. దీంతో ఈడీ కూడా దాడులు చేసింది. అయితే, ఆర్‌బీఐ అనుమతి లేకుండానే బోగస్ పత్రాలతో సంస్థలు నడిపిస్తున్నట్టు బయటపడింది. ప్రిజం ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, విక్టరీ ఫారెక్స్, ట్రావెల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, డిజిటల్ ఫారెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి కొన్ని సంస్థలు... అక్రమంగా డబ్బు మార్పిడి వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయని ఈడీ దర్యాప్తులో వెల్లడైంది. ఆయా సంస్థలు ఫెమా నిబంధనలు ఉల్లంఘించాయని ఈడీ పేర్కొంది. ఈ మేరకు దాడుల్లో నకిలీ పత్రాలు, ల్యాప్ టాప్, మొబైల్ ఫోన్‌లు రూ.11.99 లక్షల నగదు, రూ.26.77 లక్షల విదేశీ మారకం స్వాధీనం చేసుకున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

# భగ్గుమంటున్న బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి..

దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉ



దయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు, ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా–అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు.అంతేకాదు, ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శుభప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు. ఆరోజు బంగారం కొనుగోళ్లు ఊపందుకుంటాయి. ఇది కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967